28-6Pg1fBPGOL.qxd:28-6Pg1fBPGOL.qxd 01/01/01 9:54 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
28-6-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 147 పేజీలు: 12 వెల: 6.50

సరిహద్దు ఉద్రిక్తతల కట్టడికి కొత్త ఫార్ములా

జగన్నాథ రథయాత్రలో భక్తులపైకి గజరాజులు 9లో

# పర్యాటక పరిశ్రమలో 2 లక్షల కోట్ల పెట్టుబడులు

## సాంకేతికతవల్ల ఎవరికీ ఉద్యోగాలు పోవు
## కొత్త పర్యాటక పాలసీ పెట్టుబడులను పెంచుతుంది
## పర్యాటకశాఖ సలహాదారుగా రామ్‌దేవ్ బాబా: ముఖ్యమంత్రి చంద్రబాబు



శుక్రవారం విజయవాడలో బాబా రాందేవ్‌తో కలిసి పర్యటక క్యారవాన్లను ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** పరిపాలనా రంగంలో సాంకేతికతను ఉపయోగించడం వల్ల ఎవ్వరి ఉద్యోగాలు పోవన్నారు ఈ విషయంలో ఎవ్వరు భయపడవద్దు. టెక్నాలజీని వినియోగిస్తూ స్మార్ట్(సరళం)గా పని చేసుకోవాలని తానంటున్నారు.మనం మానవ వనరులు పెరగాలంటున్నామంటే, అభివృద్ధి రంగంలో ఆ వనరుల అవశ్యకత అధికంగా ఉందన్నారు.అందరూ హెల్తీ, వెల్తీ, హ్యాపీగా ఉండాలనేది తన లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గేమ్ ఛేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా ఇచ్చామని స్పష్టం చేశారు. శుక్రవారం విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్‌లో జరిగిన గ్లోబల్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స ఫర్మేషన్ (జీఎఫ్ఎస్టీ) టూరిజం కాన్‌క్లేవ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అన్ని ఇజంల కంటే టూరిజమే మిన్న అని దశాబ్దాల కిందటే తాను చెప్పిన మాట నిజమవుతోందని >>2

### రూ.500 కోట్లతో పతంజలి ప్రాజెక్టు 2లో


శుక్రవారం పూరీలో లక్షలాది భక్తుల మధ్య సాగుతున్న జగన్నాథ రథయాత్ర

# అంగరంగ వైభవంగా పూరీ జగన్నాథ రథయాత్ర

## దేశ, విదేశాలనుంచి తొలిరోజునే 12 లక్షల మంది పైగా భక్తుల రాక
## 10 వేల మంది భద్రతా సిబ్బందితో భారీ ఏర్పాట్లు

**పూరి,జూన్ 27:** ఒడిశాలోని ప్రసిద్ధ పూరీ జగన్నాథ రథయాత్ర శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. మొదటి రెండురోజుల్లోనే 15లక్షలమంది వస్తారన్న అంచనాలున్నాయి. ఇసుకవేస్తే రాలనంతగా తొలిరోజు భక్తులు రథయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. కన్నుల పండుగగా జరిగే ఈ యాత్రను చూడడానికి దేశ, విదేశాలనుంచి లక్షలాది మంది భక్తులు మరింతగా తరలి వస్తున్నారు. ఈ రథయాత్రలో భక్తులు జగన్నాథుడు, ఆయన సోదరసోదరీమణులు బల భద్రుడు, సుభద్రలకు చెందిన రథాలను లాగుతారు. ఈ ముగ్గురు దేవతలు ముందుగా గుండిచా ఆలయానికి వెళ్లి అక్కడ కొంతకాలం గడుపుతారు. తరువాత అక్కడ నుంచి జగన్నాథ ఆల >>2

# దిక్కుతోచని తోతాపురి రైతు

## రోజు రోజుకు ధర పతనం
## కేజీ రూ.12 నిర్ణయిస్తే రూ.6.50 దక్కని వైనం
## మామిడి సరఫరా చేసిన రైతుకు పైసా ఇవ్వని ఫ్యాక్టరీలు, ప్రభుత్వం



**చిత్తూరు, జూన్ 27 ప్రభాతవార్త:** ఈ సీజన్‌లో తోతాపురి మామిడి ధర రోజు రోజుకు పతనం అవుతుండటంతో రైతు దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ సీజన్‌లో తోతాపురి మామిడి ఒక కేజీ రూ.12 గిట్టుబాటు ధరను ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ ప్రస్తుతం ఫ్యాక్టరీలు, ర్యాంపులు, మండీల్లో రైతుకు కేజీ తోతాపురి మామిడిపై రూ.6.50 కంటే మించి ఇవ్వడం లేదు. మామిడి సరఫరా చేసిన రైతుకు ఈ డబ్బులను సైతం ఫ్యాక్టరీలు ఇప్పటికిప్పుడు చెల్లించడం లేదు. రైతు మామిడి సాగు కోసం ఇప్పటికే లక్షల రూపాయలు పెట్టుబడిగా పెట్టివుండటం, ప్రస్తుతం కోత సమయంలో కూలీలు, మామిడి రవాణాకు వినియోగించే ట్రాక్టర్లకు సైతం ప్రభుత్వం, పల్ప్ ఫ్యాక్టరీలు డబ్బులు ఇవ్వడం లేదు. రైతు సొంత ఖర్చులు పెట్టుకుని మామిడి కోతలు కోసి, ట్రాక్టర్ బాడుగ చెల్లించి పల్ప్ ఫ్యాక్టరీలు, మండీలు, ర్యాంపుల వద్దకు వెళ్ళి తన మామిడి కాయలను ఇచ్చి ఒట్టి చేతులతో తిరుగుముఖం పడుతున్నాడు. అష్టకష్టాలుపడి తోట నుండి మామిడిని ఫ్యాక్టరీలకు వద్దకు తీసుకువస్తున్న రైతుకు తన కాయలను ఫ్యాక్టరీలో అన్‌లోడ్ చేయడానికి కనీసం 48 గంటలకు పైగా సమయం పడుతుంది. ఈ రెండు రోజుల పాటు ఫ్యాక్టరీల వద్ద పడిగాపులు పడుతున్న రైతులకు భోజనానికి సైతం దిక్కులేని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ సీజన్‌లో తోతాపురి మామిడి పుష్కలంగా కాపు కాయడంతో మామిడి రైతుధరపై ఆశలు పెట్టుకొని ఆశల్లో విహరించాడు. అయితే పల్ప్ ఫ్యాక్టరీల వద్ద గత ఏడాది తయారు చేసిన పల్ప్ అలాగే నిల్వ వుండటం, అంతర్జాతీయ మార్కెట్ నుండి పల్ప్ ఫ్యాక్టరీలకు ఆశించిన ఆర్డర్లు రాకపోవడంతో తోతాపురి మామిడి రైతులో గుబులు ఏర్పడింది. ఒక దశలో తోతాపురి మామిడిని అడిగేవారు లేకపోవడంతో ప్రభుత్వం పల్ప్ ఫ్యాక్టరీల యాజమానులు, మామిడి రైతులతో చర్చించి కేజీ తోతాపురి మామిడికి రూ.12 చెల్లించేలా నిర్ణయం తీసుకుంది. ఇందులో ప్రభుత్వం రైతుకు సబ్సిడీ రూపంలో కేజీకి రూ.4చెల్లిస్తే పల్ప్ ఫ్యాక్టరీలు కేజీ తోతాపురి మామిడిపై రైతుకు రూ.8 చెల్లించాల్సి వుంది. అయితే పల్ప్ ఫ్యాక్టరీ యాజమానులు సైతం కేజీపై రూ.8 చెల్లించడం సాధ్యం కాదని తేల్చిచెప్పింది. అయితే ప్రభుత్వం పట్టుబట్టడంతో కొన్ని రోజుల పాటు ఫ్యాక్టరీలు రైతుల నుండి తోతాపురి మామిడిని తీసుకోలేదు. మామిడి రైతులు ఎలాగైనా తన తోతాపురి మామిడిని అమ్ముకోవాలని భావించి ఫ్యాక్టరీలకు మామిడి సరఫరా ప్రారంభించారు. అయితే ఫ్యాక్టరీలు కేజీకి ఎంత చెల్లిస్తామనే విషయంను మామిడి రైతులకు ముందు చెల్లించలేదు. ఈ మేరకు ప్రారంభంలో కేజీ తోతాపురి మామిడికి రూ.7 వరకు చెల్లించిన ఫ్యాక్టరీలు, ఆపై కేజీపై రూ.6,ఆపై రూ.5 వరకు చెల్లించడం ప్రారంభించాయి. అయితే ఈ డబ్బులను ఫ్యాక్టరీ యాజమానులు అప్పటికప్పుడు రైతులకు ఇవ్వడానికి సాధ్యం కాదని తేల్చిచెప్పడంతో రైతులు సైతం ఎప్పుడో ఒకప్పుడు వస్తుందిలే! అని ఫ్యాక్టరీలకు మామిడి సరఫరాను ప్రారంభించాయి. అలాగే ర్యాంపులు, మండీల్లో తోతాపురి మామిడిని అడిగేవారు లేకపోయారు. మండీలు, ర్యాంపుల్లో తోతాపురి మామిడి ప్రస్తుతం కేజీ రూ.2.50 పలుకుతుంది. ఈ డబ్బులను సైతం మామిడి రైతులకు ర్యాంపుల యాజమానులు అప్పటికప్పుడు ఇవ్వడం లేదు. మరోవైపు ప్రభుత్వం మామిడి రైతులకు సబ్సిడీ రూపంలో కేజీపై రూ.4 చెల్లిస్తుందని చెప్పినప్పటికీ ఆ మొత్తం ఎప్పుడు రైతు బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందనే విషయంను స్పష్టం చేయలేదు. ఈ పరిస్థితిలో రైతులు అప్పులు చేసి మామిడి కోత చేపట్టి ట్రాక్టర్ అద్దె చెల్లించి ఉచితంగా ఫ్యాక్టరీలు, మండీల వరకు మామిడి తీసుకెళ్ళి >>2



## ఈ యేడాదిలోనే నిరుద్యోగ భృతి
### సంబంధితశాఖలతో చర్చలు జరిపిన మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** ఈ ఏడాదిలోపే నిరుద్యోగ భృతిని అమలు చేసేందుకు ఏపీ ప్రభుత్వం సన్న ద్ధమవుతోంది.ఆ దిశలో సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర మానవ వనరులశాఖా మంత్రి నారా లోకేష్ అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆయన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థికశాఖాధికారులతో పలు పర్యాయాలు సంప్రదించినట్లు సమాచారం అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రధాన హామీలలో నిరుద్యోగ భృతి ఒకటి. ఈ పథకంలో భాగంగా రాష్ట్రంలోని అర్హులైన నిరుద్యోగులకు ప్రతీనెల రూ.3000 వారి అకౌంట్లో ప్రభుత్వం జమ చేయనుంది. ఈ పథకంపై ఇటీవలే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సైతం స్పందించినట్లు తెలు >>2

# టెక్నాలజీతో నేరాల కట్టడి

## శాంతి భద్రతలు ఉంటేనే పెట్టుబడులు, అభివృద్ధి
## ఎఐ ఫర్ ఎపి పోలీస్ హ్యాకథాన్‌లో సిఎం చంద్రబాబు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 27:** టెక్నాలజీ సాయంతో ఆంధ్రప్రదేశ్ ని నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలీసులకు పిలుపినిచ్చారు. టెక్నాలజీతో దర్యాప్తు ఎలా చేయాలో వివేకా హత్య కేసే ఉదాహరణ అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఏఐ ఫర్ ఏపీ పోలీస్‌హ్యాకథాన్2025 కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. నేరాల కట్టడికి వేగవంతమైన దర్యాప్తునకు పోలీస్ విభాగం టెక్నాలజీని వినియోగించుకునే అంశంపై హ్యాకథాన్ నిర్వహించింది. ఏపీ పోలీస్ విభాగం, అమెరికాకు చెందిన 4సైట్ ఏఐ సంస్థలు ఈ హ్యాకథాన్ నిర్వహించాయి. ఈ హ్యాకథానులో 160కు పైగా టీములు పాల్గొన్నాయి. ఈ టీములతో సీఎం చంద్రబాబు నాయుడు కొద్ది సేపు ముచ్చటించారు. పోలీస్ విభాగంలో టెక్నాలజీని వినియోగించడం ద్వారా ఎలాంటి సేవలు అందించవచ్చు. పనితీరును ఏ విధంగా మెరుగు పరుచుకోవచ్చనే అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు.

**వివేకా హత్య కేసు... గూగుల్ టేకౌవుట్:** హ్యాకథాన్ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉంది. శాంతి భద్రతలు కంట్రోల్లో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడు కూడా శాంతి భద్రతలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చానని స్పష్టం చేశారు. దీనికి పోలీస్ శాఖ సమర్థవంతంగా పని చేయాలి. గతంలో మాదిరి కాకుండా పోలీసుల పనితీరు మారాలి. సహజంగా పోలీసులు పాత పద్ధతులను అవలంభిస్తారు. కానీ ఏపీ పోలీసులు టెక్నాలజీ అవసరాన్ని గుర్తించి ఈ రకమైన హ్యాకథాన్ ఏర్పాటు చేయడం సంతోషం. పోలీసులు తమ దర్యాప్తులో టెక్నాలజీని విరివిగా వినియోగించాలి. వివేకా హత్య కేసులో నాపై ఆరోపణలు చేశారు. నారాసుర రక్తచరిత్ర అంటూ విమర్శించారు. కానీ సీబీఐ తన దర్యాప్తులో గూగుల్ టేకవుట్ వంటి సాంకేతిక విధానాలను వినియోగించడం ద్వారా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికీ వాళ్లు మారలేదు. మాజీ సీఎం అయ్యుండి తెనాలిలో రౌడీ షీటర్లకు సంఘీభావం తెలిపారు. ఇటీవల పల్నాడు జిల్లాలో పర్యటనలో ఏం జరిగిందో >>2

## జన్మతః పౌరసత్వ హక్కుపై ట్రంప్‌కు ఊరట
### దిగువ కోర్టులు ఇచ్చిన తీర్పును కట్టడి చేసిన 'సుప్రీం'



**న్యూయార్క్,జూన్ 27:** జన్మతఃపౌరసత్వం హక్కును రద్దుచేస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ జారీచేసిన ఉత్తర్వులను జిల్లాకోర్టులు రద్దుచేయడాన్ని అమెరికా సర్వోన్నత న్యాయస్థానం వ్యతిరేకించింది. జాతీయ స్థాయిలో జరిగిన ఈ కేసుల విచారణలోట్రంప్‌కు పెద్ద ఉపశమనం లభించినట్లయింది. జిల్లాకోర్టుల ఈ జన్మతహ పౌరసత్వ హక్కును రద్దు చేయడం అంటే రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను ఉల్లం ఘించడమేనని ఆనాడు ఉత్తర్వులను కొట్టివేసాయి. అయితే వీటిపై అప్పీలు చేసిన ట్రంప్ యంత్రాంగం జిల్లాకోర్టు న్యాయమూర్తుల >>2

## దక్షిణ మధ్య రైల్వే జిఎంగా సందీప్ మాధుర్
### అదనపు బాధ్యత అప్పగిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు

**గుంతకల్లు రైల్వే, జూన్ 27,ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా దక్షిణ కోస్తా రైల్వే జోన్ జిఎం సందీప్ మాధూర్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం జిఎం అరుణ్ కుమార్ జైన్ ఈ నెల 30న పదవీ విరమణ చేస్తున్నారు. దీంతో ఆయన స్థానంలో ప్రస్తుతం దక్షిణ >>2


సందీప్ మాధుర్




VIJAYAWADA: ANDHRA PRABHA COLONY: MITHRA AUTO AGENCY: 7337540033. 8886063544 | VARUN MOTORS: RING ROAD : 9885701729 ENIKEPADU: VARUN MOTORS: 9885104222, 9885706831 | KANURU: SANTOSH AUTO: 7799787944 | ELURU: REDDY & REDDY MOTORS: 9533290285 | BHIMAVARAM: NOVELTY REDDY & REDDY MOTORS: 9948424555 | GUNTUR: JAYALAKSHMI AUTOMOTIVES: 7396669031 | NELLORE: VISHNU CARS: 7995088876 | BHARGAVI AUTOMOBILES: 9848357778 | ONGOLE: JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433



శుక్రవారం చంద్రబాబుకు హరిద్వార్ నుంచి తీసుకుని వచ్చిన గంగా జలం అందిస్తున్న బాబా రాందేవ్

# 2లక్షల కోట్ల పెట్టుబడులు

>> ముఖ్యమంత్రి అన్నారు. భవిష్యత్ అంతా పర్యాటక రంగానిదేనని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. పర్యాటక రంగం ద్వారానే పెద్ద ఎత్తున ఉద్యోగ అవ కాశాలు కల్పించేందుకు ఆస్కారం ఉందని స్పష్టం చేశారు. వెల్‌నెస్, హ్యాపీనెస్ ఫ్యూచర్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దుతామని ముఖ్య మంత్రి స్పష్టంచేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం పెట్టుబడులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ అనే నినాదంతో ముందుకెళ్తున్నాం. ఐటీ, ఉత్పత్తి పరిశ్రమలు, వ్యవసాయం కంటే ఎక్కువ మందికి పర్యాటక రంగం ఉద్యోగాలు కల్పిస్తుంది. పర్యాటక రంగం 20 శాతం వృద్ధి నమోదు చేస్తుంది. ఏపీలో భక్తుల్ని, పర్యాటకుల్ని ఆకట్టుకునేలా కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం ఉంది. శ్రీశైలంతో పాటు మరో 10 ప్రముఖ దేవాలయాలు పర్యాటక సర్క్యూట్‌లో ఉన్నాయి. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, అద్భుతమైన బీచ్‌లు, పురాతత్వ ఆనవాళ్లు కలిగిన ప్రదేశాలు, వెయ్యి కిలోమీటర్ల బీచ్ లైన్, కోనసీమ, హార్సిలీ హిల్స్ ఇలా వేర్వేరు అంశాలు ఏపీకి ఆకర్షణలు. ప్రస్తుతం అఖండ గోదావరి ప్రాజెక్టు చేపడుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయని యువత భయపడుతున్నారని కానీ నైపుణ్యం పెంచుకుని స్మార్ట్ వర్క్ చేస్తే ఉద్యోగాలు ఎక్కడికీ పోవని చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధి చెందేందుకు అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. భవిష్యత్తు అంతా పర్యాటకరంగానిదే అని తాను ఎప్పుడో చెప్పానన్నారు. దశాబ్దాల క్రితమే భారత్‌లో ఐటీ అభివృద్ధి గురించి బిల్‌గేట్స్‌తో చర్చించానని గుర్తు చేశారు. తర్వాత బిల్‌గేట్స్ హైదరాబాద్‌లో ఐటీ కేంద్రం ఏర్పాటు చేశారని చెప్పారు. పర్యాటకశాఖకు సలహాదారుగా బాబా రామ్‌దేవ్ ఇటీవల యోగా డేను ఘనంగా జరుపుకున్నామన్న చంద్రబాబు, ఒక్క పిలుపుతో 3 లక్షల మందికి పైగా వచ్చారన్నారు. యోగా డేను ఘనంగా నిర్వహించడాన్ని ప్రధాని కూడా ప్రశంసించినట్లు చెప్పుకొచ్చారు. ఆధ్యాత్మికవేత్తగా ఉన్నా బాబా రామ్‌దేవ్ సమాజానికి సేవ చేస్తున్నారని, పర్యాటకశాఖకు సలహాదారుగా ఉండాలని ఆయనను కోరుతున్నానన్నారు. పర్యాటకరంగంలో అనేక ఉద్యోగాలు వస్తాయని, రాష్ట్రంలో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని బాబా రామ్‌దేవ్‌ను కోరారు. యోగా, మెడిటేషన్ గేమ్ ఛేంజర్ కానున్నాయన్న సీఎం, అన్ని రాష్ట్రాల కంటే ఏపీలోనే సేంద్రియసాగు ఎక్కువ చేస్తున్నామని గుర్తు చేశారు. మన రాష్ట్రంలో అనేకచోట్ల అందమైన అటవీ ప్రాంతం ఉందని, పాపికొండలు, కోనసీమ, హార్సిలీహిల్స్‌ను మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. మదనపల్లె దేశంలోనే గొప్ప వెల్‌నెస్ సెంటర్‌గా మారాలని కోరుకుంటున్నానని చెప్పారు. ప్రతి రంగంలో సంపద సృష్టించాలనేదే తన లక్ష్యమన్న సీఎం, పర్యాటకరంగానికి పారిశ్రామిక హోదా కల్పించిన ప్రభుత్వం తమదని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలని, విదేశాల్లో ఉన్న భారతీయుల్లో 35 శాతం తెలుగువాళ్లే అని పేర్కొన్నారు. విదేశాల్లో ఎక్కువ ఆదాయం పొందుతున్నదీ తెలుగువాళ్లేనన్నారు. బకింగ్‌హామ్ కాలువ ద్వారా కాకినాడ-చెన్నై మధ్య వాణిజ్యం జరిగేదని గుర్తు చేశారు. బాబా రామ్‌దేవ్ స్పష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తారని కొనియాడారు. దేశంలో 1991 తర్వాత పీవీ ఆర్థిక సంస్కరణలు తెచ్చారని, తర్వాత మనదేశంలో ఐటీ బాగా అభివృద్ధి చెందిందని అన్నారు. దేశీయంగా తయారైన ప్రతి ఉత్పత్తిలో అంతర్జాతీయస్థాయి నాణ్యత ఉండాలన్న చంద్రబాబు, సరైన సమయానికి సరైన వ్యక్తి మనకు ప్రధానిగా ఉన్నారని తెలిపారు. మన దేశంలో బిలియనీర్లు బాగా పెరుగుతున్నారని, పేదవాళ్లను పైకి తెచ్చేందుకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పర్యాటకరంగం అభివృద్ధిపై ఏటా సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం టూరిజం బ్రోచర్ సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. అదే విధంగా వివిధ సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ టూరిజం కాంక్లేవ్‌లో సీఎం చంద్రబాబు, బాబా రామ్‌దేవ్, మంత్రి దుర్గేష్, ఎంపీ కేశినేని చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం అమలు చేస్తున్నాం

## టూరిజంశాఖ మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పర్యాటకాభివృద్ధి కోసం గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం అమలు చేస్తున్న టూరిజం శాఖా మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఏపీటీడీసీ సంయుక్తంగా నిర్వహిస్తున్న టూరిజం కాన్ క్లేవ్ టెక్ ఏఐ 2.0 కార్యక్రమంలో మంత్రి కందుల దురేష్ ప్రసంగించారుజ..రాష్ట్ర పర్యాటక విధానాలు, నిర్దేశిత లక్ష్యాలవివరణ..టూరిజం ప్రాజెక్టుల వేగవంతం వంటి అంశాలపై ఆయన మాట్లాడారు. టూరిజం ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటకులకు ప్రపంచస్థాయి అనుభవాల కల్పన, స్థానిక భాగస్వామ్యాలకు ప్రయోజనం చేకూర్చేందుకు ఇన్వెస్టర్ల సహకారం అవసరమని కాన్ క్లేవ్‌లో మంత్రి స్పష్టం చేశారు. తొలిరోజు పర్యాటక రంగ అభివృద్ధికి దోహదపడే అంశాలపై చర్చ జరిగింది.. 2047 నాటికి రాష్ట్రాన్ని ప్రపం చస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేసారు అంత ర్జాతీయ పర్యాటకుల గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దుతామిని మంత్రిపేర్కొన్నారు. ఏపీలో పర్యా టకరంగానికి సీఎం చంద్రబాబునాయుడు పారిశ్రామిక హోదా కల్పించడ జరిగిందన్నారు. అందువలనే ఈ రంగం అభివృద్ధికి ఊతం వచ్చింది. పర్యాటకులకు మరింత చేరువయ్యేందుకు, ప్రాంతాల సందర్శన ద్వారా ప్రజలతో కనెక్ట్ అవ్వడం అనుభూతి చెందడం జరుగుతుందన్నారు. జీవితకాల జ్ఞాపకాలను కల్పించాలన్నది మా ఉద్దేశమన్నారు. టూరిజంలో ఆకాశమే హద్దు.. అవకాశాలను వదలవద్దు అన్న సీఎం మాటలు ఇన్వెస్టర్లకు గుర్తుచేస్తున్నాను. గతంలో టూరిజం రంగం నిరాదరణకు గురైందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాబోయే కాలంలో ఏపీ పర్యాటకాభివృద్ధి చెందుతుందని, ఇప్పటికే స్వదేశీ దర్శన్ 2.0, ప్రసాద్, శాస్కి, సీబీడీడీ స్కీమ్ ల ద్వారా వందలాది కోట్ల నిధులు కేంద్రం మంజూరు చేసిందన్నారు. ఏపీలో వెల్ నెస్ సెంటర్లను వృద్ధి చేస్తే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తామని యూరోపియన్లు వెల్లడించారు. జూన్ 26న రూ.94.44 కోట్లతో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకి శంకుస్థాపన చేశామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఏపీ పర్యాటకం పెట్టుబడులకు అనుకూలం..ప్రభుత్వంతో కలిసి ఆలోచనలు పంచుకోండి..పెట్టుబడులతో వస్తే భరోసా కల్పించే బాధ్యత మాదని మంత్రి దుర్గేష్ అన్నారు.

# పౌరసత్వ హక్కుపై ట్రంప్‌కు ఊరట

>> అధికారాలను నియంత్రిస్తూ ఆదేశాలు జారీచేసింది. 6:3 నిష్పత్తిలో వెలువడిన ఈ తీర్పులో జిల్లాకోర్టు న్యాయమూర్తులు కాంగ్రెస్ ఫెడరల్‌కోర్టులకు కేటాయించిన సమానత్వ అధికారాలను ఉల్లంఘించినట్లయిందని అభిప్రాయపడ్డారు. అయితే ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వు రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు వెనువెంటనే స్పందించలేదు. అయితే ట్రంప్ జారీచేస్తున్న వివాదాస్పద ఉత్తర్వులపై దేశవ్యాప్తంగా వెలువడుతున్న నిరసనలు వ్యక్తం అవుతున్నా దిగువ కోర్టులు తీర్పులు ఇస్తున్నా సర్వోన్నత న్యాయస్థానంలో ఈ ఒక్క ఉత్తర్వుతో సడలింపులు ఇవ్వడం ట్రంప్‌తోపాటు శ్వేతసౌధం అధికారాలకు మరింత పదును పెట్టినట్లయింది. కార్యనిర్వాహక వ్యవస్థపై ఫెడరల్‌కోర్టులు మితిమీరి వెళ్లకూడదని కాంగ్రెస్‌చట్టసభ కేటాయించిన సమానత్వ హక్కులకు లోబడి వారు విచారణలు, తీర్పులు ఉండాలని జస్టిస్ అమి కానీ బారెట్ అన్నారు. కార్యనిర్వాహక వ్యవస్థను ఉల్లంఘించినట్లు కోర్టు ముగింపునకు వచ్చినంతమాత్రాన ఆకోర్టు రాజ్యాంగాన్ని ఉల్లంఘించి వ్యవహరించిందనికూడా భావించలేమని బారెట్ అన్నారు. ఈ తీర్పుపై ముగ్గురు లిబరల్ న్యాయమూర్తులు మాత్రం తమ అసమ్మతిని తెలిపారు. ఏకన్యాయమూర్తులున్న జిల్లాకోర్టుల్లోని జడ్జిలు ఇచ్చే తీర్పులు ఇకపై ప్రతినిధులచట్టసభ కల్పించిన అధికారాలకు, రాజ్యాంగపరిమితులకు లోబడి ఉండాలని న్యాయమూర్తులు పేర్కొన్నారు. మేరిలాండ్, మసాచుసెట్స్, వాషింగ్టన్‌స్టేట్ కోర్టులుట్రంప్ జారీచేసిన జన్మతహపౌరసత్వ హక్కు చట్టాన్ని రద్దుచేస్తూ జారీచేసిన కార్యనిర్వాహక ఉత్తర్వులు చెల్లనేరవని ప్రకటించాయి. దీనితో అహం దెబ్బతిన్న ట్రంప్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దేశవ్యాప్తంగా జారీచేస్తున్న ఇంజక్షన్ ఉత్తర్వులనురద్దుచేయాలని తన పిటిషన్‌లోకోరారు. ఓటర్ల అభిమతానికి వ్యతిరేకంగా ట్రంప్ ఆయన పార్టీ రిపబ్లికన్లు వెళుతున్నారన్న నిరసనలు కూడా వ్యక్తం అవుతున్న తరుణంలోసుప్రీం తీర్పు ట్రంప్‌కు భారీ ఊరటకల్పించింది.

# దక్షిణ మధ్య రైల్వే జిఎంగా సందీప్ మాథూర్

>> కోస్తా రైల్వే జోన్ జిఎంగా పనిచేస్తున్న సందీప్ మాథూర్‌ను నియమిస్తూ రైల్వే బోర్డు ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. దక్షిణ మధ్య రైల్వే రెగ్యులర్ జిఎంను నియమించే వరకు సందీప్ మాథూర్ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందని ఆయన ఆదేశాల్లో పేర్కొన్నారు.

# రూ.500 కోట్లతో పతంజలి ప్రాజెక్టు

## ఎపి పర్యాటక ప్రాంతాల గురించి ఉత్తరాది వారికి తెలియజేస్తా: బాబా రాందేవ్

**విజయవాడ, జూన్27, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రూ.500 కోట్లతో పతంజలి ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామని యోగా గురువు రామ్ దేవ్ బాబా తెలిపారు. విజయవాడలో జరిగిన జీఎఫ్ఎస్‌టీ టూరిజం కాంక్లేవ్‌లో బాబు మాట్లాడుతూ, ఏపీ పర్యాటక రంగానికి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఉత్తర భారత్ వాసులకు ఏపీలో ఉన్న పర్యాటక ప్రాంతాలు చాలా తెలియవని, వాటి గురించి పరిచయం చేయాలని తాను భావిస్తున్నట్లు వెల్లడించారు. యోగా ఆయుర్వేద, నేచురోపతి లాంటి అంశాలను పర్యాటక ప్రాంతాల్లో అవసరమని గుర్తు చేశారు. హార్సిలీ హిల్స్, అరకు, విశాఖ, రాజమహేంద్రవరం, పిచ్చుక లంక, సూర్యలంక లాంటి మంచి ప్రాంతాలు ఉన్నాయని వివరించారు. పారిస్, స్విట్జర్లాండ్, టర్కీ ఇలాంటి దేశాలకు పర్యాటకం కోసం వెళ్తున్నాం కానీ మనదేశంలో మరిన్ని అందాలున్నాయని తెలిపారు. ఏపీలో ఉన్న పర్యాటక విధానం ఎంతో ఆకర్షణీయమన్నారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని రాంబేవ్ ప్రశంసించారు. సీఎం చంద్రబాబు దార్శనికత తెలుగురాష్ట్రాల అభివృద్ధికి ఓ గొప్ప వరమని రామ్ దేవ్ బాబా కొనియడారు. సృజన, ప్రొడక్టివిటి, ప్రొఫెషనలిజం, సమర్థత, నిబద్ధత వంటి అంశాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు అని తెలిపారు. ఈ వయస్సులోనూ ఎంతో చలాకీగా నిర్ణయాలు తీసుకుంటూ, పాలన చేస్తున్నారని పొగడ్తలతో ముంచెత్తారు. ఏపీలో వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటు చేయాలని పతంజలి సంస్థ భావిస్తోంది. హార్సిలీహిల్స్‌ను ప్రపంచ ఐకానిక్ వెల్‌నెస్ సెంటర్‌గా మారుస్తాం. బాబా రాందేవ్ ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ లో అంతకంటే సుందరమైన ప్రాంతాలు ఉన్నాయని చెప్పారు. వీటిని అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్న రామ్ దేవ్ బాబా, నదీ తీరం, సముద్ర తీరాలు, సుందరమైన ప్రకృతి వనరులు ఏపీ సొంతమన్నారు. దిండి లాంటి ప్రాంతాల్లో వెడ్డింగ్ క్రూయిజ్ లేదా బోట్ లాంటి ప్రాజెక్టు చేపట్టవచ్చునని అభిప్రాయపడ్డారు. వెడ్డింగ్ డెస్టినేషన్‌గా ఈ ప్రాంతాన్ని మార్చాలని ఆసక్తి చూపిస్తున్నట్లు తెలిపారు. భారతీయ సంప్రదాయం పరంగా వివాహాలు జరిపించేలా డెస్టినేషన్ వెడ్డింగ్ ప్రాజెక్టు ఉంటుందని వివరించారు. అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలంలో పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వెల్‌నెస్ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబా తెలిపారు.

# విజయవాడ నుంచి అమరావతి వరకు రోప్‌వే సదుపాయం కల్పించండి

## పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధికి సహకరించాలి

## కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ వినతి

**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరించాలని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండిస్ట్రీస్ ఫెడరేషన్ కోరింది. శుక్రవారం మంత్రిని కలిసిన ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి భాస్కరరావు, బి రాజశేఖర్ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి ఉన్న అవకాశాలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను మంత్రికి అందించారు. సుదీర్ఘ తీరప్రాంతం, సాంస్క ృతిక వారసత్వం, ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రాలు ఎపిని దేశంలో ఒక ముఖ్యమైన కేంద్రంగా తీర్చిదిద్దుతాయని తెలిపారు. ఇంద్రకీలాద్రి బెర్మ్‌పార్క్ భవానీఐలాండ్"ను అమరావతిరాజధానిప్రాంతంతో అనుసంధానిస్తూ ఆధ్యాత్మిక, వెల్నెస్, సాహస, పాకశాస్త్ర, రోప్వే, బోటింగ్మరియు వాటర్ఫ్రంట్ అంశాలతో ఒక రివర్ఫ్రంట్మెగా టూరిజంహబ్‌గా అభివృద్ధిచేయాలని సూచించింది. సూర్యలంక, ఓడరేవు మధ్య కోస్టల్ బీచ్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. 10 కిలోమీటర్ల తీర ప్రాంతంలో ఇప్పటికే 50 వరకూ రిసార్టులు ఉన్నాయని, బీచ్‌రోడ్డు వేస్తే మరోగోవాలా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. విశాఖపట్నాన్ని గేట్‌వే ఆఫ్ ఎపిగా తీర్చిదిద్దాలని, ఎయిర్‌పోర్టుకు ఓపెన్ స్కైపాలసీ రూపొందిస్తే పర్యాటకుల రాక పెరుగుతుందని వివరించారు. గోవా కోవలం బీచ్‌తోపాటు విశాఖపట్నం బీచ్‌కు బీచ్ డెస్టినేషన్ హోదా కల్పించాలని కోరారు. బీచ్ ఫ్రంట్ టైరిజం డెస్టినేషన్‌గా మచిలీపట్నం బీచ్‌ను తీర్చిదిద్దాలన్నారు. విజయవాడలో ఇంద్ర కీలాద్రి బెరంపార్కు, అమరావతి ప్రాంతంతో అనుసంధానిస్తూ రివర్‌ఫ్రంట్ మెగా టూరిజం హబ్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. భీమిలి, భోగాపురం, కోనమసీ అగ్రిటూరం ఏర్పాటు చేయాలని కోరారు.

# టెక్నాలజీతో నేరాల కట్టడి

>> అందరూ చూశారు. తప్పులు చేసి బుకాయిస్తున్నారు. ఇలాంటి బుకాయింపులను తిప్పికొట్టాలంటే టెక్నాలజీని ఉపయోగించక తప్పదు." అని సీఎం స్పష్టం చేశారు.

**ప్రభుత్వం, పోలీసులే కాదు..యువత కూడా టెక్నాలజీ బాట పట్టాలి:** ప్రభుత్వంలో టెక్నాలజీని వినియోగిస్తున్నామని.. పోలీస్ విభాగం కూడా సాంకేతిక అందిపుచ్చుకుంటోందని.. దానికి ఈ హ్యాక్‌థాన్ నిర్వహణే నిదర్శనమన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నామన్నారు. టెక్నాలజీ ద్వారా సేవలు అందించడమే కాదు. పాలనలో జవాబుదారీతనం పెరుగుతుందని, డ్రోన్లను, సీసీ టీవీ కెమెరాలు అన్ని చోట్లా పెడుతున్నామని తెలిపారు. రౌడీలు గొడవ చేస్తే.. ఆధారాలతో వారి చొక్కా పట్టుకునే పరిస్థితి తెస్తాం. ఇష్టానుసారంగా గంజాయి అమ్ముతాం, సేవిస్తాం, పండిస్తాం అంటే కుదరదు.. తాటతీస్తాం. ఆడబిడ్డలను గొడవ చేస్తాం.. అత్యాచారాలను చేస్తాం అంటే కుదరదు అని అన్నారు. ఏఐ లేనప్పుడు కంట్రోల్ చేశాం. ఇప్పుడు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది, ఆధారాలు చాలా సులువుగా లభిస్తాయి. తప్పు చేస్తే ప్రభుత్వం ఏం చేయాలో అది చేసి చూపిస్తాం. యువత టెక్నాలజీతో లబ్ది పొందాలి. గతంలో ఐటీని ప్రమోట్ చేశాం. ఇప్పుడు క్వాంటం వ్యాలీ ద్వారా తెలుగు సత్తాను చాటబోతున్నాం. అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఇక్కడ క్వాంటం వ్యాలీ. వర్క్ లోకల్లీ థింక్ గ్లోబల్లీ యాక్ట్ గ్లోబల్లీ అనే విధంగా ప్రస్తుతం ప్రపంచం రూపాంతరం చెందుతోంది." అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

# పిఎస్సార్‌కు ముందస్తు బెయిలు నిరాకరణ

**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్త ప్రతినిధి:** శాసనసభ ఉప సభాపతి రఘురామకృష్ణరాజుపై హత్యాయత్నం జరిగినట్లు నమోదైన కేసులో వైకాపా ప్రభుత్వంలో నిఘా విభాగాధిపతిగా పనిచేసిన పీఎస్సార్ ఆంజనేయులుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయడానికి నిరాకరిస్తూ గుంటూరు రెండో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి వై.నాగరాజు తీర్పు చెప్పారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. రెండో నిందితుడిగా ఉన్న పీఎస్సార్ ఆంజనేయులు తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును ఆశ్రయించారు. కేసులో ఆయన పాత్ర కీలకంగా ఉందని, దర్యాప్తు ప్రాథమిక దశలో ఉన్నందున ముందసు బెయిల్ మంజూరు చేయలేమని న్యాయమూర్తి నాగరాజు తీర్పు చెప్పారు.

# జగన్ క్వాష్ పిటీషన్ విచారణ మంగళవారానికి వాయిదా

## ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు ఆదేశం

## జగన్ రెడ్డి వాహనాన్ని తనిఖీ చేసిన రవాణా శాఖ అధికారులు

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** రెంటపాళ్ళ తర పర్యటన సందర్భంగా ఒక వాహనం కింద పడి సింగయ్య మృతి ఘటనలో తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ జగన్ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. అంత వరకు జగన్‌పై ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. జగన్ సత్తెనపల్లి పర్యటనలో సింగయ్య అనే వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్త కారు కిందపడి దుర్మరణం చెందారు. ఈ మృతిపై నేల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. ఇక జగన్ వాహనాన్ని స్వాధీనం చేసుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసులు ఉంచారు.,ఏపీ 40 డిహెచ్ 2349 వాహనం ఫిట్‌నెస్ తనిఖీ చేసిన రవాణా శాఖ అధికారులు+ఎంవీఐ గంగాధర ప్రసాద్ అధ్వర్యంలో వాహన తనిఖీలు చేసారు. జగన్ క్వాష్ పిటీషన్ విచారణ వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది.

# జగన్నాథ రథయాత్ర

>> యానికి తిరిగి వస్తారు. అంటే 27న మొదలైన ఈ రథయాత్ర జులై 8న ముగ్గురు దేవతలు తమ ప్రధాన మందిరానికి తిరిగి రావడంతో ముగుస్తుంది. 12వ శతాబ్దం నుంచి నేటి వరకు ఏటా ఇలానే పూరీ జగన్నాథుని రథయాత్ర అంగరంగ వైభవంగా అప్రతిహతంగా జరుగుతూనే ఉంది. పూరీ జగన్నాథుని రథయాత్రకు దేశ, విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. అందుకే అధికారులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసేందుకు 10,000 మంది భద్రతా సిబ్బందిని నియమించారు. వీరిలో ఒడిశా పోలీసులు సహా సెంట్రల్ ఆర్మ్‌డ్‌ఫోర్స్ (సీఏపీఎఫ్)కు చెందిన 8 కంపెనీలు ఉన్నాయి. నిఘా కోసం పోలీసులు పూరీ పట్టణంలో 250కి పైగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఎనేబుల్డ్ కెమెరాలు అమర్చారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు మారణహోమం సృష్టించిన దృష్ట్యా, పూరీలో అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఒడిశా డీజీపీ వైబీ ఖురానియా తెలిపారు. పూరీలో మొదటిసారి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం. ఉత్తరా చెక్‌పూరి పట్టణాల మధ్య, పూరికోణార్క్ మార్గాల్లో దాదాపు 250కి పైగా ఏఐఎనేబుల్డ్ సీసీటీవీ కెమెరాలను అమర్చాం. వీటి ద్వారా ట్రాఫిక్ కదలికను నిత్యం పర్యవేక్షిస్తాం. అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం. రథయాత్ర భద్రత కోసం ప్రత్యేకంగా భవనాలపై ఎన్ఎస్‌జీ స్నిప్పర్ కమాండోలను మోహరించాం. యాంటీడ్రోన్ టెక్నాలజీని వాడుతున్నాం. పోలీసులు నిరంతర పర్యవేక్షణ కోసం డ్రోన్‌లను కూడా మోహరిస్తున్నారు. యాంటీసాబోటేజ్ బృందాలు, బాంబ్‌స్క్వాడ్‌లు, డాగ్ స్క్వాడ్‌లను కూడా రంగంలోకి దించామని ఒడిశా డీజీపీ వైబీ ఖురానియా తెలిపారు. రథయాత్ర దృష్ట్యా ఒడిశాలోని సముద్రతీరంలోనూ భద్రత పెంచారు.



శుక్రవారం నైనిటాల్‌లోని షేర్‌వుడ్ కాలేజీ 156వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# ఈ యేడాదిలోనే నిరుద్యోగ భృతి

>> స్తోంది. ఈ నిరుద్యోగ భృతి పథకాన్ని ఈ ఏడాదిలోనే ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పథకం అమలుకు సంబంధించి అనుసంధానమైన శాఖలతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఏ హామీని వదిలిపెట్టేది లేదు అని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చి తీరుతామని మంత్రి నారా లోకేశ్ ప్రకటించిన సంగతి తెలిసిదే. దీంతో ఈ ఏడాదిలోనే అంటే మరికొన్ని నెలల వ్యవధిలోనే నిరుద్యోగ భృతి పథకం అమలుకు నోచుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నిరుద్యోగ భృతి పథకానికి అర్హులు ఖచ్చితంగా ఏపీ నివాసి అయి ఉండాలి.

18 నుంచి గరిష్టంగా 35 ఏళ్ల వయసు మధ్యలో ఉండాలి. అభ్యర్థి తప్పనిసరిగా పదో తరగతి /ఇంటర్మీడియట్ /డిప్లమా/ ఐటిఐ లేదా డిగ్రీ పాసై ఉండాలి. దరఖాస్తు చేసుకునే అభ్యర్థి ప్రభుత్వ లేదా ప్రైవేటు ఉద్యోగం చేయకూడదు ఏపీకి సంబంధించిన ప్రభుత్వ పథకాలు నుండి రాయితీ పొందుతూ ఉండకూడదు. దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు: దరఖాస్తు దారుడి ఆధార్ కార్డ్, పదో తరగతి మార్క్స్ లిస్ట్ ఆధారంగా డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, విద్యార్హతల సర్టిఫికెట్లు ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫీసులో నిరుద్యోగి రిజిస్ట్రేషన్ ఐడి, రెసిడెన్సీ సర్టిఫికెట్ లేదా రేషన్ కార్డు. **దరఖాస్తు చేసుకునే విధానం:** ఈ పథకానికి సంబంధించి దరఖాస్తు ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదు. ఈ ఏడాదిలోనే ప్రారంభం కానుంది. ప్రారంభం అయినప్పుడు ఏపీఎంఎస్ డీజీ/ మీసేవ అధికారిక వెబ్ సైట్‌ను సందర్శించి పథకానికి సంబంధించిన డిటైల్స్ పూర్తి చేసుకోవాలి.

# దిక్కుతోచని తోతాపురి రైతు

>> అన్‌లోడ్ చేసి వస్తున్నారు. ఇప్పటికే మామిడిపంట సాగు కోసం లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన మామిడి రైతుకు ప్రస్తుతం పంట కోత దశకు వచ్చినప్పటికీ మళ్ళీ అప్పులు చేసి పంటను కోసి ఉచితంగా తీసుకెళ్ళి ఫ్యాక్టరీలు, ర్యాంపుల వద్ద ఇచ్చి వస్తుండటంతో మామిడి రైతు పరిస్థితి మరింత దిగజారింది. ఒక టన్ను మామిడి సరఫరా చేసిన రైతుకు కోత, రవాణా ఖర్చులు పోను కేవలం రూ.500 మాత్రమే మిగిలే పరిస్థితి నెలకొంది. ఈ రూ.500 సైతం ఇప్పటికిప్పుడు ఇచ్చే పరిస్థితుల్లో పల్ప్ ఫ్యాక్టరీలు, ర్యాంపుల యాజమానులు లేకపోవడంతో కోత, ట్రాక్టర్ల అద్దెలు రైతు చెల్లించే సమయానికి ఆ మొత్తంకు వడ్డీ చెల్లిస్తే రైతుకు ఒక టన్నుపై మిగిలిన రూ.500 సైతం ఖర్చు అయ్యే పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో మామిడి రైతు ఎదుర్కొంటున్న కష్టాలు వర్ణనాతీతంగా మారాయి.

# అమరావతిలో రూ.145 కోట్లతో ఫోర్ స్టార్ లగ్జరీ హోటల్

**విజయవాడ జూన్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో రూ.145 కోట్ల పెట్టుబడితో ఫోర్‌స్టార్ లగ్జరీ హోటల్ ఏర్పాటుకు మంగళూరు కేంద్రంగా ఉన్న గ్రీన్‌పార్క్ హోటల్, రిసార్ట్స్, ముందుకొచ్చింది. దీనికి పర్యాటక విధానం-2024-29 కింద ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలు మంజూరుచేసింది. ఈ మేరకు రాష్ట్ర పర్యాటకశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 19న నిర్వహించిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో ఈ సంస్థ ప్రతిపా దనలను ఆమోదించి, పర్యాటక విధానంలో ఎస్‌జీఎస్టీ స్టాంపుడ్యూటీ స్థిర మూలధన పెట్టుబడి విద్యుత్తు ఛార్జీలు విద్యుత్తు సుంకం, ఆస్తి పన్ను, నీటి, యూజీడీ ఛార్జీల్లో రాయితీలు అందించాలని నిర్ణయించారు. తాజాగా తదుపరి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పర్యాటక సంస్థ సీఈవోను ప్రభుత్వం ఆదేశించింది. ఈ హోటల్ ఏర్పాటు ద్వారా 250మందికి ఉపాధి లభించనుంది.

# సాహస పర్యాటకంలో ముందడుగు మార్గదర్శకాలు జారీ

**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యాటక రంగంలో మరో కీలక ముందడుగు పడింది. సాహస పర్యాటకం(అడ్వెంచర్ టూరిజం) కార్యకలాపాలకు సంబంధించి రాష్ట్ర పర్యాటక శాఖ గురువారం మార్గదర్శకాలు జారీ చేసింది. సాహస పర్యాటకం అభివృద్ధికి పలు నిర్ణయాలు తీసుకుంది. ఇందుకు సంబంధించిన ఆపరేటర్ల వివరాల నమోదు, లైసెన్స్, పర్మిట్ జారీ, సురక్షిత ప్రమాణాలు, భద్రత తనిఖీ విధానం, పర్యావరణ పరిరక్షణ, స్థానిక యువతకు ఉపాధి ప్రధానాంశాలుగా మార్గదర్శకాలు ఇచ్చింది.

సాహస పర్యాటకాన్ని మూడు విభాగాలుగా విభజించింది. భూమి ఆధారిత ట్రెక్కింగ్, జంపింగ్, నీటి ఆధారిత నెట్ స్కీయింగ్, స్కూబా డ్రైవింగ్, గగన ఆధారిత పారా గ్లైడింగ్, హాట్ ఎయిర్ బెలూనింగ్, స్కై డైవింగ్‌గా విభజించారు. ప్రతి దానికీ ప్రమాద అంచనా, ప్రాథమిక చికిత్సపై శిక్షణ కల్గిన గైడ్లు తప్పనిసరని ప్రభుత్వం పేర్కొంది. 18 ఏళ్ళ లోపు పిల్లలకు ప్రమాద అవకాశం ఉన్న కార్యకలాపాల్లో పాల్గొనడంపై నిషేధం విధించింది.

# ముస్లిం సోదరులకు సిఎం మొహర్రం శుభాకాంక్షలు

**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** మొహర్రం సందర్భంగా ముస్లిం సోదరులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సందేశం ఇచ్చారు. చారిత్రాత్మక పోరాటానికి గుర్తు మొహర్రం అని.. మహమ్మద్ ప్రవక్త మనుమడు బలైన రోజు అని అన్నారు. ఈరోజుతో ఇస్లామ్ సంవత్సరం ప్రారంభమవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మానవ హక్కుల కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటానికి గుర్తు మొహర్రం. మహమ్మద్ ప్రవక్త మనుమడైన ఇమామ్ హుస్సేన్‌ను శత్రువులు బలిగొన్న రోజు ఇదే. మొహర్రం మాసం ఆరంభం రోజున ఇస్లామ్ నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సాంప్రదాయాలకు అనుగుణంగా మొహర్రం జరుపుకోవాలని కోరుకుంటున్నాను అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## మంత్రి లోకేష్ శుభాకాంక్షలు

ముస్లిం సోదరులకు మొహరం పండుగ సందర్భంగా మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లోని మొదటి నెలైన మొహర్రం, ముస్లింలకు పవిత్రమైనది. ప్రవక్త మహమ్మద్ మనవడు ఇమామ్ హుస్సేన్ బలిదానాన్ని గౌరవించే సంతాప కాలంలో త్యాగం, భక్తి, విశ్వాసం ప్రకటించడమే మొహర్రం అంటూ మంత్రి లోకేష్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు

**విజయవాడ జూన్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీఆర్డీఏ కమిషనర్ కూనపరెడ్డి కన్నబాబు నియమితులయ్యారు. గవర్నర్‌కు ప్రస్తుత కార్యదర్శి హర జవహర్ లాల్ ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో సిఆర్డీఏ కమిషనర్‌గా పనిచేస్తున్న కన్నబాబు గవర్నర్ కార్యదర్శిగా నియమించారు.

# వారం - వర్జ్యం

తేది : 28-06-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
తదియ ఉ.9.58
పుష్యమి ఉ.6.36
వర్జ్యం రా.7.23-8.59
దు.తె.5.38-ఉ.7.18
శుభసమయం :ఉ.10.45-11.15, సా.7.15-8.00
రాహుకాలం - ఉ.9.00-10.30

# వార్తాఫలం

**మేషం :** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**వృషభం :** మిత్రులనుండి విలువైన సమాచారం అందుకొంటారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మిథునం:** ఆర్థిక వ్యవహారాలలో ఆచితూచి ముందుకు సాగండి. రుణాలు కొంతవరకు తీరుతాయి.

**కర్కాటకం :** భూముల క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ప్రముఖుల కలయిక.

**సింహం:** వృత్తి వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో ముందుకుసాగుతారు.

**కన్య :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. వివాదాలకు దూరంగా వుండండి.

**తుల :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరటచెందుతారు. ముఖ్యమైన పనుల సకాలంలో పూర్తిచేస్తారు.

**వృశ్చికం:** జీవితభాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకొంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**ధనుస్సు:** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపందాలుస్తాయి. వృత్తి-వ్యాపారాలలో లాభాలుపొందుతారు.

**మకరం:** రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారికి విదేశీపర్యటనలు వుంటాయి. ధనలాభం.

**కుంభం:** ఎదురుచూస్తున్న విధంగా ఒక మంచి అవకాశం లభిస్తుంది. దాని సద్వినియోగం చేసుకోండి.

**మీనం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆశ్చర్యంకలిగిస్తుంది. ముఖ్య కార్యక్రమాలు సకాలంలో పూర్తి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రతి జిల్లాలో క్రికెట్ స్టేడియంలు

## యువజన క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో శాప్ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

**విజయవాడ, జూన్ 27:** రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి నిర్మాణాత్మకచర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా జరిగింది. కార్యక్రమానికిగారు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతనంగా నియమితులైన డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతిభా వంతమైన ఆటగాళ్ళను, క్రీడాకారులు గుర్తించి ప్రోత్సహిస్తామన్నారు. ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ, "రాష్ట్రంలో క్రీడా అభివృద్ధి, యువత లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడం జరిగిందన్నారు. శారీరకంగా దృఢమైన సమాజ నిర్మాణం మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని" అని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో క్రికెట్ స్టేడియంలు నిర్మించేందుకు కృషి జరుగుతోందని, విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే క్రీడా మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యమని మంత్రి రాంప్రసాద్ తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి విజన్‌లో భాగంగా 2014-2019 మధ్య ఖరారు చేసిన ప్రణాళికల ద్వారా ఆంధ్రప్రదేశ్ క్రీడారంగానికి పునాదులు పడ్డాయన్నారు. అదే మార్గంలో నేటి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రానికి అవసరమైన గేమ్ ప్రాజెక్టులకు కేంద్రాన్ని అభ్యర్థించిన విషయాన్ని గుర్తు చేస్తూ,

శాప్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కలసి గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు మాట్లాడుతూ, "క్రీడల్లో రాజకీయాలకు స్థానం లేదు. అభివృద్ధే లక్ష్యం.

## బొలెరో వాహనం లారీని ఢీ కొట్టిన ప్రమాదంలో ఇద్దరు మృతి

### మహిళకు తీవ్ర గాయాలు

**కసింకోట, జూన్ 27, ప్రభాత వార్త:** బొలెరో వాహనం లారీని ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. కి దుర్ఘటన మండలంలోని జమాదులపాలెం జంక్షన్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున1.45 నిమిషాలకు చోటు చేసుకుంది. కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు తెలిపిన వివరాలు ప్రకారం, టీఎస్ 07యు జి 3405 నెంబర్ గల లారీ, ఏపీ 39యు ఎం 9180 నెంబర్ గల బొలెరో వాహనం ఎలమంచిలి నుండి అనకాపల్లి వైపు జాతీయ రహదారిపై ప్రయాణిస్తుండగా జంక్షన్ వద్దకు వచ్చేసరికి ముందున్న లారీ అకస్మాత్తుగా ఆగడంతో వెనుక ఉండి వస్తున్న బొలోరో వాహనం లారీని ఢీకొట్టడంతో బొలెరో వాహనం లో ఉన్న కసింకోట మండలం తీడ గ్రామానికి చెందిన పువ్వుల వ్యాపారి కన్నూరు లక్ష్మి (40), కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామానికి చెందిన బొలెరో వాహనం డ్రైవర్ పి.సత్యనారాయణ(25) అక్కడికక్కడే మృతి చెందారు. బొలెరో వాహనం లో ఉన్న అనకాపల్లి మండలం కోడూరు గ్రామానికి పువ్వుల వ్యాపారి చెందిన ఎన్. వరలక్ష్మి తీవ్ర గాయాల పాలయ్యారు. సమాచారం తెలుసుకున్న కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సైలు కే లక్ష్మణరావు ఎం .మనోజ్ కుమార్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన మహిళ ఎన్. వరలక్ష్మిని చికిత్స నిమిత్తం విశాఖపట్నం. మృతురాలు లక్ష్మి భర్త కన్నూరు వరహాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కసింకోట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రమాద స్థలం వద్ద ట్రాఫిక్ నియంత్రించారు. ఎస్సై కే లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని సీఐ అల్లు స్వామినాయుడు తెలిపారు.

## పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు ఎన్‌బిఎ అనుమతి

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిరుపతిలోని పద్మావతి మహిళ పాలిటెక్నిక్ కళాశాలకు విద్యాబోధన, ల్యాబ్స్, తరగతి గతుల నిర్వహణకు న్యూఢిల్లీ ఎన్‌బిఎ (నేషనల్ బోర్డు అక్రిడిటేషన్)లభించింది. మూడేళ్ళపాటు ఈ అనుమతి ఉంటుంది. టిటిడి ఆధ్వర్యంలో పద్మావతి మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్‌బిఎ నిపుణులు కళాశాలో ప్రయోగశాలలు, అధ్యాపకుల బోధన, సిబ్బంది వివరాలు, రికార్డులు, మౌళిక సదుపాయాలు,ల్యాబ్స్,లైబ్రరీ నిర్వహణ తదితర అంశాలపై విద్యార్థులనుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు.

# కేరళలో మూడేళ్ల చిన్నారి విక్రయం

### - సోషల్ మీడియాలో వైరల్ కావడంతో - హుటాహుటిన కేరళకు పోలీసులు - కేరళలో చిన్నారి స్వాధీనం



**కదిరి, జూన్ 27 ప్రభాతవార్త** డబ్బుల కోసం కన్న కూతురుని విక్రయించిన ఘటన శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో చోటు చేసుకోవడం కలవరమైంది. కదిరి రూరల్ మండలం మరవతాండకు చెందిన శ్రీవాణి, రవీంద్రనాయక్ ఉపాధి నిమిత్తం కేరళకు వలస వెళ్లారు. అక్కడే కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. వారికి మూడో సంతానమైన మూడేళ్ల చిన్నారి జశ్వితబాయిని, కేరళ రాష్ట్రంలో కొతాయం అనే ప్రాంతానికి చెందిన రాజేష్ అనే వ్యక్తికి విక్రయించి గుట్టు చప్పుడు కాకుండా స్వస్థలానికి చేరుకున్నారు. చిన్నారిని రెండు నెలల క్రితమే విక్రయించినప్పటికీ బయటకు పడకుండా శ్రీవాణజ, రవీంద్రనాయక్ దంపతులు జాగ్రత్తలు పడ్డారు. అయితే అదే గ్రామానికి చెందిన రామచంద్రనాయక్, వారి బంధువులు కేరళ రాష్ట్రానికి ఉపాధికోసం వెళ్లారు. కొతాయం ప్రాంతంలో కూలీపనులు చేసుకుంటున్న వీరికి ఆ చిన్నారి కంట పడింది. మా పాప మీ దగ్గర ఎందుకుందని రాజేష్ అనే వ్యక్తిని వారు నిలదీయగా, అయితే ఆ ప్రాంతంలో పలుకుపబడి ఉన్న రాజేష్, రామచంద్రనాయక్ ఉండే అద్దె ఉన్న ఇంటి యజమానిని బెదిరించి ఖాళీ చేయించారు. మరువతాండాకు చేరుకున్న రామచంద్రనాయక్ వారి బంధువులను పిలిపించి జరిగిన విషయాన్ని తెలిపారు. మూకుమ్మడిగా అందరూ కలిసి దంపతులను నిలదీయడంతో అసలు విషయం బయట పడింది. ఈ దశలో ఇరువురు ఘర్షణ పడి గాయాలు కావడంతో ఆసుపత్రికి చేరారు. పూర్తి స్థాయిలో చిన్నారి విక్రయ ఘటన బయట పడటంతో ఈ వ్యవహారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారి, పోలీస్‌స్టేషన్‌కు పంచాయితీ చేరింది. డిఎస్పీ శివనారాయణస్వామి అప్‌గ్రేడ్ స్టేషన్‌కు చేరుకుని ఘటనపై సిఐ నిరంజన్‌రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులను విచారించి చిన్నారి విక్రయ ఘటనను నివేదికను అందజేయాలని డిఎస్పీ ఆదేశించడంతో సిఐ నిరంజన్‌రెడ్డి చిన్నారి తల్లిదండ్రులు శ్రీవాణి, రవీంద్రనాయక్‌లను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించారు. తల్లిదండ్రులు జరిగిన విషయాన్ని ఒప్పుకోవడంతో ఎన్‌పికుంట ఎస్ఐ వలీబాషా ఆధ్వర్యంలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి కేరళకు పంపించారు. శుక్రవారం కేరళ రాష్ట్రంలోని కొతాయం ప్రాంతానికి చేరుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. రాజేష్ అనే వ్యక్తి ఇంటిలో ఉన్న మూడేళ్ల చిన్నారి జశ్విత బాయిని స్వాధీనం చేసుకుని కదిరికి తీసుకొస్తున్నారు. సకాలంలో పోలీసులు చాక చక్యంగా స్పందించి ప్రత్యేక టీంను కేరళకు పంపి చిన్నారిని స్వాధీనం చేసుకోవడం పట్ల ప్రజలు, నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పోస్టల్ ఎంప్లాయిస్ కళాకారుల సంఘం అధ్యక్షుడు సూర్యారావుకు ప్రతిష్టాత్మక ఎన్టీఆర్‌అవార్డు

**విజయవాడ జూన్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** పోస్టల్ పెన్షనర్స్ పోస్టల్ ఎంప్లాయిస్ కళాకారుల,సంఘం అధ్యక్షులు తురగా సూర్యారావుకు ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. డాక్టర్ ఎన్టీఆర్ విద్యాభూషణ్ విశిష్ట ప్రతిభారత్న లభించింది. :ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ స్థాపక అధ్యక్షులు డాక్టర్ ఈఎస్ నారాయణమాస్టారు ప్రధాన కార్యదర్శి ఈ సూర్య తేజ శుభం మాస్టర్‌ల ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ స్వరోవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియం లో సేవా స్వర్ణం నుండి డాక్టర్ ఎన్టీఆర్ కళారత్నం డాక్టర్ ఎన్టీఆర్ విద్యాభూషణ్ విశిష్ట ప్రతిభారత్న పురస్కారాల మహోత్సవం జరిగినది. సభాధ్యక్షులుగా మందటి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా దైవజశర్మ పాల్గొన్న సభలో కాకినాడకు చెందిన రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ నటుడు సామాజిక వేత్తగా తురగా సూర్యారావు కి టర్బన్ పెట్టి దుశ్శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసారు. సూర్యారావుకు సత్కారం చేసి మెమెంటో అందచేసి విశిష్ట ప్రతిభారత్న అవార్డు 2025 అందజేసినారు కృతజ్ఞతాపరంగా ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ స్థాపకఅధ్యక్షులు సూర్యారావు కృతజ్ఞతలు తెలిపారు అనేకమంది కళాకారులు వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి అవార్డులు ఇవ్వడం సాహసోతమైన నిర్ణయమన్నారు. ఒక ఎన్టీఆర్ అవార్డుపొందిన తురగా సూర్యారావును పోస్టల్ పెన్షనర్స్ పోస్టల్ ఎంప్లాయిస్ కళాకారులు, విజయవాడ సాహితీ మిత్రులు శుక్రవారం ఒక కార్యక్రమంలో అభినందనలు తెలిపారు.

## రూ.7,976 కోట్లతో 281 అమృత్ ప్రాజెక్టులకు టెండర్లు!

**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 117 పట్టణ స్థానిక సంస్థల్లో అమృత్ 2.0 పథకంలో రూ.7,976 కోట్లతో 281 తాగునీటి సరఫరాల,మురుగునీటి పారుదల, నీటివనరుల పునరుద్ధరణ ప్రాజెక్టుల పనులకు టెండర్లు పిలిచామని, త్వరలోనే మొదలవు తాయని రాష్ట్ర పట్టణ,ఆర్థిక,మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఏపీయూఎఫ్ఐడీసీ) కోట్లతో 134 నీటి సరఫరా,మరో రూ. 2037.43 కోట్లతో 30 మురుగునీటి పారుదల,ఇంకో రూ.371.77 కోట్లతో 117 నీటి వనరుల పునరుద్ధరణ ప్రాజెక్టుల పనులు 98 అసెంబ్లీ నియోజక వర్గాల్లో చేపడుతున్నామని ఆయన వివరించారు.

# జుత్తాడ హత్యల కేసులో నిందితునికి మరణశిక్ష

### నాల్గవ అదనపు జిల్లా జడ్జి సంచలన తీర్పు



**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)** సంచలనం సృష్టించిన జుత్తాడ హత్యల కేసుల్లో నిందితునికి మరణశిక్ష విధిస్తూ నగరంలోని నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం .నాగేశ్వరరావు తీర్పునిచ్చారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఖజానారావు అందించిన వివరాలిలా ఉన్నాయి. నిందితుడు బత్తిని అప్పలరాజు (47) విశాఖ జిల్లా పెందుర్తి మండలం వి జుత్తాడ గ్రామపంచాయతీ ఎగువ యాతపేటకు చెందినవాడు. మృతులు కుటుంబానికి చెందిన ఒక వ్యక్తితో జరిగిన కారణం వల్ల 2021 ఏప్రిల్ 15వ తేదీన ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో ఆరుగురిని అతి కిరాతకంగా హత్య చేశాడు. హత్య చేయడంతోపాటు తానే హత్య చేశానని 100 నెంబర్ కు 108కు పోలీసులకి కూడా సమాచారం ఇచ్చి అదే రోజు రాత్రి పోలీసులు లింగా పోయాడు. పెదవాల్తేరు సమీపంలోని శివాజీ పాలెం చెందిన అల్లు రమాదేవి (55) నెక్కల అరుణ (57) బమ్మిడి రమణ (63) బమ్మిడ ఉషారాణి (35) బమ్మిడి ఉదయ నందన్ (2) బమ్మిడి లిఖిత్ (ఆరు నెలలు) లను కమ్మ కత్తితో అతి కిరాతకంగా నరికి చంపాడు. పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేసి నిందితునిపై భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 302,449,450,451,506(2) ల కింద కేసు నమోదు చేసి నేరాభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. పోలీస్ ఇన్స్పెక్టర్ కె.వి సతీష్ కుమార్ ప్రాసెక్యూషన్కు సహకరించారు. ప్రాసెక్యూషన్ 91 మంది సాక్షులను విచారించారు. ఈ కేసులో మరి కొంతమంది నిందితులో ఉన్న వారిపై కేసును రుజువు కాలేదు. ఆరు హత్యలు.. డయల్ 100 కి కాల్ జుత్తాడ గ్రామంలో ఆరు హత్యలు చేసిన తర్వాత నిందితుడు అప్పలరాజు 100 కు కాల్ చేసి తానే హత్యలు చేసినట్లు పెందుర్తి పోలీసులకు లొంగిపోయాడు..నిందితుడు అప్పలరాజు కుమార్తెను రమణ కుమారుడైన విజయ్ గతంలో ప్రేమించాడు. ఈ విషయంపై రెండు కుటుంబాల మధ్య గొడవలు కూడా జరిగాయి. ఆ విషయంలోనే 2018లో పెందుర్తి స్టేషన్‌లో విజయ్ కుటుంబ సభ్యులు అప్పలరాజుపై కేసు పెట్టారు. అప్పటి నుంచి విజయ్ కుటుంబంపై అప్పలరాజు కక్ష పెంచుకున్నాడు. ఆ తర్వాత చిన్న చిన్న గొడవలు జరిగేవి. అయితే కొన్నాళ్లకి విజయ్ ఉపాధి కోసం విజయవాడ వెళ్లిపోయారు. అక్కడే ఉష అనే అమ్మాయిని వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు పిల్లలు పుట్టారు. విజయ్ తండ్రి రమణ మాత్రం జుత్తాడలోనే ఉన్నారు.అయితే ఓ పెళ్లి షాపింగ్ నిమిత్తం విజయ్ భార్య, ఇద్దరు పిల్లలు విశాఖకు వచ్చారు. ఆ ఉదయాన్నే షాపింగ్‌కు వెళ్లేందుకు ప్లాన్ చేసుకున్నారు. వేకువజామున ఇంటి ముందు రమణ భార్య ముగ్గులు వేస్తున్నారు. ఈ విషయాన్ని ఎదురుగా గేదెలను కడుతున్న అప్పలరాజు చూశారు. వెంటనే అక్కడే ఉన్న గడ్డి కోసే కత్తి తీసుకుని రమణ భార్యను నరికేశాడు. తర్వాత ఇంట్లో రమణ కోడలు, ఇద్దరు పిల్లలు, మరో ఇద్దరు మహిళలను దారుణంగా హత్య చేశాడు. ఈ విషయాన్ని అప్పలరాజే ఊరిలో కత్తి పట్టుకుని తిరుగుతూ అరుస్తూ చెప్పినట్టు గ్రామస్తులు అప్పట్లో పోలీసులకు చెప్పారు.. హత్యలకు కారణం ఇదే.. "నిందితుడు అప్పలరాజు కుమార్తెను విజయ్ ప్రేమించి మోసం చేశాడని, అత్యాచారం చేశాడని పోలీస్ స్టేషన్లో అప్పలరాజు కుటుంబీకులు అప్పట్లో ఫిర్యాదు చేశారు. అలాగే, అప్పలరాజు కుటుంబంతో తమకు ప్రాణభయం ఉందంటూ విజయ్ కుటుంబం కూడా ఫిర్యాదు చేసింది. ఈ రెండు ఫిర్యాదులపై పెందుర్తి స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. తన కుమార్తె జీవితం నాశనం అవ్వడానికి కారణమైన విజయ్ కుటుంబంపై అప్పలరాజు పగ పెంచు కున్నాడు. సమయం కోసం వేచి చూశాడు. ఆరుగురిని హత్య చేశాడు.

# అంగరంగ వైభవంగా ద్రౌపదీ సమేత ధర్మరాజుల తిరుణాళ్లు ప్రారంభం

**శ్రీకాళహస్తి, జూన్ 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయాలనికి అనుబంధంగా ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు శుక్రవారం అంకురార్పణ నిర్వహించారు. ఆలయ సాంప్రదాయాల మేరకు ధ్వజారోహణ కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. ఆలయాధికారులు, కూటమి నాయకులు సహచరులు హాజరుకాగా సంప్రదాయబద్ధంగా ధ్వజారోహణం నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి వారి సహచరులు పర్యవేక్షించారు. ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్,కరుణాకర్ గురుకుల్, ధర్మరాజలస్వామి ఆలయ పూజారులు సహాయకులు వేదపండితులు అర్ధగిరి హాజరు అయి పర్యవేక్షించారు. ఆలయం తరపున డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, హేమామాలిని ఉత్సవాల ఇన్‌చార్జి లక్ష్మయ్య హాజరయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలను ఈ ఏడాది అత్యంత వేడుకగా నిర్వహించుటకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి సూచనలతో ఇఓ డి.బాపిరెడ్డి వారం రోజులుగా పర్యవేక్షించారు. భక్తులకు కల్పించాల్సిన సదుపాయాల గురించి వివరించారు. శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి



ఉత్సవర్లను ఊరేగింపుగా తెచ్చారు. సాయంత్రం ధ్వజారోహణ కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ధర్మరాజుల స్వామి ఆలయంలో వార్షికోత్సవాలు బ్రహ్మోత్సవాలుగా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో 12 రోజులు ఉత్సవాలకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఆలయాధికారులు, రాజకీయ నాయకులు హాజరు కాగా ఏర్పాట్లను చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య పర్యవేక్షణలో ఉత్సవాలు ధ్వజారోహణంతో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.

## రాష్ట్రంలో మరో మూడు పరిశ్రమలు ఏర్పాటు

### - అనుమతులు మంజూరు చేసిన ప్రభుత్వం

**విజయవాడ,జూన్27.ప్రభాతవార్తప్రతినధి:** రాష్ట్రంలో మరో మూడు పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం వాటికి అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులిచ్చింది. అనంతపురం జిల్లా గిన్‌ఫ్రా ప్రెసిషన్స్ సంస్థ తిమ్మసముద్రంలో పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ఇందులో భాగంగా రూ.1150 కోట్లతో 155ఎంఎం ఆర్టిలరీ గన్‌ల కోసం బైమాడ్యులర్ ఛార్జ్ సిస్టమ్స్ తయారీ యూనిట్ ను నెలకొల్పనుంది. కంపెనీ ఏర్పాటు కోసం ఎకరం రూ.8.30 లక్షల చొప్పున 121.53 ఎకరాలు కేటాయిస్తూ సర్కార్ ఆదేశాలిచ్చింది. భూమి స్వాధీనం చేసుకున్న 14 నెలల్లో ఉత్పత్తి చేపట్టాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. పరిశ్రమ ఏర్పాటుతో 299 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. అదేవిధంగా ట్రిపుల్ బేస్ ప్రొపెల్లెంట్ , సింగిల్ బేస్ ప్రొపెల్లెంట్ యూనిట్‌లను ఈ సంస్థ అదనంగా నెలకొల్పనుంది. నెల్లూరు జిల్లా నాయుడుపేటలో పరిశ్రమ ఏర్పాటుకు సంగం సంస్థకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ క్రమంలో నాయుడుపేట ఎంపీసెజ్‌లో రాయితీపై భూములు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇందుకోసం ఎకరం రూ.50 లక్షల చొప్పున 22.80 ఎకరాలు కేటాయించింది. రూ.112 కోట్లతో పాలు, ఉత్పత్తుల యూనిట్ ను ఆ సంస్థ నెలకొల్పనుంది.

# తిరుమల సమాచారం

## నిబంధనల మేరకు వ్యాపారాలు చేసుకోవాలి

### - అతిక్రమిస్తే చర్యలు .. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తుల సౌలభ్యంకోసం పలుచోట్ల లైసెన్స్ కలిగి దుకాణాలు నడుపుకుంటున్న వ్యాపారులు నిబంధనల మేరకు వ్యాపారాలు చేసుకోవాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. హాకర్‌లైసెన్స్ లు, దుకాణాల లైసెన్స్ లను శుక్రవారం సాయంత్రం ఆయన రెవెన్యూ,విజిలెన్స్ విభాగాలతో కలసి తిరుమలలోని షాపింగ్ కాంప్లెక్స్ పడమరవైపు తనిఖీలు చేశారు. లైసెన్స్ లో సూచించిన మేరకు ఆయా వ్యాపారాలు నిబ ంధనల మేరకు చేసు కోవాల న్నారు. నిబంధనలు పాటించకుంటే వ్యాపా రులపై చర్యలు తీసుకుంటామన్నారం. పలు దుకాణాల లైసెన్స్ లను, ధరల పట్టికను గమనించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
NO.EE/DB/TO/01/2025-2026/284M తేది: 26.06.2025
చీరాల డ్రైనేజి డివిజన్‌లో ప్రకృతి వైపరీత్యాల కింద అంచనా ధర రూ.21.80 లక్షలతో జలవనరుల శాఖ యొక్క 01 నం. పని కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 30.06.2025, ఉ.10.30గం. తరువాత. ముగింపు తేది: 14.07.2025, మ.3.00గం. వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.tender.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్: 9440900705.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డ్రైనేజి డివిజన్, చీరాల.
DIPR.NO. 16838/CL/ADVT/1/1/2022-23 తేది: 27.06.2025

రుణాల రికవరీ అప్పెల్లేట్ ట్రిబ్యునల్‌లో కోల్‌కతా వద్ద
9, ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వీధి, 7వ అంతస్తు, కోల్‌కతా-700001
రెగ్యులర్ అప్పీల్ నం. 47 ఆఫ్ 2025
ఎరైజింగ్ అవుట్ ఆఫ్ SA 450 ఆఫ్ 2023 DRT విశాఖపట్నం
కొటక్ మహీంద్రా బ్యాంక్ ...అప్పీలుదారులు
వెర్సస్
M/S MD డెవలపర్స్ & ANR ...ప్రతివాది
1. M/S MD డెవలపర్స్, ఒక భాగస్వామ్య వ్యాపారం దాని మేనేజింగ్ పార్టనర్‌చే ప్రాతినిధ్యం శ్రీ ఎం. నరేంద్ర కుమార్, ఇ.నం.4-42-1083/1, ఫ్లాట్ నం.202, రోడ్ నం.13, పాపారాయుడునగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072
2. శ్రీ ఉదుతా రాజేంద్ర ప్రసాద్, లేట్ విదుత నరసయ్య యొక్క కుమారుడు, నివాసం: ఇ.నం. 1-8-17 వద్ద, బందా చెట్టు బజార్, గుజ్జనగుండియ, పట్టాభిపురం, గుంటూరు-522006 (ప్రతివాది)
సమన్లు
1. ఇది ఇలా ఉండగా అప్పీలుదారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 18 క్రింద Ld. ప్రిసైడింగ్ అధికారి, DRT, విశాఖపట్నం మరియు ఇతర రిలీఫ్‌లచే పాస్ ఉత్తర్వుకు సంబంధించి ఒక అప్పీల్ ఫైల్ చేసారు. ఆ క్లెయిమ్‌కు సమాధానానికి 01.07.2025న ట్రిబ్యునల్ యొక్క వీలు ప్రకారం ఆపై వెనువెంటనే ఆ సమయం వద్ద లేదా ఉ.10.30 గం. వద్ద ట్రిబ్యునల్ ఎదుట హాజరవటానికి మరియు రాతపూర్వక స్టేట్‌మెంట్ ఫైల్ చేయడానికి ఇందుమూలముగా మీరు సమ్మన్స్ అయ్యారు.
2. మీకు ఏవైనా డాక్యుమెంట్‌లు ఫైల్ చేసే ఉద్దేశం ఉంటే, రాతపూర్వక స్టేట్‌మెంట్‌తో కూడా వాటి జాబితాతో ఫైల్ చేయవచ్చును.
3. ట్రిబ్యునల్ ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీరు సక్రమంగా సూచనలు ఇచ్చిన ఒక ప్లీడర్/న్యాయవాదిచే గానీ మీరు హాజరైనప్పుడు ప్రవేశంలో మీ రిజిస్టర్డ్ చిరునామా మరియు ఎపియరెన్స్ యొక్క ఒక మెమో ఫైల్ చేయవలెను.
4. ఇందులో పేర్కొనబడిన తేదీన ఎదుట హాజరు అవటంలో మీరు డిఫాల్ట్ అయితే, మీ గైర్హాజరులోనే ప్రొసీడింగ్స్ వినటం మరియు నిర్ణయం తీసుకోవటం జరుగుతుందని మీకు హెచ్చరించటమైనదని మీరు నోటీస్ చేయవలెను.
ఈ 20వ రోజు యొక్క జూన్, 2025న ఈ ట్రిబ్యునల్ యొక్క సీల్ మరియు నా స్వహస్తం క్రింద ఇవ్వబడినది.
SEAL
సం/- ఆఫీసర్ యొక్క సంతకం
సమన్లు జారీ చేయడానికి అధీకృతులైనవారు
రిజిస్ట్రార్ రుణాల రికవరీ అప్పెల్లేట్ ట్రిబ్యునల్ కోల్‌కతా

## శ్రీవారి ఆశీస్సులతో శుభాలు: ప్రముఖులు

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి కరుణా కటాక్షాలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని,అందరికీ శుభాలు కల గాలని వేడుకున్నట్లు ప్రవ ముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధాంర్థలూత్ర, కర్నాటక మంత్రి శివానంద్ ఎస్‌పాటిల్, ఆదాయపు పన్నుశాఖ మిషనర్ మిట్టల్ మధుస్మిత,రాజకీయవేత్త ఎంపి సుధాకర్ తదితరులు కుటుంబంతో కలసి తిరుమలేశుని దర్శించుకున్నారు.

CORTEVA agriscience
గమనిక
కోర్టేవా అగ్రిసైన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ క్రింద పేర్కొన్న బ్రాండ్ పేర్లలో దిగుమతి చేసుకున్న 100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువుల గ్రేడ్ లను మీకు అందిస్తుంది. దిగుమతి చేసుకున్న 100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువుల యొక్క అన్నీ పేర్కొన్న గ్రేడ్ లు వ్యవసాయం మరియు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, న్యూ ఢిల్లీ జారీ చేసిన FCO నోటిఫికేషన్ నంబర్ S.O 2900E ప్రకారం ఉన్నాయి.
గ్రేడ్ లు:
1. హార్వెస్ట్ మోర్ NPK -10:44:10
2. హార్వెస్ట్ మోర్ NPK -11:05:41
3. హార్వెస్ట్ మోర్ NPK -10:55:10
4. హార్వెస్ట్ మోర్ NPK -05:05:45
5. హార్వెస్ట్ మోర్ NPK -19:19:19
పై గ్రేడ్ ల ముఖ్య లక్షణాలు:
1. దిగుమతి చేసుకున్న 100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువులు.
2. దిగుమతి మరియు నాణ్యతను మెరుగుపరుస్తుంది.
3. బిందు సేద్యం పద్ధతి & పంట పై పిచికారి ద్వారా ఉపయోగించడానికి అనుకూలం.
అందుబాటులో ఉన్న ప్యాకింగ్ లు:
1.1 కిలో, 5 కిలోలు, 10 కిలోలు & 25 కిలోలు
గమనిక:
పైన పేర్కొన్న దిగుమతి చేసుకున్న 100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువుల సరఫరా మరియు అమ్మకాల ఈ ప్రకటన తేదీ నుండి 30 రోజుల తర్వాత ప్రారంభమవుతాయి

Vi
మాతో చెప్పండి
మేము మీకు సాధ్యమైనంత మెరుగైన సేవలను అందించాలని ప్రయత్నిస్తుంటాము. కారణం ఏదైనా సరే, మేము అందించే సేవలతో మీరు సంతృప్తిగా లేకుంటే లేదా ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి మమ్మల్ని సంప్రదించండి. సాధ్యమైనంత త్వరగా మేము పరిష్కరిస్తాము.
Vi కేర్
మీరు సంవత్సరంలోని అన్ని రోజులు, అన్ని సమయాలలోనూ అనగా 24 గంటలూ మమ్మల్ని Vi కేర్ పై సంప్రదించవచ్చు. ఏవైనా ఫిర్యాదులు లేదా సర్వీసు అభ్యర్థనలు ఉంటే, దయచేసి మా కస్టమర్ కేర్ నంబర్ 198 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి. మా ఉత్పత్తులు మరియు సర్వీసుల వివరాల కోసం, దయచేసి డయల్ చేయండి *199# మరియు మీ అకౌంట్ వివరాల కోసం, సాధారణ సమాచారం నంబర్ 199 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి మీ Vi మొబైల్ ఫోన్‌తో. వ్యక్తిగత సహకారం కోసం మీరు మా కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్‌తో కూడా మాట్లాడవచ్చు. ఖాతాకు సంబంధించిన సమాచారం, ప్లాన్స్, బిల్లు చెల్లింపులు, మరింత సమాచారం కోసం గూగుల్ ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుంచి Vi యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి. Vi ఖాతా, అత్యుత్తమ ఆఫర్స్, ఇంకా మరిన్ని అప్‌డేట్స్ కోసం 9654297000 పైన వాట్సాప్ ద్వారా మమ్మల్ని సంప్రదించవచ్చు.
VAS డియాక్టివేటింగ్ ప్రక్రియ
మీరు సబ్‌స్క్రైబ్ చేసుకున్న వ్యాల్యూ యాడెడ్ సర్వీసులను IVR లేదా SMS ద్వారా సులభంగా డియాక్టివేట్ చేయవచ్చును.
• మీరు మా టోల్-ఫ్రీ నంబర్ 155223కి ఫోన్ చేయవచ్చు. భాషను ఎంచుకున్న తర్వాత, డియాక్టివేట్ ఎంపికతో సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితాను తెలియజేయడం జరుగుతుంది.
• ప్రత్యామ్నాయంగా, మీరు 155223కి STOP అని SMS చెయ్యవచ్చును. బదులుగా సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితా SMS ద్వారా పంపించబడుతుంది. మీరు డియాక్టివేట్ చేసుకోవలసిన సర్వీసుని ఎంచుకొని SMS చేయవలెను. మీ SMS అందిన సమయం నుండి 4 గంటలలోపు సర్వీసును డియాక్టివేట్ చేయబడుతుంది.
సిమ్ వాడుకలో లేని యెడల వినియోగదారునికి సమాచారం
• వాడుకలో ఉంచని ప్రీపెయిడ్ వినియోగదారులు అంటే, వరుసగా 90 రోజుల వ్యవధి వరకు ఇన్‌కమింగ్/ఔట్‌గోయింగ్ వాయిస్ లేదా వీడియో కాల్ ఔట్‌గోయింగ్ SMS, డేటా వినియోగం లేకుండా మరియు ₹20 లేదా అంతకుమించి బ్యాలెన్స్ ఉంటే, Vi ₹20 డెబిట్ చేసి మరియు ఆటోమేటిక్ నంబర్ రిటెన్షన్ స్కీమ్ (ఏఎన్ఆర్ఎస్) కింద వినియోగం లేని వ్యవధిని 1 నెల వరకు పొడిగిస్తుంది.
• బ్యాలెన్స్ ₹20 కంటే తగ్గేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది, దాని తర్వాత నంబర్ శాశ్వతంగా డిస్కనెక్ట్ చేయబడుతుంది.
• ₹20 చెల్లించి వినియోగదారులు డిస్కనెక్షన్ అయిన 15 రోజులలోపున నంబర్‌ని తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు.
• పోస్ట్‌పెయిడ్ వినియోగదారులు నామమాత్రపు ఛార్జీలు ₹150/3 నెలలకు మాత్రమే చెల్లించి వారి నంబర్‌ని సురక్షితం చేసుకోవచ్చు.
అప్పీలేట్ అధికారికి ఫిర్యాదు
Vi కేర్ అందించిన పరిష్కారంతో మీకు సంతృప్తి కలగకుంటే, మా అప్పీలేట్ అధికారి శిరీష్ తుంగారే, కస్టమర్ సర్వీస్ హెడ్‌కి మీరు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు నంబర్‌ని తెలియజేస్తూ మా కస్టమర్ సర్వీస్ ఏజెంట్స్ ద్వారా 198 (టోల్-ఫ్రీ)/ 9948002240 పై కాల్ చేసి లేదా; appellate.ap@vodafoneidea.comకి ఈమెయిల్ చేసి లేదా శిరీష్ తుంగారే, వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ ఆదిత్యా బిర్లా గ్రూప్ మరియు వొడాఫోన్ భాగస్వామ్యం, (CIN - L32100GJ1996PLC030976), Vi, 2వ అంతస్తు, వరుణ్ టవర్స్ II, బేగంపేట్, హైదరాబాద్- 500016 కి పోస్ట్ చేయడం ద్వారా, మీ ఫిర్యాదు పరిష్కరించబడిన తర్వాత 30 రోజులలోపు అప్పీలేట్ ఫిర్యాదు నమోదు చేయవచ్చు. మీరు ఫిర్యాదు చేసిన ప్రతిసారి డాకెట్ నంబర్ మరియు ఫిర్యాదు పరిష్కరించడానికి పట్టే సమయం, SMS ద్వారా పొందుతారు. మరింత సమాచారం, ఇంకా నియమ మరియు నిబంధనల కోసం www.myvi.inకి లాగ్ అన్ అవ్వండి.
రిజిస్టర్డ్ కార్యాలయం
వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ సుమన్ టవర్, ప్లాట్ నం. 18, సెక్టర్ 11, గాంధీనగర్- 382011, గుజరాత్
ఫో: +91 79667 14000
Vi వెబ్‌సైట్: www.myvi.in
9848012345

వార్త

మాటలకే పరిమితమయ్యే మిత్రుడెవ్వడూ నీ మిత్రుడిగా ఉండలేడు. మానవ సంక్షేమానికి అసలు మూలం పనే.

-లియో టాల్‌స్టాయ్

# 'మత్తు' ముప్పు నుంచి కాపాడలేమా?

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం, ఎలా చేయడమో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తిచేయడం సామర్థ్యం.మానవ జాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్టవేయాలనేది పాలకులతోసహా అందరికి తెలిసిందే.మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారితీస్తుందని,దాన్ని సమిష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతో కాలంగా పాలకులు పదే పదే చెబుతున్నారు. దీన్ని ఎలా నిరోధించాలో కూడా స్పష్టంగా తెలుసు. కానీ ఆ రక్కసిని దేశం నుంచి పారద్రోలలేకపోతున్నారు. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి మాదకద్రవ్యాలపై యుద్ధమే ప్రకటించారు. రాబోయే రోజుల్లో కళాశాలల్లో పాఠశాల ప్రాంగణాల్లో మాదకద్రవ్యాలు పట్టుబడితే యాజమాన్యాల మీద కూడా కేసులు పెట్టాలని ఆదేశించారు. అంతర్జాతీయ డ్రగ్స్‌వ్యతిరేక దినోత్సవ సందర్భంగా హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో తెలంగాణ యాంటీనార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఫీజులు వసూలు చేయడం తప్పపిల్లల బాధ్యత తమది కాదని, విద్యాసంస్థలు భావిస్తే ఇక కుదరదు అని హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలల సమీపంలో కిరాణా దుకాణాల్లో గంజాయి చాక్లెట్ విక్రయించే సంస్కృతి కన్పిస్తోందని, అలాంటి సమాచారం వెంటనే పోలీసులకు అందివ్వాలని సూచించారు. తల్లిదండ్రులు ఉద్యోగాల్లో తలమునకలై విద్యాసంస్థలపై నమ్మకంతో లక్షల రూపాయలు చెల్లించి పిల్లలను చేర్పిస్తున్నారని, ఎక్కువ సమయం విద్యాసంస్థల్లోనే పిల్లలు గడుపుతున్నారని, అందుకే చదువు చెప్పడంతోనే యాజమాన్యం బాధ్యత అయిపోదని పిల్లల్లో వచ్చే మార్పులు, ఎలాంటి వ్యసనాలకు గురవుతు న్నారో పర్యవేక్షించాల్సిన సామాజిక బాధ్యత విద్యాసంస్థలపై ఉన్నదని స్పష్టంచేశారు. విద్యార్థుల్లో వచ్చే మార్పులను గమనించడానికి మానసిక నిపుణులను కూడా నియమించుకోవాలని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారు.వాస్తవంగా కూడా ఈ మాదకద్రవ్యాలు తమ సంస్థల్లోకి ప్రవేశించినా కొన్ని యాజమాన్యాలు నిస్సహాయక స్థితిలో చూస్తూ ఉండిపోతున్నాయి. ఎన్నోసార్లు విద్యాసంస్థల చుట్టుపక్క లనే ఉన్న కిరాణాదుకాణాల్లో మాదకద్రవ్యాలతో తయారు చేసిన చాక్లెట్లను అమ్ముతూ పట్టుబడ్డాయి. పోలీసులు అరెస్టు చేసి కేసులుపెట్టారు. అయినా మళ్లీ అదేవ్యాపారం ఆ షాపుల్లోనే జరుగుతుండడం దురదృష్టకరం. రానురాను ఏడు,ఎనిమిది తరగతులు చదువుతున్న విద్యార్థులను లక్ష్యంగా ఎన్నుకొని వారికి అలవాటు చేస్తున్నట్లు ఎన్నో సందర్భాల్లో వెలుగు చూసింది. ఇది రానురాను విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావి భారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది.అధునాతనమైన శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసిపోరులో చతికిలపడిపోతున్నాడు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈమత్తు సామ్రాజ్యం విస్తరించిపోతున్నది. ఈరోజు, ఆరోజు అనికాదు. ప్రతిరోజూ వేలాదికోట్ల రూపాయల విలువైనమాదకద్రవ్యాలు స్వాధీనం చేసుకుంటూనే ఉన్నారు. ఈమత్తువ్యాపారం ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. ఏనాటినుంచో కొనసాగుతున్నది. అంతర్జాతీయంగా హెరాయిన్ వాడకం దాదాపు రెండువేల టన్నులకు మించిందంటే పరిస్థితి ఏస్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా తయారైంది. మారుతున్న జీవనవిధానం,అధిక మొత్తాల్లో లభించే ఆదాయం యువతను ఈ వక్రమార్గంలోకి నడిపిస్తున్నది. హుక్కా కేంద్రాలు,మరికొన్ని పబ్‌లు,రెస్టారెంట్లు మొదలు విద్యాలయాలు, ప్రయాణప్రాంగణాలు, నగరాల శివార్లలోని పారిశ్రామికవాడల దాకావ్యాపించిన ఈ దుష్టసంస్కృతి జాతి భవితను ప్రశ్నార్థకం చేస్తున్నది. దీన్ని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతంకావడం లేదు. వాస్తవంగా సరఫరా,వినియోగమవుతున్న మత్తు మందుల్లో వందోవంతు కూడా పట్టుబడడం లేదు. పట్టు బడిన కేసుల్లోకూడా తొంభైశాతానికిపైగా న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. అందుకే పట్టు బడి జైళ్లకు వచ్చినవారు సైతం మళ్లీ అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు.పోలీసులన్నా, నార్కోటిక్ విభాగం అధికారులన్నా ఈమత్తుమందు వ్యాపారుల్లో భయభక్తులులేవు. తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందు నేరం రుజువుచేసి నిందితులకు శిక్ష వేయించడంలో అధికారగణం విఫలమవుతున్నది. యువతను నిర్వీర్యంచేసి జాతి ప్రయోజనాలను దెబ్బతీసే ఈ మత్తుమందులను నిర్మూలించేందుకు ఎన్నోదేశాలు పకడ్బందీవ్యూహాలతో పదునైన చట్టాలతో అడుగులుముందుకు వేస్తున్నాయి. చైనా, వియత్నాం, ఇరాన్,థాయిలాండ్, సౌదీ అరేబియా, కాంబోడియా, ఇండోనేషియా ఉత్తర కొరియా, కొలంబియా తదితర దేశాలు మత్తుమందుల నేరాల్లో మరణశిక్ష విధిస్తున్నాయి. ఫిలిప్పీన్స్‌లోనైతే పాలకులు మరోఅడుగుముందుకు వేసి ఈ మత్తుమందుల వ్యాపారంలోభాగస్వాములైన వారిని కాల్చిచంపింది. అమెరికా లాంటిదేశాలు మత్తుమందుల నియంత్రణ,నిరోధం విషయంలో యేటావేలాదికోట్లు ఖర్చుపెడుతున్నాయి. ఇలా ఎన్నోదేశాలు రకరకాలవ్యూహాలతో ఈ మత్తుపై యుద్ధాన్ని ప్రకటి స్తుంటే మనదేశంలో ఏదో నామమాత్రపు కేసులతో కాలం వెల్లబుచ్చుతున్నారు. ఫలితంగా అంతకంతకు పెరిగిపోతున్నది. యువత భవిష్యత్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది.

మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.



గురునానక్

శారీరక సామర్థ్యం ద్వారా మనకు బలం రాదు. అణచిపెట్టలేనంతటి ఆత్మబలం ద్వారానే అది లభిస్తుంది.



మహాత్మాగాంధీ

# మృత్యుపాశాలుగా మూఢనమ్మకాలు!

**కొందరు స్వార్థపరులు స్వామిజీల అవతారం ఎత్తి భూతవైద్యమనో, మరో పేరుతోనో మోసం చేయడమేకాక చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. అందరూ స్వామిజీలు అలా చేస్తున్నారని చెప్పడం లేదు. త్రికరణ శుద్ధిగా దైవాన్ని నమ్ముతూ ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసే స్వామిజీలు ఎందరో ఉన్నారు. కానీ ఈ నకిలీ స్వాముల సంఖ్య రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఇది కూడా వ్యాపారంగా మారిపోయింది. దీనికి ఎలాంటి పెట్టుబడి అక్కరలేదు. కావల్సిందల్లా ప్రజలను నమ్మించడం, వారి విశ్వాసం, బలహీనతలే పెట్టుబడులు. ప్రజలనాడీని పట్టుకొని విశ్వాసం కలిగించగలిగితే కనకవర్షం కురిసినట్లే. దీనికి కనీసం అర్హతలు అంటూ ఏమీ లేవు. వయసుతో నిమిత్తం లేదు. రాత్రికిరాత్రే కషాయవస్త్రాలు ధరించి స్వామిజీలుగా, బాబాలుగా భూతవైద్యులుగా అవతారం ఎత్తవచ్చు. అందుకే ఎక్కడపడితే అక్కడ బాబాలు, స్వామీజీలు వెలుస్తున్నారు.**

దామెర్ల సాయిబాబ

అన్ని తెలిసిన వారు అమావాస్యరోజు చనిపోతే ఏమీ తెలియనివారు ఏకాదశిరోజు చనిపోయినట్లుగా ఉంది. ఒకపక్క సాంకేతిక పరిజ్ఞానంతో అంచనాలకు అందని అభివృద్ధితో పరుగులిడుతుంటే, మరొకపక్క సైన్స్, విజ్ఞానం రోజురోజుకు పురోభివృద్ధివైపు అడుగులిడుతుంటే ఇంకొకపక్క మూఢనమ్మకాలు సమాజాన్ని అతలాకుతలం చేస్తుండడం అత్యంత దురదృష్టకరం. అందులోనూ ఏమీ తెలియని అమాయకులు ఈ మూఢనమ్మకాలలో మునిగిపోతున్నారంటే కొంత అర్థం చేసుకోవచ్చు. కానీ అంతోఇంతో చదువుకున్న వారు లోకజ్ఞానం ఉన్నవారు నగరాలకు, పట్టణాలకు చేరువలో నివాసాలు ఉంటున్నవారు సైతం ఈ మూఢనమ్మకాలతో బజారుపాలవుతున్నారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు,వందల్లో కాదు దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు ఈ మూఢనమ్మకాలకు బలైపోతున్నాయి. ఎన్నో ఏళ్లుగా కూడబెట్టుకున్న బంగారం, డబ్బులే కాదు చివరకు ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. ఎంతో మంది తమ కుటుంబ సభ్యులను తమ కళ్లముందే వైద్యం పేరుతో భూతవైద్యుడు మంత్రాల ప్రయోగాలతో పెట్టే చిత్రహింసలను చూస్తూ మనసు చంపుకొని ఏదో ఆశతో ఎదురుచూసి చివరకు తమ కళ్లముందే ప్రాణాలు వదిలిన తర్వాత కానీ అసలు విషయం వారికి బోధపడడం లేదు. కానీ అప్పటికే జరగాల్సింది జరిగిపోతున్నది. గతంలో నెల్లూరు జిల్లాలో ఒక భూతవైద్యుడు చేసిన ఘాతుకానికి చేతికి అందివచ్చిన ఇరవైఐదేళ్ల కన్నబిడ్డను కాటికి పంపారు. ఆ యువకుడు మానసికంగా కొన్ని ఇబ్బందులకు గురౌతుండటంతో దెయ్యం పట్టిందని ప్రచారం జరిగింది. దానికి ఎవరు సలహా ఇచ్చారోఏమోకానీ సమీపంలో ఉన్న భూతవైద్యుడి దగ్గరకు తీసుకువెళ్లారు. దెయ్యం పట్టిన మాట వాస్తమేనని, దాన్ని వదిలిస్తానని తల్లిదండ్రులను నమ్మించాడు. ఆయన సూచన మేరకు ఇంట్లో పసుపు, కుంకుమ అన్ని చల్లి చుట్టుపక్కల వారిని పిలిచి అందరూ చూస్తుండగా ఆ యువకుని నోట్లో గుడ్డలు కుక్కి సైకిల్ చైన్‌తో గట్టిగా బిగించారు. పెనుగులాడుతున్న ఆ యువకుడిని కదలకుండా పట్టుకున్నారు. ఇరుగుపొరుగు యువకులను పిలిచి ఆ యువకుని శరీరంపై ఎక్కమని లేకపోతే దెయ్యం ఆయన శరీరం నుంచి బయటపడి గ్రామంపై పడుతుందని బలవంతం పెట్టారు. ఎంత బతిమిలాడినా ఆ యువకుడిని వదలలేదు. ఈ తతంగంతో ఆ యువకునిలో చలనం లేకుండాపోయింది. దెయ్యం వెళ్లిపోయిందంటూ ఆనందోత్సాహం వ్యక్తం చేశారు. ఈ అరుపులు విని గ్రామస్థులు వచ్చి ఆ యువకుడు చనిపోయాడని చెప్తే కానీవారికి తెలియలేదు. ఇరవైఐదేళ్లపాటు పెంచి పెద్ద చేసి చేతికి అందాల్సిన సమయంలో చేతులారా కళ్లముందే చంపుకున్న వాస్తవాన్ని ఇప్పటికీ వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇలా ఎన్నో జరుగుతున్నాయి. ఇక ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామంటూ కొందరు బాబాలనండి, స్వామిజీలుఅనండి రకరకాల ప్రశ్నలకు జవాబులు అందిస్తుంటారు. ఇవికూడా ఎందరి ప్రాణాలకో ముప్పు తెస్తున్నాయి. మొన్న నెల్లూరు జిల్లాలోనే ఒకరి ఇంట్లో సెల్‌ఫోన్ పోయింది. ఆ సెల్‌ఫోన్ ఎవరు దొంగతనం చేశారన్న ప్రశ్నకు సమీపంలో ఉన్న మైనర్ గిరిజన బాలిక చేసిందని సమాధానం వచ్చింది. దాంతో ఆ బాలికను అత్యంత కిరాతకంగా కొట్టడమేకాక ముఖంమీద వీపులపై వాతలుపెట్టి చిత్రహింసలకు గురిచేశారు. ఆర్తనాదాలు విని ఇరుగుపొరుగు వారు పోలీసులకు

## ఒక్క మాట

సమాచారం అందించారు.పోలీసులు హుటాహుటిన సమీప ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కొవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చావుబతుకుల మధ్యఉన్న ఆ బాలికను మెరుగైన వైద్యం కోసం నెల్లూరు అపోలో ఆస్పత్రికి తరలించి చికిత్స అందించే ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఆమె స్వయంగా ఆస్పత్రికి వెళ్లి బాలికను పరామర్శించి చికిత్స పూర్తి అయిన తర్వాత విపిఆర్ ఫౌండేషన్ ద్వారా పాఠశాలలో చేర్పించి బాగోగులన్నీ చూస్తామని హామీ ఇచ్చారు. ఆ మధ్య తిరుపతిలో ఒక ప్రొఫెసర్ తన కుమార్తెలను దేవుడు పిలుస్తున్నాడని బలవంతంగా బలి పీఠంపై ఎక్కించారు. ఇప్పటికీ వారు తిరిగి వస్తారని ఆయన నమ్ముతున్నాడు. రాయలసీమలోని ఒక జిల్లాలో నరబలులు ఇచ్చిన సంఘటనలు కూడా వెలుగు చూస్తున్నాయి. తమ వ్యతిరేకులను మానసికంగా, శారీరకంగా ఇబ్బం ది పెట్టేందుకు కొందరు చేతబడి, బాణామతి, చిల్లంగి వంటి అనేక పేర్లతో క్షుద్రపూజలు చేయిస్తున్నారు. గ్రామాల్లో విష జ్వరాలు వ్యాపించినప్పుడు కూడా ఇలాంటి క్షుద్రపూజలు, జంతుబలులు, చివరకు నరబలులు కూడా ఇస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. కొన్నిసార్లు కొందరు చేత బడులు చేయడం వల్లనే తమ కుటుంబాలకు, గ్రామాలకు నష్టం జరుగుతుం దనే అపోహతో దాడులు చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇలాంటి ఆరోపణల్లో జగిత్యాల్లోని ఒక కుటుంబమే బలైపోయింది. కొందరు బంగారం భూమి లో ఉందంటూ క్షుద్రపూజలు చేసి నరబలులు ఇస్తే నిధులు దక్కించుకోవచ్చన్న భ్రమతో అన్నెం పున్నెం ఎరుగని చిన్న పిల్లలను బలి ఇచ్చిన సంఘటనలు కూడా అక్కడక్కడ జరు గుతున్నాయి. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఈ మూఢనమ్మకాలు మృత్యు పాశాలు అవుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని బద్రాస్‌లో జరిగిన అత్యం త మానవీయ ఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ముక్కుపచ్చలారని బాలిక శరీర అవయవాలను ఆహారంగా భుజిస్తే సంతాన యోగం కలుగు తుందన్న ఒకే ఒక నమ్మకం ఓ ఏడేళ్ల బాలికపై సామూహిక అత్యాచారం, ఆపై పాశవికంగా హత్యచేసి, ఆమె శరీరంలోని గుండె,కాలేయం తదితర ముఖ్యమైన అవయవాలను వెలికితీసి వండు కొని భోంచేసిన సంఘటన చోటు చేసుకున్నది. పోలీసులకు సమాచారం అందడంతో డొంకలాగడంతో మొత్తంకథఅంతా బయటకు వచ్చింది. నిందితులను అరెస్టుచేశారు. ఇక మహారాష్ట్ర విదర్భ ప్రాంతంలో పదకొండు మంది చిన్నారులను బలిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందనే భూతవైద్యుడి సలహా మేరకు ఆ జంట అత్యంత కిరాతకంగా మారి అభంశుభం తెలియని ఐదుగురు పసికందులను పొట్టన పెట్టుకున్నారు. ఆ తర్వాత పోలీసు దృష్టికి వెళ్లడం,వారికి సంకెళ్లువేయడంలో అది అక్కడికే ఆగిపోయింది. దేశవ్యాప్తంగా వెలుగు చూడని, పోలీసుల దృష్టికి వెళ్లని కేసులు ఎన్నోఉన్నాయి. జరగాల్సిన నష్టం జరిగింది. పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబులు చెప్పలేక,న్యాయస్థానాల చుట్టూ తిరగలేక, కొత్త ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్న భయంతో పోలీసు స్టేషన్ మెట్లెక్కడానికి భయపడుతున్నారు. కొందరు స్వార్థపరులు స్వామిజీల అవతారం ఎత్తి భూతవైద్యమనో, మరో పేరుతోనో మోసం చేయడమేకాక చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు.అందరూ స్వామిజీలు అలా చేస్తున్నారని చెప్పడం లేదు. త్రికరణ శుద్ధిగా దైవాన్ని నమ్ముతూ ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసే స్వామిజీలు ఎందరో ఉన్నారు. కానీ ఈ నకిలీ స్వాముల సంఖ్య రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఇది కూడా వ్యాపారంగా మారిపోయింది. దీనికి ఎలాంటి పెట్టుబడి అక్కరలేదు. కావాల్సిందల్లా ప్రజలను నమ్మించడం, వారివిశ్వాసం, బలహీనతలే పెట్టుబడులు. ప్రజల నాడీని పట్టుకొని విశ్వాసం కలిగించగలిగితే కనకవర్షం కురిసినట్లే.దీనికి కనీసం అర్హతలు అంటూ ఏమీలేవు. వయసుతో నిమిత్తం లేదు. రాత్రికిరాత్రే కాషాయ వస్త్రాలు ధరించి స్వామిజీలుగా,బాబాలుగాభూత వైద్యులుగా అవతారం ఎత్తవచ్చు. అందుకే ఎక్కడపడితే అక్కడ బాబాలు, స్వామీజీలు వెలుస్తున్నారు. అలాంటివారు వికృత చేష్టలు అమాయకుల ప్రాణాలమీదకు తెస్తున్నాయి. ఇలాంటి నకిలీస్వాములు చేసే కార్యక్రమాలుముందు గానే పసిగట్టి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. అవసరమైతే పటిష్టమైన చట్టాన్నికూడా తీసుకురావాల్సిన అవసరంఉంది.బాధ్యతంతా ప్రభుత్వం మీదనే పెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, ప్రజాసంఘాలు, వీటిని నిరోధించే యజ్ఞంలో పాలుపంచుకోవాలి. •

# ఇంతకు ఐక్యరాజ్య సమితి ఏం చేస్తున్నట్లు?

కనుమ ఎల్లారెడ్డి

శాంతికి కృషి చేయాల్సిన ఐక్యరాజ్య సమితి దేశాలు ఈ విధంగా పెట్రేగిపోతుంటే ఏమి చేస్తుందో అర్థం కావడం లేదు. పశ్చిమ ఆసియాలో ఇప్పుడు పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తతతో ఉన్నాయి. అమెరికా ప్రవేశించటంతో యుద్ధం వేడెక్కింది. ఇరాన్ ఏమాత్రం వెనుకంజ వేయడం లేదు. పైగా అమెరికాను బెదిరించే ధోరణి కనిపిస్తూ ఉంది. ఇరాన్ సుప్రీం నాయకుడు అయతుల్లా అలీ ఖమేని ఘాటుగా అమెరికాను హెచ్చరించడం తెలిసిందే. ఇరాన్ ప్రజల కోసం మేము వెరవం అని చెప్పడం చూస్తే మాతృ భూమి పట్ల అతనికి గల నిబద్దత ఇరాన్‌కు ధైర్యాన్ని ఇచ్చే విధంగా ఉంది. మరోవైపు రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో ఉక్రెయిన్ అస్తవ్యస్తం అవుతోంది. ఇజ్రాయెల్‌ను దెబ్బ తీయాలన్న అక్కడ రష్యా భాష మాట్లాడే వాళ్లు మిక్కుటం అని పుతిన్ చెప్పడం, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరా ఘచిని నివ్వెర పరచింది. అతను రష్యా నేత పుతిన్‌తో భేటీ కావడం, ఇరాన్,ఇజ్రాయెల్ యుద్ధం జరగడం, అమెరికా దాడులు చేయడం పుతిన్‌కు చెప్పడంతో, పుతిన్ స్పందించి మేము ఇరాన్ వెంటే అని సంకేతాలు ఇచ్చారు. ఇంత జరుగుతున్నా నాయకులు ఒకరిని ఒకరు కలుస్తున్నా, దేశాలు కలవరపడుతున్నా శాంతిని కాంక్షించే ఐక్యరాజ్య సమితి ఏమి పట్టనట్లుగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఇజ్రాయెల్ పై ఇరాన్ ప్రతీకారదాడులు చేయడం ప్రారంభించింది. ఒకప్రక్క ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా దాడి, మరోవైపు ఇజ్రాయెల్ దాడితో ఇరాన్ రాజధాని టెహరాన్‌లో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. ఈ విధంగా దాడులు, ప్రతిదాడులతో ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికాలు ఉన్నాయి. ఇంత నష్టం జరుగుతున్న ఐక్యరాజ్య సమితి ఎందుకు మిన్న కుందో, అది ఏర్పడింది శాంతి కోసమే. దేశాలను, నాయకులను కట్టడి చేయకపోతే దాని లక్ష్యం నెరవేరదు. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రధాని మోదీయే ఇది యుద్ధాల యుగంకాదు అని అంటున్నారు.మిగతా యే దేశం,యే నాయకుడు కూడా ఇటువంటి శాంతిమాటలు అనడం లేదు. యుద్ధంకే ప్రాముఖ్యత ఇస్తున్నాయి. వాటికి శాంతి అనే మాటలు వినిపించడం లేదు. ఈదిశలోట్రంప్‌కు నోబుల్ బహుమతి ఇవ్వాలని పాక్‌చెప్పడం విడ్డురం.నోబుల్ బహుమతి అంటే శాంతికి కృషి చేయడం, అటువంటి కృషి




ట్రంప్ యే కోశానా చేయడం లేదు. పాలస్తీనా, లెబనాన్, సిరియా, ఇరాన్‌లపై ఇజ్రాయెల్ దాడులు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మద్దతు ఇవ్వడం శాంతికి కాక అశాంతిని ప్రోది చేసినట్లు అవుతుంది. పాక్ వెంటనే ట్రంప్‌కునోబుల్ బహుమతి ఇవ్వడం అనే మాట వదులుకోవాలి. ఇదే విషయాన్ని ఐక్యరాజ్య సమితి కూడా చెప్పాలి. దేశాలు శాంతిగా ఉండాలంటే ఆయా దేశాల మధ్య ఏవైనా సమస్యలుంటే చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలి.అందుకు సమితికృషి చేయాలి. నాయకులు సంయమనం పాటించాలి. ఇప్పుడున్న దేశ నాయకులు,ఒక్క భారత్ తప్పా అందరూ యుద్ధాన్ని కాంక్షిస్తూ ఉన్నారు. అందుకేనేమో పహెల్గాం దాడితో భారత్ పాక్‌ను తీవ్రంగా దెబ్బతీస్తే పాక్ ప్రాధేయపడటంతో భారత్ కరుణించి పాక్‌పై దాడులుఆపింది. లేకుంటే పాక్ తీవ్రనష్టం చవి చూడవలసి వచ్చేది. ఇంత జరిగినా కూడా బిలవల్ భుత్తో వైఖరిలో మార్పు రాలేదు. సింధు జలాలు ఆపితే రక్తం పారుతుంది అనే మాటలు మేకపోతు గాంభీర్యాన్ని సూచిస్తున్నాయి. ఇరాన్ సుప్రీం కమాండర్ కూడా బీరాలు పోతున్నట్లుగా అతని మాటలు ఉంటున్నాయి. అమెరికాకు శిక్ష విధిస్తాం, యుద్ధాన్ని మేముముగిస్తాం అనే మాటలు వాళ్ల ధోరణి తెలియపరుస్తోంది. నాయకులు కాని, దేశాలు కాని ఆచితూచి నడచుకోవాలి. యే దేశభద్రతదానికి ఉంటుంది.అయితే యుద్ధంలో అమెరికా దిగటం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. అది ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య ముందు శాంతి కోసం ప్రయత్నం చేసిఉంటే బాగుం డేది. అమెరికా చెప్పుచేతలలో ఉన్న ఐక్యరాజ్య సమితి అమెరికా, ఇజ్రాయెల్‌కు వంత పాడటంతోమౌనంగా ఉంది. ఐక్యరాజ్య సమితి ఎందుకు ఏర్పడిందో, దాని ఆశయం అది పూర్తిగా మరచిపోయినట్లు ఉంది.ఎప్పుడో పాతవిజయాలు విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో ఉన్నాయి. ప్రస్తుతం ఐక్యరాజ్య సమితి పనితీరు ఏమాత్రం సమంజసంగా లేదు.అదిఉండి ఏమి ప్రయోజనం? అంత మంది సిబ్బంది, దానికొక ప్రధాన కార్యదర్శి ఏమిచేస్తున్నారో అంతు బట్టడం లేదు. దేశాలు, నాయకులు హద్దుమీరి ప్రవర్తిస్తే వాటిని కట్టడిచేసేశక్తి ఐక్యరాజ్యసమితికి ఉండాలి. అంటే ఐక్య రాజ్య సమితి బలోపేతం కావాలి. సొంత నిధులుఉండాలి. ఏదేశ పెత్తనం ఐక్యరాజ్య సమితిపై ఉండరాదు. అదిఎప్పుడైతే సొంత నిర్ణయాలు తీసుకుంటుందో అప్పుడు యుద్ధాలే ఉండవు. నాయకులు కూడా చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుంటారు.ఐక్యరాజ్య సమితి కూడా పరిపుష్టం అవుతుంది. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలు ప్రతిదేశం గౌరవించాలి. అప్పుడే విశ్వం శాంతితోఉంటుంది. దేశపౌరులు కూడా ఐక్యరాజ్యసమితిని కొనియాడతారు. •

# ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయండి!

భాస్కర్ యలకంటి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చివరగా 2011లో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ల పోస్టులను భర్తీ చేశారు. వారంతా ప్రస్తుతం ప్రమోషన్లు పొంది ఉన్నత హోదాలో ఉన్నారు. వీరంతా అప్పటి నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగంలోకి వచ్చినవారే కావడం గమనార్హం. అప్పటి నుండి ఇప్పటివరకు ఆ పోస్టులు మళ్లీ భర్తీకి నోచుకోలేదు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లందరూ ఇన్చార్జిలే కావడం గమనార్హం. అట్లే 612 మండలాలలో 90నుంచి 95 శాతం వరకు ఆయా మండలాలలోని సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులుగా ఇన్చార్జిలుగా విధులు నిర్వహిస్తున్నారు. వారంతా ఒకపక్క పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తూ అదనంగా మండల విద్యాశాఖ అధికారులుగా కొనసాగుతున్నారు. వీరే కాకుండా 33 జిల్లాలకుగాను 26 జిల్లాలకు జిల్లా విద్యాశాఖ అధికారులు కూడా ఇన్చార్జిలే ఉండడం వల్ల విద్యాశాఖలో పర్యవేక్షణ పడకేసిందని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. ఒక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయునికి మండల విద్యాధికారిగా ఇన్చార్జ్ బాధ్యతలను ఇవ్వడం వల్ల తన బడికి హెడ్మాస్టర్‌గానే కాకుండా తరగతి బోధకుడిగా, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడిగా, మండల విద్యాధికారిగా, పిఎం శ్రీ నోడల్ అధికారిగా ఇలా బహుళ పాత్రలను పోషించాల్సిన పరిస్థితి రావడంతో సొంత పాఠశాల పర్యవేక్షణ గాల్లో దీపంగా మారిపోయింది. పైపెచ్చు పెరిగిన పని ఒత్తిడి వల్ల బోధన చేయడం సాధ్యం కాకుండా పోతుంది. ఫలితంగా ఉపాధ్యాయుల పనితీరు, బోధన, హాజరు, మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు తదితర అంశాలను పర్యవేక్షించే తీరికే లేకుండా పోతుంది. అలాగే ఒక జిల్లా విద్యాధికారి రెండు, మూడేసి జిల్లాలకు జిల్లా విద్యాధికారిగా కొనసాగుతుండడం పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయలేకపోతున్నామని, అలాగే తన మాత్ర సంస్థలకు కూడా సరియైన న్యాయాన్ని చేకూర్చలేకపోతున్నామని చాలామంది ఇన్చార్జిలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే జిల్లా విద్యాధికారుల కింద ఉన్న డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు కూడా ఇన్చార్జిలే కావడం గమనార్హం. ఇలా పర్యవేక్షణ అధికారులందరూ ఇన్చార్జిలుగా కొనసాగుతుండటం వల్ల వికేంద్రీకరణకు బదులుగా కేంద్రీ



కరణ ఎక్కువగా జరుగుతున్నదని, విద్యా వ్యవస్థకు మేలు కన్నా కీడే ఎక్కువ అని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. గత విద్యాసంవత్సరం సుమారు 11 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కావడంతో పాటు ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్న పదోన్నతులను కూడా చేపట్టడంతో కొంత మేర విద్యాబోధన గాడిలో పడి నట్లయింది. బోధనా నైపుణ్యాల పెంపు కోసం ఎస్సీఈఆర్టీ ఉపాధ్యాయులకు వేసవి సెలవులలోనే వృత్యంతర శిక్షణను సైతం అందించింది. అయితే కేవలం బోధనా నైపుణ్యాలను పెంచడం ద్వారా మాత్రమే సత్ఫలితాలను ఆశించలేమని నిరంతరం పటిష్ట పర్యవేక్షణ కూడా అవసరమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. కానీ ఇన్చార్జి పర్యవేక్షణా ధికారుల ద్వారా అనుకున్న ఫలితాలు రాబట్టలేమని వారు బాహాటంగానే విమర్శిస్తున్నారు. కొత్త నోటిఫికేషన్ ద్వారా ఖాళీగా ఉన్న డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయడం ద్వారా సత్ఫలితాలను సాధించవచ్చునని వారు అభిప్రాయపడుతున్నారు. ఆ భర్తీ ప్రక్రియలో ఇప్పటికే క్షేత్రస్థాయి పరిస్థితులపై అవగాహన ఉండి, బోధన అనుభవం ఉన్న ఉపాధ్యాయులకు కొంత వెయిటేజ్ ఇవ్వడం బాగుంటుందని వారు అభిప్రాయపడుతున్నారు. అలాగే ఖాళీగా ఉన్న మండల విద్యాధికారుల పోస్టులను కూడా భర్తీ చేయడం ద్వారా విద్యావ్యవస్థ పూర్తిస్థాయిలో ప్రక్షాళనకు నోచుకునే అవకాశం ఉందని పలువురు విమర్శకులు సైతం అభిప్రాయపడుతున్నారు. ఖాళీగా ఉన్న డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయడం ద్వారా పూర్తిస్థాయిలో పర్యవేక్షణపై దృష్టి కేంద్రీకరించడానికి అవకాశం ఏర్పడుతుంది. మండల స్థాయిలో ఎంఈఓ పాత్ర పోషిస్తున్న సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల స్థానంలో రెగ్యులర్ ఎంఈఓల నియామకం ద్వారా మరింత పర్యవేక్షణను పెంచవచ్చునని, తద్వారా ఇప్పుడున్న ఇన్చార్జిల మీద పని భారం తగ్గుతుందని మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్రభుత్వం కూడా చొరవ తీసుకుని విద్యాశాఖకు బడ్జెట్‌లో ఎక్కువ నిధులను కేటాయింపు చేయడం ద్వారా మౌలిక వసతులను కూడా కల్పించడానికి అవకాశం ఏర్పడుతుంది. కొఠారి కమిషన్ సిఫార్సుల మేరకు 30 శాతం బడ్జెట్లో కేటాయింపులు చేయాలి. కనీసం 20 శాతం అయినా కేటాయింపులు చేయడం ద్వారా విద్యా కమిషన్ సూచనలకు సార్థకత లభిస్తుంది. ఇటు నిధుల కేటాయింపు ద్వారా విద్యా వ్యవస్థ పరిపుష్టికి దారి తీయగా అటు ఖాళీల భర్తీ ద్వారా పర్యవేక్షణ అధికారుల నియామకం వల్ల పర్యవేక్షణ పటిష్టంగా నిర్వహించబడుతుంది. తద్వారా విద్యా వ్యవస్థ తప్పక గాడిన పడుతుందని ఆశించవచ్చు. •

# ప్రజావాక్కు



### హింసను ప్రేరేపించే భాష వద్దు

సినిమా భాష కొన్ని సందర్భాలలో సన్నివేశాన్ని బట్టి అసభ్యంగా ఉండవచ్చు. దాన్ని ప్రామాణికంగా తీసుకుని రాజకీయ నాయకులు, ఇతరులు ప్రజా వేదికల మీద మాట్లాడితే అది విమర్శలకు దారి తీస్తుంది. గత ఆంధ్ర రాష్ట్రాధినేత రప్పారప్పా ఏదో జాతరలోలాగ తలలు తెగ్గోడతాం అంటూచేసిన వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేవిగా ఉన్నాయే తప్ప మరల పదవిలోకి రావడానికి పునాదిలా మాత్రంలేవు. వేలకోట్ల రూపాయల అవినీతి, అనేక కోర్టు కేసులు సదరు పూర్వ ప్రజానాయకుని మీద ఉన్నా, ఆ కేసులు వేలసార్లు వాయిదాల మీద వాయిదాలు పడుతున్నా ఆ నాయకుడు ధైర్యంగా, నోటికొచ్చినట్లు మాధ్యమాల్లో మాట్లాడుతున్నా, ఏళ్లు గడుస్తున్నా కోర్టులు తీర్పు ఇవ్వడం లేదంటే ఆవ్యక్తికి ఏదో ఒక అతీతమైన శక్తి తెర వెనుక నుంచి కాపాడుతోందనే నిశ్చితాభిప్రాయం ప్రజలలో కలుగుతోంది. ఆ కారణంగా ప్రస్తుత ప్రభుత్వం ఆవ్యక్తి మీద ఏ చర్య తీసుకోలేకపోతోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ప్రభుత్వ బడులను మెరుగుపర్చాలి

గవర్నమెంట్ పాఠశాలలో సరైనసౌకర్యాలు కల్పిస్తూ పిల్లలు ఆహ్లాదకరమైనవాతావరణంలో చదువుకునే విధంగా మౌలిక వసతులు కల్పించిపేద,మధ్యతరగతి, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలు అందించాలి. పెరిగిన శాస్త్రసాంకేతికత అనుగుణంగా నూతన విద్యావిధానంతో పాటు కంప్యూటర్ విద్యకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి.ఎందుకంటే కార్పొరేట్ దీటుగా ప్రభుత్వబడులలో కూడా విద్యను అందించినప్పుడే సంపూర్ణ అక్షరాస్యత వస్తుంది.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### అంధకారంలోకి ప్రజాస్వామ్యం

భారతదేశంలో ప్రజాస్వామ్యం అంధకారంలోకి వెళుతుంది. ప్రజలపై రాజకీయ శక్తుల అఘాయిత్యాలు అధికమై ప్రజలు స్వేచ్ఛగా స్వతంత్రంగా నివసించలేక తీవ్ర వేదనలకు గుర వుతున్నారు. సామాన్యులపై రాజకీయశక్తుల ఆగడాలు అధికమై ప్రజాస్వామ్య రాజ్యంలో శాంతియుతంగా బతికే అవకాశం లేకుండాపోతుంది. దేశంలోని ప్రజలు శాంతియుతంగా, మతసామరస్యాలు లేకుండా స్వేచ్ఛగా బతికినాడే ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకోవచ్చు.

- డి. చాంద్ బాషా,కర్నూలు

### సామాన్య ప్రజలపై భారం తగ్గించాలి

జూలై 1, 2025 నుండి రైల్వే టికెట్ ధరలు పెంచనున్నట్టు రైల్వేశాఖ ప్రకటించినది. ప్రస్తుతం పెట్రోలు, డీజిల్, నిత్యావసర వస్తువులధరలు పెరిగిన దృష్ట్యా, రైల్వే టికెట్ ధరల పెంపు సామాన్య ప్రజలకు ఆర్థిక భారం కలిగించే అవకాశం ఉంది. రైల్వేలు ఆదాయాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ, సాధారణ ప్రయాణికులపై భారం తగ్గించే విధంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకించి జనరల్ టికెట్ల ధరలు గణనీయంగా పెరగకూడదు. తక్కువ ఆదాయ గల వర్గాలకు, వృద్ధులకు,విద్యార్థులకు, దివ్యాంగులకు కొనసాగుతున్న రాయితీలు యథావిధిగా ఉండాలి.పెరిగే ధరలకు తగ్గట్లుగా రైల్వే ప్రయాణదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉంది. రైల్వే స్టేషన్లలో శుభ్రత, కూర్చొనే స్థలాలు, తాగునీటి వసతి, లైటింగ్, సమాచార బోర్డులు వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### విద్యావ్యవస్థల పట్ల చిన్నచూపు

యువతకు ఉద్యోగ, ఉపాధులు కల్పన చేయలేకపోతున్న ప్రభుత్వాలు తమ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు విద్యావ్యవస్థ పట్ల చిన్నచూపు చూస్తున్నాయి. విశ్వవిద్యాలయాల్లో సైతం మౌలిక సదుపాయాలు కల్పించడంలోను, కొరతపడ్డ ఆచార్యులు నియామకాల్లోను పూర్తిగా నిర్లక్ష్య వైఖరినే ప్రదర్శిస్తున్నాయి. చాలా చింతించవలసిన విషయం ఇది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ప్రేమను కొత్తగా ఒక కోర్సుగా ప్రవేశపెట్టి యువతతో, వారి బలహీనతలతో ఆడుకోనారంభించాయి. ఏది మంచో, ఏది చెడో గ్రహించజాలని అమాయకమైన యువత ముందు కల్పనలు సృష్టించి వారిన ఊహాప్రపంచంలో విహారింపచేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### ఆధిపత్యధోరణి పనికిరాదు

ఉక్రెయిన్ యుద్ధం కావొచ్చు ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధం కావొచ్చు. బలమైన ఆర్థిక వ్యవస్థలు అని చెప్పుకున్న దేశాలు తోక ముడిచాయి ఎందుకని ఉక్రెయిన్‌తో వారికి నిత్యావసరాల అవసరం ఉంది.ఈయుద్ధాలు ఇలాగే కొనసాగితేఆర్థిక మాంద్యాలు, ధరల పెరుగుదలలు, సరఫరా వ్యవస్థలు దెబ్బతినడం అన్నింటికీ మించి మానవ హననం జరుగుతుంది. నేడు చిన్న దేశాలు పెద్ద దేశాలకు భయపడడంలేదు. ఇక ఎంత మాత్రం ఆధిపత్య ధోరణి పనికి రాదు.


-భారత అవినాష్, జనగామ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)



ఇన్నోవేషన్ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అమరావతి వార్త

## శాంతి భద్రతలు ఉంటేనే

# పెట్టుబడులు,అభివృద్ధి

- -ఏఐ సాయంతో జీరో క్రైమ్ రేట్
- -వివేకా హంతకులను పట్టించింది టెక్నాలజీనే
- -ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్
- -ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**గుంటూరు విద్య,జూన్ 26,ప్రభాతవార్త :** టెక్నాలజీ సాయంతో ఆంధ్రప్రదేశ్‌ని నేరరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలీసులకు పిలుపునిచ్చారు.టెక్నాలజీతో దరాృప్తు ఎలా చేయాలో వివేకా హత్య కేసే ఉదాహరణ అని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు.ఏఐ ఫర్ ఏపి పోలీస్ హ్యాకథాన్-2025 కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.నేరాల




కట్టడికి..వేగవంతమైన దర్యాప్తుకు పోలీసు విభాగం టెక్నాలజీని వినియోగించుకునే అంశంపై హ్యాకథాన్ నిర్వహించింది.ఏపి పోలీస్ విభాగం,అమెరికాకు చెందిన 4సైట్ ఏఐ సంస్థలు ఈ హ్యాకథాన్ నిర్వహించాయి.ఈ హ్యాకథాన్‌లో 160కి పైగా టీములు పాల్గొన్నాయి.ఈ టీములతో సీఎం చంద్రబాబు కొద్దిసేపు ముచ్చటించారు.పోలీస్ విభాగంలో టెక్నాలజీని వినియోగించడం ద్వారా ఎలాంటి సేవలు అందించవచ్చు...పనితీరును ఏ విధంగా మెరుగుపరచుకోవచ్చనే అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు.



**వివేకా హత్యకేసు...గూగుల్ టేకౌవుట్**

హ్యాకథాన్ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులో ప్రసంగించారు. రాష్ట్రప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉంది.శాంతిభద్రతలు కంట్రోల్లో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది.అందుకే ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడుకూడా శాంతి భద్రతలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చానని స్పష్టంచేశారు.దీనికి పోలీసు శాఖ సమర్థవంతంగా పనిచేయాలి,గతంలో మాదిరి కాకుండా పోలీసులు పనితీరు మారాలి.సహజంగా పోలీసులు పాత పద్దతులను అవలంభిస్తారు.కానీ ఏపి పోలీసులు టెక్నాలజీ అవసరాన్ని గుర్తించి ఈ రకమైన హ్యాకథాన్ ఏర్పాటు చేయడం సంతోషం.పోలీసులు తమ దర్యాప్తులో టెక్నాలజీని విరివిగా వినియోగించాలి.వివేకా హత్య కేసులో నాపై ఆరోపణలు చేశారు.నారా సుర రక్త చరిత్ర అంటూ విమర్శించారు.కానీ సిబిఐ తన దర్యాప్తులో గూగుల్ టేకవుట్ వంటి సాంకేతిక విధానాలను వినియోగించడం ద్వారా వాస్తవాలు వెలుగులోనికి వచ్చాయి.ఇప్పటికీ వాళ్ళు మారలేదు.మాజీ సీఎం అయ్యుండి తెనాలిలో రౌడీషీటర్లకు సంఘీభావం తెలిపారు.ఇటీవల పల్నాడు జిల్లాలో పర్యటనలో ఏం జరిగిందో అందరూ చూశారు.తప్పులుచేసి బుకాయిస్తున్నారు.ఇలాంటి బుకాయింపులను తిప్పికొట్టాలంటే టెక్నాలజీని ఉపయోగించక తప్పదు అని సీఎం స్పష్టంచేశారు.

**ప్రభుత్వమే పోలీసులు కాదు...యువత కూడా టెక్నాలజీ బాటపట్టాలి :** ప్రభుత్వంలోటెక్నాలజీ వినియోగిసు ్తన్నామని పోలీసు విభాగం కూడా సాంకేతికత అందిపుచ్చుకుంటుందని దానికి ఈ హ్యాక్‌థాన్ నిర్వహణే నిదర్శనమన్నారు.వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం.టెక్నాలజీ ద్వారా సేవలు అందించమే కాదు.పాలనలో జవాబుదారీతనం పెరుగుతుంది.డ్రోన్లను,సీసీ టివి కెమెరాలు అన్ని చోట్లా పెడుతున్నాం.రౌడీలు గొడవ చేస్తే... ఆధారాలతో వారి చొక్కా పట్టుకునే పరిస్థితి తెస్తాం.ఇష్టానుసారంగా గంజాయి అమ్ముతాం,సేవిస్తాం,పండిస్తాం అంటే కుదరదు...తాట తీస్తాం.ఆడబిడ్డలను గొడవ చేస్తాం...అత్యాచారాలను చేస్తా మంటే కుదరదు.ఏఐ లేనప్పుడు కంట్రోల్ చేశాం.ఇప్పుడు టెక్నాలజీ అందుబాటులోనికి వచ్చింది.ఆధారాలు చాలా సులువుగా లభిస్తాయి.తప్పుచేస్తే...ప్రభుత్వం ఏం చేయాలో అది చేసి చూపిస్తాం..యువత టెక్నాలజీతో లబ్ధి పొందాలి,గతంలో ఐటిని ప్రమోట్ చేశాం.ఇప్పుడు క్యాంటం వ్యాలీ ద్వారా తెలుగు సత్తాను చాటబోతున్నాం.అమెరికాలో సిలికాన్ వ్యాలీ,ఇక్కడ క్వాంటం వ్యాలీ,వర్క్ లోకల్లీ,థింక్ గో ్లబల్లీ..యాక్ట్‌గ్లోబల్లీ అనే విధంగా ప్రస్తుతం ప్రపంచం రూపాంతరం చెందుతుందని ముఖ్యమంత్రి వివరించారు.కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,హోంమంత్రి అనిత,డిజిపి హరీష్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

## పశ్చిమలో అభివృద్ధి పనులు వేగవంతం : ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు క్రైమ్,జూన్ 26,ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేశామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్ సంపత్‌నగర్ ఎక్స్‌టెన్షన్ కొబ్బరితోట చిన్నపాటి వర్షానికి మునిగిపోతాయని, గడిచిన 5ఏళ్ళలో ఇక్కడ ఎటువంటి చర్యలు తీసుకోలేదని తాము అధికారంలో వచ్చిన తర్వాత 22వ డివిజన్‌లో లక్షలాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని,ఈ రోజు మాచర్ల బజార్,శ్రీనివాసరావుపేట రిజర్వాయరు



మెయిన్‌రోడ్డులో 99.85లక్షలతో సీసీ రోడ్లు,సీసీ డ్రైన్లకు,22వ డివిజన్‌లోని శ్రీనివాసరావు పేట మాచర ్లబజార్‌లో 22.50లక్షలతో సీసీ డ్రైన్లు,కల్వర్టు నిర్మించేందుకు మరియు శ్రీనివాసరావు పేట రిజర్వాయర్ ప్రాంగణంలో 17లక్షలతో ప్రహరీగోడ మరియు టాయిలెట్స్ నిర్మించేందుకు మొత్తం రూ.1.39కోట్ల అంచనాలతో నిర్మించ తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి,మేయర్ కోవెలమూడి రవీంద్రలు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎప్పటినుంచో అభివృద్ధికి నోచుకోని డివిజన్ల మీద దృష్టి ్టపెట్టి అభివృద్ధి పనులు చేస్తున్నామని సాక్షాత్తు గత మాజీ మేయర్ ఇక్కడ 20 డివిజన్‌కు కార్పొరేటర్‌గా వ్యవహరిస్తు, పేదవారు ఎక్కువగా నివసించే కొబ్బరితోట ప్రాంతంలో కనీసం రోడ్లు,డ్రైన్లు కూడావేయని అసమర్థుడు అని ఎమ్మెల్యే మాధవి మండిపడ్డారు. అదేవిధంగా శ్రీనివాసరావుపేట ప్రాంతాలు ప్రాంతంలో 17లక్షలతో ప్రహరీగోడ మరియు టాయిలెట్స్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టామని,మిగిలిన ప్రాంతాల్లో పనులు వేగవంతం చేసి పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

**-వృద్ధులు,విభిన్న ప్రతిభావంతులకు 4రోజులు ముందుగా రేషన్ బియ్యం**

జూలై నెలకు సంబంధించిన 65సంవత్సరాల పైబడిన వృద్ధులు మరియు దివ్యాంగులకు రేషన్ డోర్ డెలివరీ జూన్ 26నుంచి ప్రారంభ ్మైందని,వృద్ధులు మరియు దివ్యాంగులకు ఇంటివద్దకే రేషన్ అందించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం జూన్ నెలలో ప్రత్యేక చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే మాధవి స్పష్టం చేశారు.కార్యక్రమంలో షేక్ నాగూర్‌వలి,తన్నీరు కృష్ణ,రబ్బానీ,షేక్ షరీవుద్దీన్,అప్పిశెట్టి రంగ,షేక్ రఫీ, చింతకాయల రామారావు, చింత కాలయ సాయి,కొర్రపాటి నాగేశ్వరరావు, ఆళ్ళ హరి,బీడింగ్‌సుభాని,రామిశెట్టి వెంకటేశ్వర్లు, చాంద్, ఇమ్రాన్,టెనెట్ హౌస్ బాబు,ఈగ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటిక వద్ద జంగిల్ క్లియరెన్స్

**తిరువూరు, జూన్ 27, ప్రభాతవార్త :** తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 17వార్డు హిందూ శ్మశానవాటిక వద్ద జంగిల క్లియరెన్స్ పనులు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ అబ్దుల్



హుస్సేన్ మరియు టిడిపి పార్టీ నాయకులు కొలికపోగు చంటి గురజాల రాజేష్ పాల్గొనడం జరిగింది..

## చిన్నారుల, బాలింతలు గర్బిణీలకు పౌష్టికాహారం సక్రమంగా అందాలి : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు తూర్పు, జూన్ 27 (ప్రభాతవార్త) :** అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం స్థానిక పత్తూరువారితోట 3వ లైను గవర్నమెంట్ ఉర్దూ అంగన్‌వాడీ స్కూల్‌లో ఇండక్షన్ స్టవల్ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే అంగన్‌వాడీలను సీఎం చంద్రబాబునాయుడు పటిష్టంగా మారాస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 11400అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇండక్షన్ స్టవ్‌లను పంపిణీ చేస్తున్నట్లు తెఇలపారు. తూర్పు నియోజకవర్గంలో రూ.16.70లక్షల ఖర్చుతో ఇండక్షన్ స్టవ్‌లు అందించామని వెల్లడించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణీలకు బాలామృతం, అమృతహస్తం, గోరుముద్ద, బాల సంజీవని, పాలు, గుడ్లు వంటి పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అప్ గ్రేడ్ చేయనున్నట్లు స్పష్టం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణీలు, బాలింతల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు ఆరోగ్య సిబ్బందికి సమాచారం అందిస్తూ వారికి అందాల్సిన పౌష్టికాహారాన్ని క్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. ప్రభుత్వ పరంగా సరుకులు సక్రమంగా



అందుతున్నాయా? లేదా అని అంగన్‌వాడీ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. దీనిపై అంగన్‌వాడీ కార్యకర్తలు అన్ని సౌకర్యాలు బాగున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, కార్పోరేటర్ ఎల్లావుల అశోక్, పోతురాజు, సమత, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, క్లస్టర్ ఇంచార్జి కొనకల సత్యం, డివిజన్ అధ్యక్షులు కుద్దూస్, చిలకా వెంకట్, కోట పిచ్చిరెడ్డి, ఫారుక్, వంగర ఏడుకొండలు, పద్మావతి, విజయ్, భాషి పాల్గొన్నారు.

## హత్య కేసులో ముద్దాయిలకు జీవితఖైదు

**విజయవాడ క్రైం,జూన్ 27,ప్రభాతవార్త:** సైనేడ్ ఉపయోగించి హత్య చేసినట్లుగా సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కేసులో నేరం రుజువుకావడంతో నిందితులైన ఏలూరుకు చెందిన వెల్లంకి సింహాద్రి, విజయవాడకు చెందిన షేక్ అమీనుల్లా బాబులకు ఒక్కొక్కరికి జీవితఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ.25వేల చొప్పున జరిమానాను విధిస్తూ 7వ అదనపు జిల్లా,సెషన్స్ న్యాయమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 2019 సంత్సరంలో ఏలూరులో నాటి నాగరాజు మృతిపై అనుమానాస్పద మృతి క్రింద కేసు నమోదు చేశారు. దీనిపై అప్పటి ఏలూరు డిఎస్పీ దిలీప్ కిరణ్,ఏలూరు రూరల్ సిఐ అనుసూరి శ్రీనివాసరావు,వారి సిబ్బంది దర్యాప్తు నిర్వహించారు. ఆ దర్యాప్తులో అధికారులు అనుమానితులైన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు. ఆ విచారణలో నాగరాజుది అనుమానాస్పద మృతి కాదని సైనేడ్ ఉపయోగించి హత్య చేశారని వెల్లడైంది. అంతేకాక వీరిద్దరూ సైనేడ్‌నే ఉపయోగించి మరో 9 హత్యలకు పాల్పడినట్లుగా విచారణలో వెల్లడైంది. వారు వెల్లడించిన వివరాల ప్రకారం అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న కృష్ణాజిల్లా అగిరిపల్లి మండలం,వడ్లమాను గ్రామానికి చెందిన గండికోట బాస్కరరావును కూడ ఈ నిందితులిద్దరు కలిసి సైనేడ్ ఉపయోగించి హత్య చేసినట్లు తేటతెల్లమైంది. దాంతో గండికోట భాస్కరరావు భార్య పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి అజిత్‌సింగ్‌నగర్ సిఐ ఎస్‌వివి లక్ష్మీనారాయణ కేసు నమోదు చేశారు. వారిపై కేసు నమోదు చేసి అనంతరం పిటి వారెంట్‌పై కోర్టులో హాజరుపర్చారు. కేసు విచారణలో హత్య గావించబడ్డ భాస్కరరావు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పరిచయమైన ఏలూరుకు చెందిన వెల్లంకి సింహాద్రి అలియాస్ శివ,విజయవాడకు చెందిన షేక్ అమీనుల్లా బాబు అలియాస్ బాబులతో ఎక్కువ లావాదేవీలు జరిపేవాడు. ఈ క్రమంలో భాస్కరరావును నిందితులు అతనికి తెలియకుండా ప్రసాదంలో సైనేడ్ కలిపి హత్య చేశారు. కేసులో ప్రాసిక్యూషన్ తరపున సిఎంఎస్ ఇనస్పెక్టర్ జగదీశ్వరరావు,ప్రస్తుత అజిత్‌సింగ్‌నగర్ సిఐ బిహెచ్ వెంకటేశ్వరరావు,సిఎంఎస్ ఎస్‌ఐ కోటిరెడ్డిలు 11 మంది సాక్షులను విచారించగా నేరం రుజువైంది. నేరం రుజువుకావడంతో ఇద్దరికి పై విధంగా జైలు శిక్ష,జరిమానాను విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

## రక్షితకు కొత్త మోటార్ కేబుల్ ఏర్పాటుతో తొలగిన తాగునీటి కష్టాల

ఎ కొండూరు, జూన్ 27, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో ట్యాంక్ బజార్ వద్ద ఉన్న రక్షిత మంచినీటి సరఫరా పథకానికి సంబంధించిన విద్యుత్ మోటారు కాలిపోవడంతో దాని స్థానంలో సర ్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావు, సెక్రటరీ బి గోపికృష్ణ వెంటనే స్పందించి, కాలిపోయిన విద్యుత్ మోటార్ స్థానంలో కొత్త మోటార్, కేబుల్ వైరు ఏర్పాటు చేసి గ్రామంలోని కుళాయిలకు తాగునీటి ఇబ్బంది లేకుండా సరఫరా చేశారు. కొత్త విద్యుత్ మోటార్, కేబుల్, కొత్తవాటిని ఏర్పాటు చేసి వెంటనే తాగునీటి సరఫరా పునరుద్దరణకు చర్యలు తీసుకుని తాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుక్ను సర్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావు సెక్రటరీ బి.గోపికృష్ణకు ఈ ప్రాంత ప్రజలు అబినందించారు.



## అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది : ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ,జూన్27,ప్రభాతవార్త:** అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. అగ్ని ప్రమాదానికి గురైన పట్టణంలోని మార్కాపురం రోడ్డు నందు గల పాత సామాన్ల గుడౌన్‌ను జీ.వీ శుక్రవారం పరిశీలించారు. ప్రమాదం



జరగడానికి గల కారణాలను బాధితులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో దర్శి నాయకులు కడియాల లలిత్‌సాగర్, జనసేన నాయకులు నాగశ్రీనురాయల్, నిశ్శంకరావు శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు తూర్పు, జూన్ 27 (ప్రభాతవార్త) :** సీఎం చంద్రబాబునాయుడును గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఘనంగా స్వాగతం పలికారు. గుంటూరు రూరల్ మండలంలోని చోడవరం వద్ద గల ఆర్వీ ఆర్జేసీ కళాశాలలో ఓ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని ఎమ్మెల్యే నసీర్ కలిశారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృది ్ధ గురించి సీఎంకు వివరించారు. తొలుత సీఎం చంద్రబాబునాయుడు ఎమ్మెల్యేల నసీర్‌ను ఆప్యాయంగా పలకరించారు. కష్టపడి పని చేస్తున్నారని, ఇదే విధంగా మరింత ప్రజలకు చేరువ కావాలని సూచించారు.



## ముఖ్యమంత్రి నారా చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, జూన్ 27 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును



ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. యడ్ల పాడు మండలంలో పర్యటించిన సిఎం చంద్రబాబును కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం నియోజకవర్గానికి సంబంధించి పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ కొండవీడులో చెత్త నుండి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. ప్లాంట్‌లో వ్యర్థాలను వేరు చేయడం, విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి జరిగే ప్రక్రియను ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు వివరించారు. గుంటూరు, విజయవాడ, నరసరావు పేట, పల్నాడు జిల్లాలోని పలు మున్సిపాల్టిల నుండి వ్యర్థాలను ఇక్కడకు తరలించడం జరుగుతుందని, ప్రతి రోజూ 1400 మెట్రిక్ టన్నుల చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి అవుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## పంచాయితీ కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు

**పొన్నూరు, జూన్ 27, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఖజానాకు జమ చేయాల్సిన నిధులను సొంతానికి వాడుకున్న ఉద్యోగిపై సస్పెన్షన్ వేటు పడింది. ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ములుకుదురు పంచాయితీ కార్యదర్శి డి.వెంకటేశ్వరరావు మాచవరం, చింతలపూడి గ్రామాలకు కూడా ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల వద్ద నుంచి ఇంటి పన్నులు వసూలు చేసి ప్రభుత్వ ఖజానాకు జమచేయాల్సి ఉండగా, ఆ విధంగా చేయకుండా సొంతానికి వాడుకున్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళగా విచారించిన మీదట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు చంద్రశేఖరరావు తెలిపారు. పంచాయితీ కార్యదర్శులందరూ వసూలు చేసిన పన్నులు ప్రభుత్వ ఖజానాలో జమ చేస్తున్నారా.?లేదా..? అనే అంశాన్ని పరిశీలించాల్సిన ఈఓపిఆర్డీ నిద్రపోతున్నారా.? అని పన్ను చెల్లింపుదారులు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా ఇకనైనా ఎంపిడిఓ, ఈఓపిఆర్డీ కూడా పంచాయితీ కార్యదర్శులపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ ఖజానాకు జమ కావాల్సిన సొమ్ము సక్రమంగా జమ అవుతుందా.? లేదా.? అనే విషయాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. తామంతా శ్రమించి పన్నులు రూపంలో చెల్లిస్తుంటే అధికారులు ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్న వారిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ


మంగళగిరి, జూలై 27 ప్రభాతవార్త : మంగళగిరి పట్టణంకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను స్థానిక టీడీపీ నాయకులు బుధవారం పంపిణీ చేశారు. 20వ వార్డుకు చెందిన పేంద్ర జ్యోతికి రూ. 4,59,720, 18వ వార్డుకు చెందిన బిట్రా రమ్యకు రూ. 2,36,943, 19వ వార్డుకు చెందిన దామర్ల కుమారికి రూ. 1,32,157, 30వ వార్డుకు చెందిన రుద్రు దివ్యకు రూ. 1,36,707, 29వ వార్డుకు షేక్ జాహిదాకు రూ. 65,300, 21వ వార్డుకు చెందిన బట్టు మధుసుధన్ రావుకు రూ. 43,756, 15వ వార్డుకు చెందిన నందిగాం మేరీకి రూ. 36,500, 17వ వార్డుకు చెందిన కగ్గా సీతారామలక్ష్మికి రూ. 25,541 వేల విలువైన చెక్కులు అందజేశారు. చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ ఎంతోమంది అభాగ్యులు సకాలంలో చికిత్స పొందలేక ప్రైవేట్ ఆస్పత్రిలలో అప్పులు చేసి , ఖర్చు పెట్టుకున్న బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా ఉందని అన్నారు. పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ బట్టు చిదానంద శాస్త్రి,బట్టు మోహన్,తేలు వెంకటేశ్వరరావు,గుడిపూడి శివకృష్ణ,పాలడుగు



ఏసు,నక్కా రాజశేఖర్,మునగపాటి శివ నాగేశ్వరరావు,కగ్గా వెంకటరావు,ముదిగొండ లక్ష్మణరావు,బిట్రా దుర్గారావు, మాల్యాద్రి, బైరబోయిన శ్రీనివాసరావు,బైరబోయిన శంకర్, కాకర్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రూ.1,50,000 ఎల్‌ఒసిని అందించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జూన్27,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం పేద ప్రజల గురించి నిరంతరం ఆలోచించే ప్రభుత్వమని మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం ప్రత్తిపాటి నివాసంలో నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన ఉప్పుటూరి లక్ష్మీ నరసమ్మకు ముందస్తు చికిత్స నిమిత్తం సియం సహాయనిధినుంచి రూ 1,50,000 ఎల్‌ఒసిని ప్రత్తిపాటి బాదితుల కుటుంబసభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్‌మోహన్, కామినిని సాయిబాబు, తుపాకుల అప్పారావు, మద్దుమాల రవి, మురకొండ మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.



# డీలర్లు సమయపాలన పాటించాలి

-కార్డుదారులందరికీ విధిగా రేషన్ ఇవ్వాలి
-ఈ నెలాఖరులోపు వృద్ధులకు ఇంటి వద్దే రేషన్ ఇవ్వాలి
-ఈకెవైసీ ప్రతి ఒక్కరికీ చేయించాలి
-తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

**పొన్నూరు, జూన్ 27, ప్రభాతవార్త:** డీలర్లు సమయపాలన పాటించి విధిగా ప్రతి ఒక్కరికీ రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల



సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెలాఖరులోపు 65సంవత్సరాలు దాటినవారికి, వికలాంగులకు వారి ఇంటి వద్దే రేషన్ పంపిణీ చేయాలన్నారు. ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు కార్డుదారులందరికీ సమయపాలన పాటిస్తూ రేషన్ పంపిణీ చేయాలన్నారు. ఈకెవైసీ పూర్తి కానటువంటి కార్డుదారులకు ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. రేషన్ డీలర్లు విధిగా పనిచేస్తే ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. రేషన్ పంపిణీ సమయంలో డీలర్లు తహశీల్దార్ అనుమతి లేకుండా ఊరు వదలిపెట్టి వెళ్ళరాదని ఆదేశించారు. కార్డుదారుల వద్ద నుంచి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. కార్డుదారులందరికీ రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని నీరుగార్చే డీలర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆరేటి మాధవి, సీఎస్‌డీటీ మాదిరాజు వెంకట్రావు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగదాటి శ్రీనివాస్, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులతో భేటీ

**మంగళగిరి, జూన్ 27, ప్రభాతవార్త:** మంగళగిరి బైపాస్ రోడ్డు నందు గల మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 42 గ్రామాల యువజన విభాగ అధ్యక్షులతో మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి కీలక సమావేశం నిర్వహించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నియోజకవర్గ, మండల, గ్రామస్థాయిలో ఎలా ముందుకు తీసుకుపోవాలి అనే అంశంపై



యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షులు, మండల అధ్యక్షులు మరియు 42 గ్రామాల అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలోయువజన నాయకులు ఎండి గౌస్. నాగరాజు. గోపి రెడ్డి. చందు తదితరులు పాల్గొన్నారు

## ఏపిఎన్ఆర్‌టిఎస్ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన డా.వేమూరు రవికుమార్

### శుభాకాంక్షలు తెలిపిన మంగళగిరి వీవర్స్ శాల కమిటీ సభ్యులు



**మంగళగిరి, జూన్ 27, ప్రభాతవార్త :** ప్రభుత్వ సలహాదారు, ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెన్ట్ తెలుగు సొసైటీ (ఏపిఎన్ఆర్‌టిఎస్) అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వేమూరి రవికుమార్ ను మంగళగిరి ఆటోనగర్ లోని వీవర్స్ శాల కమిటీ సభ్యులైన గుత్తికొండ ధనుంజయరావు, పొట్లబత్తుని లక్ష్మణరావు, శాంతి, పొట్లబత్తుని శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలిపారు. తాడేపల్లి పాతూరు రోడ్డు వద్ద రిలయన్స్ భవనం లో ఆ శాఖ కార్యాలయంలో డాక్టర్ వేమూరి రవి కుమార్ పదవీ బాధ్యతల స్వీకారోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.. ఇంకా ఈ కార్యక్రమంలో ధోనిపూడి వెంకటేశ్వరరావు, కిరణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు...

# మానాపురం సత్యనారాయణకు కళాసేవా పురస్కారం

**గుంటూరు కల్చరల్,జూన్ 27,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ



ప్రాంగణంలోని శ్రీఅన్నమయ్య కళావేదికపై బి.వి.రావు మెమోరియల్ థియేటర్స్ వారి ఆధ్వర్యంలో జై భవాని పూర్వ అధ్యక్షులు బి.వి.రావు 19వ వర్ధంతి సందర్భంగా కళాసేవా పురస్కార సభ జరిగింది.సభాధ్యక్షులుగా నటులు,దర్శకులు, ప్రయోక్త,ఎంవిఎల్ నరసింహారావు,సభా పరిచయం ప్రముఖ వ్యాఖ్యాత ఏవికె సుజాత,ముఖ్యఅతిధిగా డాక్టర్ ఆరె,అతిధులుగా ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, జైభవాని నాట్యమండలి అధ్యక్షులు ఐతి వాసుదేవశర్మ, బి.శ్రీనివాస్,పురస్కార ప్రధాత విఎస్‌విఎస్ రోహిత్ పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభించారు.ప్రసిద్ధ నటులు గుణ నిర్ణేత పరిషత్ నిర్వాహకులు కళాబంధు మానాపురం సత్యనారాయణను కళాసేవా పురస్కారంతో అతిధులు ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిధి మాట్లాడుతూ సత్యనారాయణ కళా సేవలు కొనయాడతగిన వన్నారు. సభానంతరం కె.ఆదిత్య రచించి,కె.వి. మంగారావు దర్శకత్వం వహించిన భూమిక (సాంస్కృతిక సంస్థ) జాలాది గ్రామం వారి నిర్వహణ, కళారత్న,నంది అవార్డు గ్రహీత కావూరి సత్యనారాయణ పర్యవేక్షణలో సందేశాత్మకంగా మిణుగురు–వెలుగులు నాటిక ప్రదర్శితమైంది.సంస్థ వారు కళాకారులను,అతిధులను ఘనంగా సత్కరించారు.

# ఇండస్ట్రీ ఫైవ్ పాయింట్ ఓ విజన్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించిన ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాల

**గుంటూరు క్రైమ్,జూన్ 27,ప్రభాతవార్త :** మేడికొండూరు సమీపంలోని ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాల్లో ఇండస్ట్రీ ఫైవ్



పాయింట్ ఓ విజన్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కంపెనీ సీనియర్ డైరెక్టర్ తురుమళ్ళ బాబు అధ్యక్షత వహించారు.ఎలక్ట్రానిక్స్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ కలిపి అభివృద్ధిచేసిన కొన్ని కోట్ల డయోట్స్ నిర్మించిన చిప్స్ ద్వారా అతి తక్కువ ఉద్యోగస్తులతో అత్యధిక అభివృద్ధి సాధించవచ్చని తెలియజేస్తూ ఏఐ మరియు ఏమ్ఐ ద్వారా అనేక సంస్కరణలు సాధించి నూతన ఆవిష్కరణకు నాంది పలకవచ్చని తెలియజేశారు. కార్యక్రమానికి కళాశాల అకడమిక్ డైరెక్టర్ కోట శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.ఐఐటి ఖరగ్‌పూర్‌లో ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఎంటెక్ పూర్తి చేసి ఒక గొప్ప చిప్ డిజైనింగ్ కంపెనీకి డైరెక్టర్‌గా ఎదగడం ఎంతో సంతోషదాయకమని తెలియజేశారు.ఈ క్రమంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ విశ్రాంత ప్రిన్సిపాల్ పూర్ణ శేఖర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.సంజయ్,ఏవో సీతారామ ,ప్రిన్సిపాల్ శ్రీహరి,వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం పట్ల కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్‌బాబు అభినందించారు.

# తెదేపా పెద్దవడ్లపూడి గ్రామ నూతన కమిటీ ఎన్నిక

**మంగళగిరి, జూన్ 27, ప్రభాతవార్త :** మంగళగిరి మండలం పెద్దవడ్డపూడి గ్రామంలోని టిడిపి పార్టీ గ్రామ కమిటీని శుక్రవారం సాయంత్రం ఎన్నుకున్నారు.మంగళగిరి తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన పల్లబోతుల శ్రీనివాసరావును శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షునిగా నియామకమైన తరువాత మొదటిసారిగా పెద్దవడ్లపూడి గ్రామం చేసిన ఆయనకు పలువురు టిడిపి నాయకులు స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జవ్వాది కిరణ్ చందు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తుందని ఆయన అన్నారు.ప్రజల సంతోషం సంక్షేమంతో పాటు రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతనంగా కమిటీ ఎన్నికైన వారు ప్రజా సంక్షేమానికి పెద్ద పీఠ వేయాలని సమస్యలు పరిష్కరించడంలో వారు తోడ్పడాలని జవ్వాది కోరారు.నూతన కమిటీ ఎన్నిపెద్దవడ్లపూడి గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులుగా యేళ్ళ శివరామయ్య, ఉపాధ్యక్షులు యేమినేని సుధాకర్, ప్రధాన కార్యదర్శి కొడవలి ఆనంద్, కార్యనిర్వాహక కార్యదర్శులు షేక్



బాజీ, కట్ట దుర్గారావు, నూతక్కి రాజశేఖర్, కార్యదర్శులు గుడిమెట్ల మల్లేశ్వరరావు, పాములూరి కోటేశ్వరరావు, కొండపల్లి కిషోర్, కోశాధికారి, వెల్లకపూడి బ్రహ్మాజీ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, మంగళగిరి రూరల్ మండల అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు మల్లవరపు వెంకట్, మాదల రమేష్ బాబు, గాదె పిచ్చిరెడ్డి,చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, అన్నే చంద్రశేఖర్, గుడిమెట్ల మరీయదాస్, గడ్డిపాటి అపర్ణ, బుర్ర ధనరాజ్, మినీగ వెంకటేష్,షేక్ బాజీ వలి, జాలాది సందీప్,కంచర్ల బుల్లబ్బాయ్, జవ్వాది రామారావు, భావన శ్రీనివాసరావు,కొప్పాక ఓంకార్,నవీన్, బొర్రా శ్రీకాంత్,కళాధర్, కుర్ర శ్రీనివాసరావు, శరణు విష్ణు, తదితరులు పాల్గొన్నారు .

## పత్రికా స్వేచ్ఛను కాపాడాలి : జర్నలిస్టు సంఘం నాయకులు

**మాచర్ల, జూన్ 27 ప్రభాతవార్త:** ఆంధ్రప్రభ దినపత్రిక విలేకరి విద్యాధరణి మురళీ జర్నలిస్టు యూనియన్ నాయకులతో కలిసి శుక్రవారం పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మురళీ మాట్లాడుతూ పూటుగా మదనయం తాగిన శశిభూషణ్‌రెడ్డి అసభ్యకర పదజాలంతో బూతులు తిడుతూ, రోజులు లెక్కపెట్టుకోవ వాలంటూ వార్నింగ్ ఇచ్చాడన్నారు. గతంలో ఒక విలేకరిపై



కూడా దాడి చేసి గాయపరిచారన్నారు. పలు నేరాల్లో ఇతనిపై ఆరోపణలు ఉన్నాయని, నేర స్వభావం గల అతని వల్ల తనకు ప్రాణహాని ఉందన్నారు. తనకు ఏమైనా జరిగితే సదరు వ్యక్తే బాధ్యత వహించాలన్నారు. పోలీసులు విచారించి శశిభూషణ్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకొని పత్రికా స్వేచ్ఛాను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు శ్రీరామ్మూర్తి, రమేష్, పాపారావు, ఖాన్, రాంబాబు, చెన్నకేశవరావు, రూబెన్, దానియేలు, చంద్రాంరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పుల్లారెడ్డి, బాహాటం శేషు తదితరులు ఉన్నారు.

## 29న అవగాహన లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,జూన్ 26,ప్రభాతవార్త :** ప్రతి ఆదివారం అవగాహన సంస్థ గత 15సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో భాగంగా ఈవారం వయస్సు రీత్యా పెరుగుతున్న ఆరోగ్యసమస్యలు, వ్యాధులపై సభ ఏర్పాటు చేయబడింది.జూన్ 29 ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభకు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రావిళ్ళ శ్రీగీత ప్రధానవక్తగా పాల్గొంటారని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.సీనియర్ సిటిజన్స్‌కి జనరల్ మెడిసిన్ గైడ్ లాగా ఉపయోగపడే ఈసభకు ఆరోగ్యాభిలాషులందరూ హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు వేసిన కూటమి ప్రభుత్వం : ఆలపాట

**తెనాలి, జూన్ 27 (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే సుపరిపాలనలో తొలి అడుగు వేసిందని శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎన్వీఆర్ పంక్షన్ హాల్లో నిర్వహించిన తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. పట్టణ తేదేపా మాజీ అధ్యక్షులు మహ్మద్ ఖుద్దూస్



అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో పార్టీ పరిశీలకులుగా గుంటూరుకి చెందిన నాగేశ్వరరావు, అశోక్, వేములపల్లి రాంప్రసాద్ (బుజ్జి), ప్రధాన పరిశీలకులుగా గొట్టిపాటి రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా ప్రజలకు చేసిన మంచిని ఇంటింటికి చెప్పాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, ప్రభుత్వ పథకాలని ప్రజల్లోకి తీసుకువెళ్ళాల్సిన బాధ్యత కార్యకర్తలదేనన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలు ఎన్ని అవాంతరాలు ఎదురయినా చేసి తీరతామన్నారు. చెప్పిన విధంగా పెన్షన్లు పెంపు, ఉద్యోగస్తులకి మొదటితారీకునే జీతాలు, ఉచిత గ్యాస్, తల్లికి వందనం లాంటి పథకాలు అమలు చేస్తామని, అలాగే రాబోయే రోజుల్లో ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచితబస్సు ప్రయాణం పథకాలు కూడా ప్రారంభించనున్నామని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, తెలుగు మహిళలు, పట్టణ, మండల గ్రామాల నుండి మరియు కొల్లిపర మండల గ్రామాల నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తడి-పొడి చెత్తలు వేర్వేరుగా ఇవ్వాలి

### -జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి జ్యోతిబసు

**పొన్నూరు, జూన్ 27, ప్రభాతవార్త:** గ్రామస్తులు తడి–పొడి చెత్తలను వేర్వేరుగా పంచాయితీ పారిశుధ్య కార్మికులకు అందించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.జ్యోతిబసు కోరారు. మండల పరిధిలోని వేజండ్ల గ్రామంలో శుక్రవారం ఆమె పర్యటించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, తాగునీటి నాణ్యత తదితరాలను పరిశీలించారు. గ్రామంలో పర్యటించిన జ్యోతిబసు మురుగునీరు పారుదల, శానిటేషన్‌పై ఆరా తీశారు. నేరుగా ప్రజల వద్దకు వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఆదేవిధంగా సిబ్బంది



యొక్క పనితీరును కూడా ప్రజలను అడిగి తెలుసుకొన్నారు. పంచాయితీ కార్యదర్శులతో, హరిత రాబారులతో మాట్లాడారు. ప్రతి రోజు ఇండ్ల వద్ద నుంచి సేకరిస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకొన్నారు. చెత్త నుండి సంపద సృష్టించే ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.ఊహారాణి, ఉప మండల పరిషత్ అధికారి కె.శ్రీనివాసరావు, సర్పంచి జువ్వా హైమావతి, పంచాయితీ కార్యదర్శులు ఎస్.వేణుగోపాలరావు, వి.శిరీష, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా రవాణాకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, జూన్ 27, ప్రభాతవార్త:** ప్రధాన రహదారుల వెంబడి వీధి వ్యాపారులు రోడ్లు ఆక్రమించి ప్రజా రవాణాకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు హెచ్చరించారు. జీబీసి రోడ్డు, మార్కెట్ సెంటర్, తదితర ప్రాంతాల్లో



పర్యటించిన మునిసిపల్ కమిషనర్ వీధి వ్యాపారులను హెచ్చరించారు. రోడ్లపై వ్యాపారాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వ్యాపారులపై జరిమానాలు విధించారు. పలు చోట్ల ఆక్రమణలను తొలగించారు. రోడ్ల ఆక్రమిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మునిసిపల్ కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇత్తడి శ్రీనివాసులు, సిబ్బంది ఉన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్షా సమావేశం

**గురజాల, జూన్ 27 ప్రభాతవార్త:** పట్టణంలోని కోర్టులో శుక్రవారం సీనియర్ సివిల్ జడ్జి వై శ్రీనివాసరావు అధ్యక్షతన జూలై 5వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజీ పడదగిన సివిల్, చెక్‌బౌన్స్, క్రిమినల్ కేసులను పరిష్కరించడానికి తగిన సలహాలు అందించాలని న్యాయవాదులను



కోరారు. కక్షిదారులు అదాలత్‌ను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. యేళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సివిల్ దావాలు పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇరువర్గాలు రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా వారి సమయాన్ని, ధనాన్ని ఆదా చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ చిత్రాల కోటేశ్వరరావు, మాజీ ప్రెసిడెంట్ మందపాటి శ్రీనివాసరెడ్డి, షేక్ జానీబాషా, న్యాయవాదులు చల్లా రామిరెడ్డి, వెంకటేశ్వర్లు, కెవి నాగార్జున, ప్రభుదాసు, శ్యామలాదేవి, జక్కా చెన్నకేశవరావు, వై నరసింహారెడ్డి, పఠాన్ హుస్సేన్ ఖాన్, కర్రా చిన కోటేశ్వరరావు, చాగంటి సురేష్, తిరుమలేశ్వరరావు, కనకరాజు, అనిల్, మహ్మద్ రఫి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఫోల్డబుల్స్ శాంసంగ్

**విజయవాడ, జూన్ 27, ప్రభాతవార్త :** ప్రజలకు నిజంగా అవసరమైనది ఏమిటో దృష్టిలో పెట్టుకునే పరికరాలను రూపొందించే శాంసంగ్ తదుపరి తరం గెలెక్సీ పరికరాలు కొత్త ఏఐ ఆధారిత ఇంటర్‌ఫేస్ చుట్టూ రూపొందించబడుతున్నాయి. న్యూయార్క్‌లోని బ్రూక్లిన్‌లో తమ తదుపరి ఫోల్డబుల్స్ కోసం అన్‌ప్యాక్డ్ కార్యక్రమాన్ని నిర్వహించబోతోంది.

# మత్తు పదార్థాలు డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ర్యాలీ

**రాజుపాలెం, జూన్ 27 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెంలో నిషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడివో జి.బి.సత్యనారాయణ, ఎస్.ఐ. వేణుగోపాల్, డిప్యూటీ తహశీల్దార్,





మండల విద్యాశాఖ అధికారి బి.మల్లికార్జునశర్మ, కూటమి నాయకులు, సర్పంచ్‌లు పులిబండ్ల అశోక్, కణదం శ్రీ పద్మ శ్రీనివాసరావు, పసుపులేటి వెంకటస్వామి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. ముందుగా ఎంపిడివో కార్యాలయం నుండి ర్యాలీని ప్రారంభి మెయిన్ జాతీయ రహదారి వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో అధికారులు డ్రగ్స్ తీసుకోవడం వలన కలిగే నష్టాలను తెలియజేశారు. యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ బారిన పడితే యువత భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. మంచి యువత రేపటి దేశ సంపద అంటూ నినాదాలు చేశారు. అలాగే ఎవరైనా డ్రగ్స్ రవాణా చేసినా, అమ్మిన, సేవించినా నేరం అన్నారు. డ్రగ్స్ మహమ్మారిపై ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1972కు తెలియజేయాలన్నారు.

## రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షునిగా కొమ్మతోటి పాలు

**వినుకొండ,జూన్27,ప్రభాతవార్త:** రాష్ట్ర మాలమహానాడు నూతన అధ్యక్షునిగా కొమ్మతోటి పాలు ప్రమాణస్వీకారం చేశారు. శుక్రవారం పట్టణంలోని గంగినేని ఫంక్షన్ హాలు నందు జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ కొమ్మతోటి పాలు



నాయకత్వంలో సంఘం మరింత బలోపేతం అవుతుందని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం మాలల పక్షపాతి అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు పరిశీలించిన ఎంపిడివో ఉమాదేవి

**నూజెండ్ల, జూన్ 27, ప్రభాతవార్త:** మండలంలోని ఐనవోలు గ్రామంలో చేపట్టిన పారిశుధ్య పనులను మండల అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి శుక్రవారం పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో గ్రామాల్లోని డ్రైనేజీల్లో పూడిక తీత, పారిశుధ్య పనులు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు.



అనంతరం క్లాప్‌మిత్రలకు, గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. పంచాయితీ కార్యదర్శులు ప్రతి రోజు గ్రామాల్లో పర్యటించి క్లాప్‌మిత్రల పనితీరు, డోర్ టు డోర్ గార్బేజీ కలెక్షన్ పనులు పరిశీలించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈవోపిఆర్డి షేక్ రబ్బాని, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

**నూజెండ్ల,జూన్27,ప్రభాతవార్త:** మండలంలోని పాత చెరువుకొమ్ముపాలెం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలకు నూజెండ్ల గ్రామానికి చెందిన జడ్డా సుబ్బారావు రూ.40వేలు విలువ చేసే కంప్యూటర్‌ను శుక్రవారం బహుకరించారు.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో



ఇంచార్జి హెచ్‌ఎం ఎం. కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు రాధిక, నాగమణి, ఏడుకొండలు, యాసిన్ తదితరులు పాల్గొని దాత సుబ్బారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల పక్షాన పోరాడుతాం

### -సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

**పొన్నూరు, జూన్ 27, ప్రభాతవార్త:** అధికారం ఉన్నా, లేకున్నా ప్రజల పక్షాన పోరాడుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్



అన్నారు. పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ స్థాపనకు శతాబ్దం పూర్తి కావడానికి అతి తక్కువ కాలమే మిగిలిందన్నారు. 1925 డిసెంబర్ 26న స్థాపితమైన భారత కమ్యూనిస్టు పార్టీ బడుగు,బలహీన, కార్మిక, రైతు వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉందన్నారు. ఈ వందేళ్ళ కాలంలో ఎన్నో కష్టనష్టాలు ఎదురైనా, పార్టీ వెనుకడుగు వేయలేదన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు సిపిఐ నాయకులు, కార్యకర్తలు, బ్రిటీష్ పాలనలో జైలు జీవితం గడిపారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా సమాజాన్ని సమానత్వ మార్గంలో నడిపేందుకు సిపిఐ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం నుంచి మొదలుకొని, నేటి వరకు సిపిఐ భూస్వామ్య వ్యతిరేక పోరాటల్లో ముందుంటూ పేదలకు ఇంటి స్థలాలు, సాగుభూములు కోసం ఉద్యమించిందన్నారు. పూర్వ సిపిఐ ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు పిలుపుతో దేశవ్యాప్తంగా జరిగిన భూ పోరాటల్లో అనేక విజయాలు సాధించామన్నారు. పుప్పాల సత్యనారాయణ, ఆరేటి రామారావు, తదితరులు ప్రసంగించారు. అనంతరం నూతన కమిటిని ఎన్నుకున్నారు. సిపిఐ నూతన పట్టణ కార్యదర్శిగా ఆరేటి రామారావు, కమిటి సభ్యులుగా జి.ఏడుకొండలు, అమర్తలూరి భవాని, సూరే నారాయణమ్మ, రావూరి సుగుణ, చుక్కా చెంచమ్మ, కె.స్వప్నసుధా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని దేవరకొండ శ్రీనివాసరావు, నిమ్మకాయల దుర్గాప్రసాద్, తదితరులు అభినందించారు.

## రెండవ రోజుకు చేరిన మొహర్రం వేడుకలు

పొన్నూరు, జూన్ 27, ప్రభాతవార్త: మత సామరస్యానికి ప్రతీక అయిన హజరత్ మొహమ్మద్ వారి మనుమలు హజరత్ ఇమామే హసన్ హజరత్ ఇమామే హుసేసన్ త్యాగాలను స్మరిస్తూ నిర్వహించే మొహర్రం వేడుకలు స్థానిక దాహెరా మసీద్ వద్ద శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో రెండవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పీర్లను ప్రత్యేకంగా అలంకరించి చావిడిలో కొలువు దీర్చారు. ఈ సందర్భంగా పకీర్ల మేళ వాయిద్యాలతో, పూలతో అలంకరించారు.



భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పీర్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మొల్లా కరీమ్, మాల్లా హైదర్, గబ్బర్‌బాషా, సంధాని, నజీర్, ఖలీల్‌బాషా, జలీల్, బాజి, నసీర్, రహంతుల్లా, షేక్ గౌస్, మొల్లా అసద్, అర్షద్, ఇమ్రాన్ తదితరులు పాల్గొని ఏర్పాట్లు చేశారు.

# సుబ్బారావు మృతి పార్టీకి తీరనిలోటు

### -వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు

**పొన్నూరు, జూన్ 27, ప్రభాతవార్త:** మండల పరిధి ములుకుదురు గ్రామానికి చెందిన సీనియర్



వైకాపా కార్యకర్త నలుకుర్తి సుబ్బారావు మృతి పార్టీకి తీరని లోటని వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. సుబ్బా రావు మరణవార్త విన్న ఆకుల వెంకటేశ్వంరావుతో పాటు పలువురు పార్టీ నాయకులు ములు కుదురు వెళ్ళి సుబ్బారావు మృత దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సుబ్బారావు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఫోన్‌లో మాట్లాడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి మురళీ కృష్ణ, కూచిపూడి మరియరాణి, దేవరకొండ గోపి, బాపట్ల నాగప్రసాద్, తుపాకుల గోవర్ధన్, ప్రకాష్, తదితరులున్నారు.

## ఆలయాల అభివృద్ధికి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**మాచర్ల, జూన్ 27 (ప్రభాతవార్త):** మాచర్ల శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి, వీరభద్రస్వామి ఆలయాల అభివృద్ధికి ఎండోమెంట్ ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. పురాతన ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణంలోని ఆలయాలను పరిశీలించారు. చేయాల్సిన అభివృద్ధి పనులు, మరమ్మతులను



అధికారులతో మాట్లాడారు. చారిత్రక సంపదను కాపాడుకోవాలని అధికారులతో సమీక్షించారు. అవసరమైన నిధులు కేటాయింపుకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు. నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ డీఈ సీహెచ్ శ్రీనివాసులు, ఏఈ జయప్రకాశ్, ఆలయ అర్చక బృందం, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులను బెదిరించడం హేయం: గుండాల సైదులు

**మాచర్ల, జూన్ 27 (ప్రభాతవార్త):** అనునిత్యం ప్రజల సమస్యలపై పోరాడుతూ వార్తలు రాసే జర్నలిస్టులను బెదిరించడం హేయమైన చర్య అని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జోనల్ ఇన్‌ఛార్జి గుండాల సైదులు అన్నారు. ఆంధ్రప్రభ దినపత్రిక ఇన్‌ఛార్జి విద్యాధరణి మురళిపై అధికార పార్టీ నాయకుని అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ మాచర్ల తహశీల్దార్ కార్యాలయంలో బీఎస్పీ నాయకులు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జునరావు, పట్టణ అధ్యక్షుడు పఠాన్ జానీ ఉన్నారు.



## అడిగొప్పల నిదానంపాటి అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

**మాచర్ల, జూన్ 27 (ప్రభాతవార్త):** దుర్గి మండలం అడిగొప్పల శ్రీనిదానంపాటి అమ్మవారికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులకు శేష వస్త్రాలు సమర్పించి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో దుర్గి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాచర్ల రూరల్ మండల ఎంపీపీగా పరిమళ మనీషా

**మాచర్ల, జూన్ 27 (ప్రభాతవార్త):** మాచర్ల రూరల్ మండల ఎంపీపీగా పరిమళ మనీషా



శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో జమ్మలమడక ఎంపీటీసీ, వైస్ ఎంపీపీగా ఉన్న మనీషాను ఇన్‌ఛార్జి ఎంపీపీగా నియమిస్తూ ఎంపీడీఓ ఫణీంద్ర ఆమెకు ఉత్తర్వుల ప్రతిని అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మండల పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ గణాంకాలను అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించారు. పదవీ బాధ్యతలు చేపట్టిన మనీషాను పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మాచర్ల ఎంపీపీగా అలుగుమల్లి సంజీవ్‌రెడ్డి

**మాచర్ల, జూన్ 27 (ప్రభాతవార్త):** మాచర్ల మండల ఎంపీపీగా అలుగుమల్లి సంజీవ్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ప్రజలు అందించిన పదవులను బాధ్యతతో నిర్వర్తించాలని అన్నారు. ప్రజాసమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరిస్తే ఎమ్మెల్యే వద్దకు వచ్చే పని ఉండదని సూచించారు. బాధ్యతగా ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఫణీంద్ర ప్రసాద్, టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్కూల్ బస్సులన్ని తప్పని సరిగా ఫిట్నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి

**బాపట్ల, జూన్27, ప్రభాతవార్త:** వేసవి శెలవులు ముగియనుకొని స్కూళ్లు మరియు కళాశాలలు పునః ప్రారంభం అయిన సందర్భంగా స్కూల్ బస్సులన్ని తప్పని సరిగా ఫిట్నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని సంబంధిత విద్యా సంస్థలను డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ టి. కె. పరంధామ రెడ్డి కోరారు. శుక్రవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కూలు బస్ ల పై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని, ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా పట్టుబడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. స్కూలు పిల్లల విషయంలో అశ్రద్ధ తగదని, ఫిట్నెస్ సర్టిఫికెట్ రెన్యువల్ చేయించుకొనని వారు ఎవరైనా ఉంటే తక్షణమే రెన్యువల్ చేయించుకొని ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలని సూచించారు. తగిన డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిని డ్రైవర్లు గా నియమించ వద్దని, డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు చేయించి అర్హులైన డ్రైవర్లను మాత్రమే బస్సులను నడుపుటకు అనుమతించాలని విద్యా సంస్థల యజమానులను డి.టి.ఓ కోరారు. డ్రైవర్లందరూ తమ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్త వహించాలని,ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే వారు సురక్షితమైన డ్రైవింగ్ చెయ్యగలుగుతారని అన్నారు.మద్యం సేవించి గాని సెల్ ఫోన్ నడుపుతూ గాని వాహనాలను నడపవద్దని అలా చెయ్యడం అత్యంత ప్రమాదకరమని డ్రైవర్లకు డి.టి. ఓ సూచించారు.ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతూ తమ తనిఖీలలో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవలు

**కర్లపాలెం, జూన్27, ప్రభాతవార్త:** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అఫ్జల్ బాష తెలిపారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం పంచాయతీలోని ఎంవిరాజుపాలెం లోని ఒక నిరు పేద మహిళకు 10 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా పఠాన్ అఫ్జల్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సుభాని,మాజీ ఎంపీటీసీ షేక్ బాజి,షేక్ ఇబ్రహీం ,షేక్ జిలాని,పఠాన్ కరిముల్లా, షేక్ జానిబాషా తదితరులు పాల్గొన్నారు.



## మండల సర్వసభ్య సమావేశం బహిష్కరణ

**కర్లపాలెం, జూన్27, ప్రభాతవార్త:** కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశాన్ని ఎంపీటీసీ సభ్యులు బహిష్కరించారు. గతంలో తీర్మానం చేసిన పనులకు వర్క్ఆర్డర్ లు ఇంతవరకు ఇవ్వలేదని సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ఎంపీటీసీలు తెలిపారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ గతంలో తాము మండల అభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేశాం అని వాటిపై తాము ఇంత వరకు వర్క్ ఆర్డర్లు ఇవ్వలేదు అని, చేసిన పనులకు బిల్లులు చేయటం లేదని వాపోయారు. దీనికి నిరసనగా తాము సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. బహిష్కరించిన వారిలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సుబ్బారావు చింతాయపాలెం ఎంపీటీసీ లక్ష్మణ గొర్ల కమల లక్ష్మీ సామ్రాజ్యం ఆదిలక్ష్మి, ఆసిఫ్,కంకిపాటి తదితరులు ఉన్నారు.



## ఎస్టీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం

**బావట్ల, జూన్27, ప్రభాతవార్త:** ఎస్టీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎస్టీలు, దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ సెల్



కార్యక్రమం నాలుగో శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీలు, దివ్యాంగుల నుంచి వచ్చిన వినతి పత్రాలకు తక్షణమే న్యాయం చేస్తామన్నారు. దివ్యాంగులు, ఎస్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులకు అధికారులు స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్లలో అంతర్జాతీయ మాదకద్రవ్వాల నిరోధక దినోత్సవం సందర్బంగా ర్యాలీ

**నాదెండ్ల, జూన్27, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించు కొని గ్రామ యువతకు మాదక ద్రవ్వాల వల్ల వచ్చే నష్టాలను అవగాహన చేసేందుకు భారీ ర్యాలీని



యంపిడిఓ స్వరూపరాణి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా యంపిడిఓ స్వరూపరాణి మాట్లాడుతూ యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఉజ్వలమైన భవిష్యత్‌ను కాపాడుకోవాలని, మాదకద్రవ్వాల స్వీకరణ వల్ల భవిష్యత్ నాశనం అవుతుందని తెలిపారు. అనంతరం మాదకద్రవ్యాలు వాటి వల్ల వచ్చే నష్టాలను వివరించారు. ఈ ర్యాలీలో తహసిల్దార్ చంద్రశేఖర్, డిప్యూటి యంపిడిఓ నిర్మల లక్ష్మీకుమారి, మెడికల్ ఆఫీసర్లు జ్ఞానేశ్వరి, ప్రసాద్‌నాయక్, యంఈఓ కృష్ణారెడ్డి, ఎపియం రమేష్‌బాబు, పంచాయితీ కార్యదర్శి సుబ్బారావు, విఆర్‌ఓలు, సిసిలు సాంబశివరావు, అంగన్‌వాడి సిబ్బంది, ద్వాక్రా మహిళలు, ఎఎన్‌యంలు, రెవేన్యూ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## భవిత పాఠశాలలో చిన్నారులకు వీల్‌చైర్స్ అందించిన రోటరీక్లబ్

**నరసరావుపేట, జూన్ 27 ప్రభాతవార్త :** రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని భవిత పాఠశాల నందు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యారులకు వీల్‌చైర్స్‌ను అందజేశారు. పాఠశాలలో ఉన్న ఐదుగురు దివ్యాంగులకు రూ.35 వేలు విలువ చేసే వీల్‌చైర్స్‌ను అందజేశారు. కార్యక్రమానికి అధ్యక్షులు కపలవాయి రాజేంద్రప్రసాద్, సెక్రటరీ శివకుమార్, మేళ్ళచెరువు



సుమిత్రకుమార్, జమ్ముల రాధాకృష్ణ, ఎస్.కె.జిలా నీమాలిక్, ఆంజనేయులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రోటరీక్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ వారి సహకారంతో ఈ కార్యక్రమం జరిగినట్లు తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు సేవా కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉంద న్నారు. భవిత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు,చిన్నారుల తల్లిదండ్రులు రోటరీ క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అప్లికేషన్ మరియు డిజిటల్ ఆర్కిటెక్చర్ ప్లాట్‌ఫామ్

**విజయవాడ, జూన్ 27, ప్రభాతవార్త :** ఎండ్ టు ఎండ్ ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సొల్యూషన్స్ స్మార్ట్‌కామ్ ఎల్‌వోటి ఎనేబుల్డ్ సాఫ్ట్‌వేర్ సూట్ ద్వారా ఆధారితమైన వివిక్త ప్రాసెస్ ఆటోమేషన్‌ను మెరుగుపరచడానికి రూపొందించబడిన వేరియబుల్ ఫ్రీక్వెన్సీ డ్రైవ్‌లు పిఎల్‌సిలు మరియు హెచ్‌ఎంఐల కొత్త పోర్ట్‌ఫోలియో విస్తృ విస్తరణలో భాగంగా, కంపెనీ ఆవిష్కరణలను పూణే మరియు నోయిడా నుండి భువనేశ్వర్, కోయంబత్తూర్ మరియు గౌహి వరకు 30కిపైగా నగరాలకు సూక్ష్మ మార్కెట్ క్లస్టర్‌లను లక్ష్యంగా చేసుకుంటోంది.

## తల్లికి వందనం అమలుతో వైకాపా చౌకబారు విమర్శలకు మంత్రి లోకేష్ చెక్ పెట్టారు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జూన్27, ప్రభాతవార్త:** మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయంలో జరిగిన ప్రభుత్వ దోపిడి, నియోజకవర్గానికి జరిగిన నష్టంపై చర్చించినట్లు ప్రత్తిపాటి తెలిపారు. యువగళం సమయంలో పలు సమస్యలను మంత్రి లోకేష్‌కు తెలిపినట్లు ప్రత్తిపాటి అన్నారు. అదే విధంగా కొండవీటి కోటను సందర్శించి దానిపై మీ ఆలోచనలు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి చారిత్రక, పర్యాటక కేంద్రంగా గుర్తింపు వచ్చేలా చూడాలని మంత్రి లోకేష్‌ను కోరినట్లు ప్రత్తిపాటి తెలిపారు. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడినవారు యధేచ్ఛగా కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. తప్పుచేసిన వారెవరైనా సరే న్యాయస్థానాల నుంచి తప్పించుకోలేరని, కాలాతీతమైనా ఖచ్చితంగా వైసిపి కాలకేయులకు తగిన శిక్షపడుతుందని మంత్రి లోకేష్ స్పష్టం చేసినట్లు ప్రత్తిపాటి తెలిపారు. తల్లికి వందనం పథకం అమలుతో వైసిపి చౌకబారు విమర్శలకు మంత్రి లోకేష్ చెక్ పెట్టారని ప్రత్తిపాటి తెలిపారు. కూటమి ప్రభుత్వ ఏడాదిపాలనలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని లోకేషకు తెలియచేసినట్లు ప్రత్తిపాటి తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగులో బాగంగా త్వరలో నియోజకవర్గంలో చేపట్టబోయే పలు అభివృద్ధి పనుల గురించి ఆయనతో చర్చించినట్లు ప్రత్తిపాటి తెలిపారు.



## నూతన పెట్రోల్ బంక్ ప్రారంభం

**బాపట్ల, జూన్27, ప్రభాతవార్త:** వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్ అందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. శుక్రవారం కర్లపాలెం రోడ్డులో ఎఫ్సీఐ గోడౌన్స్ ప్రక్కన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తనయుడు వేగేశన రాకేష్ వర్మ నూతన గాయత్రి పెట్రో పవర్ (పెట్రోల్ బంక్ ) ని బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు,చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజులు కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పేరుపేరునా ధన్య వాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో ఆర్.డి.ఓ. గ్లోరియా, ఎం.ఆర్.ఓ. సలీమా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,బిజెపి నాయకులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, పిట్టలవానిపాలెం మండల పార్టీ అధ్యక్షులు అఫ్జల్ మరియు తెలుగుదేశం,జనసేన, బిజెపి,నాయకులు,కార్యకర్తలు, బాపట్ల నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వైకాపా హయంలో ఆడుదాం ఆంధ్రా పేరిట భారీ అవినీతి - కూటమి ప్రభుత్వ హయంలో క్రీడలకు పట్టం

### -జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట, జూన్27, ప్రభాతవార్త:** ఐదేళ్ల వైసిపి పాలనలో అన్ని పథకాలలోనూ అవినీతి విలయతాండవం చేసిందని, ప్రజాధనాన్ని పార్టీ నేతలు లూఠీ చేశారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ విమర్శించారు. రాష్ట్రంలో గత వైసిపి పాలనలో జరిగిన ఆడుదాం ఆంధ్రా పేరుతో జరిగిన కుంభకోణంపై విజిలెన్స్ విచారణ ప్రారంభం కావడంతో అక్రమార్కుల గుండెలలో ఆలజడి ప్రారంభమైందని అన్నారు. పోటీల పేరిట రూ 150 కోట్లు ప్రజాధనం దుర్వినియోగం అయిందని బాలాజీ మండిపడ్డారు. సరైన శిక్షకులను నియమించకుండా, స్టేడియంలు నిర్మించకుండా చేశారని, అంతులేని అవినీతికి పాల్పడ్డారాన్నరు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాధనాన్ని వెలికితీయడానికి చర్యలు తీసుకున్నారని బాలాజీ వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో క్రీడాకారులకు సముచిత స్థానం కల్పించారని, ప్రతి గ్రామంలోనూ మైదానం ఏర్పాటుచేసి క్షేత్రస్థాయి నుంచి క్రీడలను అభివృద్ధి చేయనుందని వివరించారు. అమరావతిలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో క్రీడా నగరం స్థాపించి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఆంధ్రప్రదేశ్‌ను గమ్యస్థానంగా ప్రభుత్వం తీర్చనున్నదని బాలాజీ తెలిపారు.



## కామినేని వినోద్‌కుమార్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జూన్27, ప్రభాతవార్త:** మండలంలోని గంగన్నపాలెం గ్రామానికి చెందిన కామినేని వినోద్‌కుమార్ మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం గంగన్నపాలెంలోని వారి నివాసానికి వెళ్లి వినోద్‌కుమార్ భౌతికకాయానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, గట్టినేని రమేష్, కోడె మణి, గుంటు కోటి, మామిళ్లపల్లి చందు మరియు గ్రామ టిడిపి నాయకులు మరణించారు.



## జిల్లా వ్యవసాయశాఖ అధికారిగా జగ్గారావు బాధ్యతల స్వీకరణ

**నరసరావుపేట, జూన్ 27 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా వ్యవసాయశాఖ అధికారిగా ఎం.జగ్గారావు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన పల్నాడు జిల్లాకు వచ్చారు. కమిషనర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై రావడం జరిగిందని జగ్గారావు తెలియజేశారు. కాగా ఇప్పటివరకు జిల్లా వ్యవసాయశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మురళీ విధుల నుండి రిలీవ్ అయ్యారు. కమిషనర్ కార్యాలయానికి రిపోర్ట్ చేయాల్సిందిగా ఆయనకు ఆదేశాలు అందాయి. జిల్లాలో వ్యవసాయశాఖ ద్వారా రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తానని బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధికారి జగ్గారావు అన్నారు.



## కేరళ రాష్ట్రంలో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కపలవాయి

**నరసరావుపేట, జూన్ 27 ప్రభాతవార్త :** కేరళ రాష్ట్రంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న బంగారు, వజ్రాభరణాల ప్రత్యేక ఎగ్జిబిషన్‌ను రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ శుక్రవారం ప్రారంభించారు. కొచ్చిలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు నగలు, వజ్రాభరణాలకు సంబంధించి నూతన మోడల్స్ ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఎన్నో రాష్ట్రాల నుండి బంగారు వర్తకులు ఈ కార్యక్రమానికి హాజరై తమ ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచడం జరిగిందన్నారు. 27వతేదీ నుండి ప్రారంభమయ్యే ఎగ్జిబిషన్‌లో నగల ప్రదర్శన, అమ్మకాలు జరుగుతాయన్నారు. తనతో పాటు ఆ రాష్ట్ర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ఇటువంటి ఎగ్జిబిషన్‌ల వలన కొత్త మోడల్స్‌ను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం వ్యాపారులకు మంచి అవకాశంగా కపలవాయి విజయ్‌కుమార్ తెలియజేశారు.



## రాష్ట్ర ఫ్లోర్‌బాల్ జట్టుకు ఎంపికైన కెరిడ్జ్ విద్యార్థులు

**నరసరావుపేట టౌన్, జూన్ 27 ప్రభాతవార్త :** రాష్ట్ర ఫ్లోర్‌బాల్ జట్టుకు కెరిడ్జ్ విద్యార్థులు ఎంపికయ్యారు. వివరాలను పాఠశాల చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు శుక్రవారం తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ ఫ్లోర్‌బాల్ ఉమెన్ జట్టుకు తమ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని జుజ్జూరి ఉపగణ, ఎం.హర్షిణి, ఎన్.గురుహంసిని ఎంపిక కావడం జరిగిందన్నారు. జూన్ నెల 29 నుండి జూలై 1వ తేదీ వరకు గ్వాలియర్ (మధ్యప్రదేశ్)లో జరిగే జాతీయ 10వ ఫ్లోర్‌బాల్ ఫెడరేషన్ కప్ ఉమెన్ జట్టుకు తమ విద్యార్థినులు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ బర్నబాస్, ఫిజికల్ డైరెక్టర్ కిషోర్‌బాబు, పిఈటి శేషగిరిరావులు అభినందించారు.



## ప్రజలు నాణ్యమైన నూనె ఉత్పత్తులను వినియోగించు కోవాలి

**బాపట్ల, జూన్27, ప్రభాతవార్త:** ప్రజలు నాణ్యమైన నూనె ఉత్పత్తులను వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి అన్నారు. శుక్రవారం కర్లపాలెం మండలం యాజిలి గ్రామంలో పి.ఎం.ఎఫ్.ఎం.ఇ ఫుడ్ ప్రసాసింగ్ యూనిట్ ను జిల్లా



కలెక్టర్ జె.వెంకట మురళి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గానుగ ద్వారా ఉత్పత్తి చేసిన నూనెలు కల్తీ లేకుండా నాణ్యంగా ఉంటాయన్నారు. యాజిలి గ్రామంలో పి.ఎం.ఎఫ్.ఎం.ఇ పథకం క్రింద ఫుడ్ ప్రాసెస్సింగ్ యూనిట్ మంజూరు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. యూనిట్ పనితీరును సంతృప్తి కరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఉత్పత్తి చేసిన వంట నూనెను కలెక్టర్ కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

## సిమోత్ అభివృద్ధి కొరకు 2 కోట్లు మంజూరు

**బాపట్ల, జూన్27, ప్రభాతవార్త:** అడవి పంచాయతీ ఈపూరు పాలెం స్ట్రెయిట్ కట్ కాలువ సిమెంట్ కాంక్రీట్ పనులకు 2 కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జై వెంకట మురళి అన్నారు. శుక్రవారం అడవి పంచాయ తీలోని ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువను జిల్లా కలెక్టర్



జె. వెంకట మురళి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాదానికి కారణమైన భూమిపై కమిటీ ఏర్పాటు చేశామన్నారు.సి మోత్ అభివృద్ధి కొరకు 2 కోట్లు మంజూరు అయ్యాయన్నారు.సి మోత్ కాలువ వద్ద డ్రెజ్జింగ్ ద్వారా పూడిక వెలికితీత పనులు త్వరలో ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.సి మోత్ తీరా ప్రాంతంలో జెట్టి నిర్మాణం చేపడతామని చెప్పారు.జెట్టి నిర్మాణంతో మత్సకారులు పడవలు నిలుపుటకు సులువుగా ఉంటుందన్నారు.6నెలలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, తాసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నర్‌వీల్ క్లబ్‌కు బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డ్, ఎక్సలెంట్ సర్వీస్ అవార్డుతో పాటు మొత్తం 24 అవార్డులు

### -ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజని


**చిలకలూరిపేటటౌన్, జూన్27, ప్రభాతవార్త:** స్నేహం, సేవా అనే దృక్పదంతో ఇన్నర్‌వీల్ క్లబ్ పనిచేస్తుందని, ఆ దిశగానే క్లబ్ చిలకలూరిపేటలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజని తెలిపారు. శుక్రవారం క్లబ్




కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను ఇన్నర్‌వీల్ క్లబ్‌కు ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రికగ్నజైషన్ అవార్డు సెలబ్రేషన్ కార్యక్రమంలో చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్‌కు బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డ్, ఎక్సలెంట్ సర్వీస్ అవార్డుతో పాటు మొత్తం 24 అవార్డుల లభించాయని, డిస్ట్రిక్ట్ 315 చైర్మన్ ప్రేమలత చేతులమీదుగా ఈ అవార్డులను అందుకున్నట్లు ఆమె తెలిపారు. సంవత్సర కాలంలో 103 వివిధ సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ పలు అవార్డులతో పాటు ప్రశంసా పత్రాలను పొండటం జరిగిందని ఆమె వివరించారు. క్లబ్ ట్రెజరర్ పి రమాదేవికి కూడా సెలెబ్రేట్ స్టార్ ట్రెజరర్ అవార్డు అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ప్రారంభమైన ఎన్‌సిసి విభాగం

**నరసరావుపేట టౌన్, జూన్ 27 ప్రభాతవార్త :** ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం ఎన్‌సిసి విభాగాన్ని ప్రారంభించారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్, డైరెక్టర్ నాగోతు సబిత పాల్గొని మాట్లాడారు. 2025-26 విద్యా సంవత్సరానికి తమ విద్యార్థులు ఎన్‌సిసి క్యాడెట్స్‌గా శిక్షణ పొందేందుకు పలువురిని ఎంపిక చేయడం




జరిగిందన్నారు. విద్యార్థులకు శారీరక పరీక్షలు, మానసిక అర్హత, వ్రాతపరీక్షల ఆధారంగా ఎంపిక ప్రక్రియను సమర్ధవంతంగా పూర్తి చేశారని తెలిపారు. 23వ ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సిసి నుండి సుబేదార్ రవీంద్ర, హవల్దార్ షంషేర్‌సింగ్, ఎన్‌సిసి ఆఫీసర్ మేజర్ బి.ఎస్.ఆర్.కె.రాజు, భూపతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**బాపట్ల,జూన్27,ప్రభాతవార్త:** స్కిల్ డెవలప్మెంట్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అందుకు అనువైన స్థలం కావాలని అందుకు కలెక్టరేట్ ప్రాంగణంలో స్థలం అన్వేషణ చేస్తున్నట్లు బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్అన్నారు. శుక్రవారం బాపట్ల కలెక్టరేట్ ప్రాంగణంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనాల నిర్మాణానికి స్థలాన్ని అన్వేషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ముందుగా కౌన్సిలింగ్ సెంటర్, తరువాత



ట్రైనింగ్ సెంటర్, ఎం ఎస్ ఎం ఈ బ్యాంకు రుణాలను అందజేయడానికి ఒక కమిటీ ఉండు లాగున భవన సముదాయాలను నిర్మించాలని ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఆలోచనగా ఉన్నట్లు చెప్పారు.

# తురుమెళ్ల కాలువ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**రొంపిచర్ల, జూన్ 27 ప్రభాతవార్త :** మండలంలోని తురుమెళ్ల గ్రామ పరిధిలో ఉన్న మేజర్ కాలువ పనులను శుక్రవారం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్బాబు ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి అనేక కార్యక్రమాలను వివరించారు. కాలువల ఆధునీకరణ వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. తుమ్మచెట్లు, రబ్బరు చెట్లు వంటివి నీటి ప్రవాహానికి అడ్డుపడి చివరి భూములకు నీరు అందని పరిస్థితి నెలకొందన్నారు. అదే విధంగా రిటైనింగ్ వాల్స్, షట్టర్లు దెబ్బతిన్నాయన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల పాటు రైతుల గురించి పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాలువల ఆధునీకరణ కొరకు నిధులను విడుదల చేసి పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రారంభించామన్నారు. రైతులు బాగుంటేనే సమాజం బాగుంటుందని కూటమి ప్రభుత్వం నమ్మి వారి కోసం పని చేస్తుందన్నారు. రైతులకు రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని త్వరలోనే అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పి అధికారులు, మండలంలోని వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో సామూహిక సీమంతాలు

**నరసరావుపేట టౌన్, జూన్ 27 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని ఐఎంఏ భవనంలో శుక్రవారం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్బాబు, ఉమెన్ అండ్ చైల్డ్వెల్ఫేర్ పి.డి. ఉమాదేవి సీమంత కార్యక్రమాలకు హాజరయ్యారు. అదే విధంగా అంగన్వాడీ సెంటర్కు సంబంధించి ఇండక్షన్ స్టౌలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్బాబు మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కార్యకర్త తల్లిబిడ్డ ఆరోగ్యాన్ని సంరక్షించాలన్నారు. ప్రభుత్వం వారి సంక్షేమం కోసం తీసుకునే అన్ని చర్యలకు



సహకరించాలన్నారు. పోషక ఆహారాన్ని సమయానికి అందించాలన్నారు. వంట సామాగ్రిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

**స్వచ్ఛభారత్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ...**

స్వచ్ఛ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్బాబు ప్రకాష్నగర్లోని డిఎస్పీ బంగ్లా వద్ద నుండి నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రైన్లలో జరుగుతున్న సిల్ట్ తొలగింపు కార్యక్రమాన్ని పరిశీలించారు. కాలువలు పరిశుభ్రంగా ఉండాలని, డ్రైన్లలో ఎక్కడా సిల్ట్ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రజలు తమ వంతుగా వ్యర్థాలను, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులును కాలువలలో వేయవద్దని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ఆరోగ్య పథకం ఎల్ఏసి మెంబర్గా గుమ్మడి సీతారామయ్య చౌదరి

**గుంటూరు విద్య,జూన్ 27,ప్రభాతవార్త :** సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సిజిహెచ్ఎస్) లోకల్ అడ్వైజరీ కమిటీ సభ్యునిగా గుంటూరుకు



చెందిన విశ్రాంత సెంట్రల్ జిఎస్టీ సూపరింటెండెంట్ గుమ్మడి సీతారామయ్య చౌదరి ని నియమిస్తూ, సిజిహెచ్ఎస్ అడిషనల్ డైరెక్టర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవిలో ఆయన రెండేళ్ళ పాటు కొనసాగనున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల తరుపున నియిమితులైన సీతారామయ్య చౌదరిని శుక్రవారం సెంట్రల్ జిఎస్టీ కమీషనర్ సుజిత్ మల్లిక్ కన్నావారితోట లోని జిఎస్టీ భవన్లో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మల్లిక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య పరిరక్షణకు నాణ్యమైన వైద్యసేవలు అందేలా సీతారామయ్య చౌదరి కృషిచేయాలని సూచించారు. సిజిహెచ్ఎస్ ఎల్ఏసి మెంబర్ సీతారామయ్య చౌదరి మాట్లాడుతూ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్యభద్రతకు తనవంతు విశేషంగా కృషి చేస్తానన్నారు. సిజిహెచ్ఎస్లో సౌకర్యాల కల్పనకు పటిష్టమైన చర్యలు చేపడతామన్నారు. నగదు రహిత చికిత్సను పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని, ఎటువంటి ఆరోగ్య సమస్యలకైనా సిజిహెచ్ఎస్ వైద్య సదుపాయాన్ని అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. విశ్రాంత జీవితంలో సేవ చేసే భాధ్యత ఇచ్చిన సిజిహెచ్ఎస్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ రోహిణికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీతారామయ్య చైదరిని పుష్పగుచ్చాలతో పలువురు ఉద్యోగులు అభినందించారు. కార్యక్రమంలో ఏపి సెంట్రల్ జిఎస్టీ, పెన్షనర్ల సంఘ నేతలు టి.వివేకానంద, గద్దెతిలక్, పి.వి.సత్యనారాయణ, పి.కోటేశ్వరరావు, ఎన్ఎస్ నగేష్బాబు, కె.సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# 30న స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ జిల్లా స్థాయి సమావేశం



**గుంటూరు విద్య,జూన్ 27,ప్రభాతవార్త :** ఈనెల 30న స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ జిల్లా సమావేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఉదయం 10గంటలకు జరగనుందని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ తెలిపారు. స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ ను వివిధ జిల్లాల్లో మరింత బలోపేత దిశగా చేయడానికి, ఉమ్మడి గుంటూరు జిల్లాలోని నాయకత్వాన్ని మరింతగా బలపరచడానికి ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత పటిష్టంగా నడపటానికి కార్యకర్తలను నాయకులను సమాయత్తం చేయడానికి ఈ సమావేశంలో దిశా నిర్ధేశం చేయడం జరుగుతుందన్నారు. షెడ్యూల్డ్ కులాల ప్రజల ఆర్థిక సామాజిక సాంఘీకాభివృద్ధే ధ్యేయంగా స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ మొదటి నుండి ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఎస్సీల ఉప వర్గీకరణలో మాదిగ ప్రజలకు సామాజిక న్యాయం అందించడానికి స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. ప్రతి కార్యకర్త, నాయకులు ఈ విషయంలో క్రిందిస్థాయి నుంచి పోటారం చేశారని వారి సేవలు మరవలేనని ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. 30వ తేదిన జరిగే సమావేశానికి ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు హాజరు కావాలని, వారు సూచనలు సలహాలు ఇవ్వాలని ఏసుబాబు మాదిగ విజ్ఞప్తి చేశారు.

# సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో వీల్చైర్ అందజేత

**కారంపూడి, జూన్ 27 ప్రభాతవార్త:** స్థానిక శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో దివ్యాంగుడు అడ్డగిరి రుషికి వీల్చైర్ అందజేశారు. కార్యక్రమంలో కొల్లిపర వెంకట సుబ్బారావు, వెచ్చా వరలక్ష్మణరావు, తుమ్మేపల్లి నాగేశ్వరరావు, ఎస్వీఆర్ కృష్ణ, పయ్యావుల సోమయ్య, పూజల తులసి తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, జూన్ 27 ప్రభాతవార్త :** సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడును ఆయన ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణతో సిఎం చంద్రబాబునాయుడు ఆప్యాయంగా మాట్లాడారు. నియోజకవర్గానికి సంబంధించిన అంశాలను ఎమ్మెల్యే కన్నా సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళారు. యడ్లపాడు మండలంలో ఏర్పాటు చేసిన వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# రాష్ట్రంలో పరుగులు పెడుతున్న పారిశ్రామిక రంగం

**గుంటూరు క్రైమ్,జూన్ 26,ప్రభాతవార్త :** రాష్ట్రంలో నూతన పరిశ్రమల ఏర్పాటు దిశగా కూటమి ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఏపిఐడిసి కార్యాలయంలో చైర్మన్ దేగల



ప్రభాకర్ అధ్యక్షతన కార్పొరేషన్ బోర్డు సమావేశం నిర్వహించారు. సమావేశంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేస్తునందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్పొరేషన్ పురోగతి కోసం కావల్సిన సూచనలు చైర్మన్ సూచించారు. ఈ సందర్భంగా దేగల మాట్లాడుతూ నూతన పరిశ్రమల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం అనేక రాయితీలను కల్పిస్తుందన్నారు. ఏపిఐఐసి, ఎంఎస్ఎంఈ లతో సమన్వయం చేసుకొని పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎంఎస్ఎంఈ పార్కులను అభివృద్ధి చేసేందుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు పెద్దఎత్తున తరలివస్తున్నారన్నారు. సంస్థాగతంగా ఉన్నటువంటి సమస్యలను అధిగమించి కార్పొరేషన్ను ముందుకు తీసుకెళ్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారన్నారు. కార్పొరేషన్కు ప్రస్తుతం తగినంత సిబ్బంది కూడా లేరని, ఉద్యోగులను త్వరితగతిన భర్తీ చేస్తామన్నారు. కార్పొరేషన్ ను సంస్థాగతంగా బలోపేతం చేస్తూ, రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి తగిన ప్రాతిపదికతను భర్తీ చేస్తామన్నారు.

# ఆకట్టుకున్న ఢిల్లీ పబ్లిక్స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన


**గుంటూరు విద్య,జూన్ 27,ప్రభాతవార్త :** అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవంలో డిపిఎస్ అమరావతి విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఢిల్లీ పబ్లిక్ స్కూల్, అమరావతి విద్యార్థులు గుంటూరులోని శ్రీకన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే హానికారక ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు




మరియు యువతను తప్పుదారుల్లో కి వెళ్ళకుండా అరికట్టేందుకు రాష్ట్రస్థాయిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా డిపిఎస్ అమరావతి విద్యార్థులు "మన ఎంపిక" అనే శీర్షికతో ఒక నాటక ప్రదర్శన మరియు నృత్య ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనలో మత్తు పదార్థాల వినియోగం వల్ల ఏర్పడే నష్టాలు, వాటి వలన జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం వంటి అంశాలు హృద్యంగా చూపించారు. ఈ ప్రదర్శనల్లో సమకాలీన, సృజనాత్మక ఆలోచనలు ప్రేరేపించే అంశాలు ప్రముఖుల ప్రశంసలు అందుకున్నాయి. ఇది పాఠశాల అందిస్తున్న మౌలిక విలువల ఆధారిత విద్యకు, సమాజం పట్ల బాధ్యతతోకూడిన దృక్పదానికి ప్రతిబింబంగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కలెక్టర్, డిఈవో, ఎంఈఓ, ఎమ్మెల్యేలు హాజరై విద్యార్థుల ప్రతిభా పాటవాలను అభినందించారు. ఇది డిపిఎస్ అమరావతికి గర్వకారణమైన క్షణం, ఎందుకంటే మా విద్యార్థులు కళారూపంలో మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన కల్పించి చైతన్యం నింపే సందేశాన్ని అందించారు.

# న్యాయవాదులపై పోలీసుల దాడికి ఖండన

**సత్తెనపల్లి, జూన్ 27 ప్రభాతవార్త :** న్యాయవాదులపై పోలీసుల దాడిని ఖండిస్తూ శుక్రవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి



అజయ్కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. న్యాయవాదులు విధులను బహిష్కరించారు. మచిలీపట్నంలో డిఎస్పీ రాజు న్యాయవాదిని ధూషించి దాడి చేయడాన్ని ఖండించారు. కార్యక్రమంలో న్యాయవాదులు కళ్ళం వీరభాస్కరరెడ్డి, జానీఖాజావలి, ఏవి కృష్ణారెడ్డి, దివ్వెల శ్రీనివాసరావు, చావా బాబూరావు, బి.రామిరెడ్డి, ఎం.ఏడుకొండలు, తవ్వా హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి : నగర మేయర్

గుంటూరు తూర్పు, జూన్ 27 (ప్రభాతవార్త) : నగర శివారు ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని నగర మేయర్ అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో రూ.1.39కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు నియోజకవర్గంలో 20,22వ డివిజన్లలో వివిధ అభివృద్ధి



పనులకు ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలో కుల, మత పార్టీలకతీతంగా వివిధ అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామన్నారు. శివారు ప్రాంతాల్లో చీకటి పడితే అసాంఘీక కార్యకలాపాలు జరుగుతున్నాయని, ఫిర్యాదులు అందుతున్నాయని, వాటిని అరికట్టేందుకు నిరంతరం నిఘా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గుంటూరు నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గుంటూరు నగరంలో అభివృద్ధి పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నామని, స్థానిక ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనల మేరకే అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. గుటూరు నగరం రాజధాని అమరావతి పరిధిలో ఉన్నందున భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో పారిశుద్ధ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపించి రోడ్లపై చెత్త పేరుకుపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. పనులు చేస్తున్న గుత్తేదార్లు పనులను నిర్ధేశిత సమయంలో నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గేదెల నాగరంగమణి, నిమ్మల వెంకట రమణ, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, సచివాలయాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గృహాల్లో నివాసం లేకుంటే ప్రభుత్వ సంకల్పం ఎలా నెరవేరుతుంది?

## టిడ్కో గృహాల సమీక్షా సమవేశంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జూన్27,ప్రభాతవార్త:** టిడ్కో గృహాల లబ్దిదారులు వాటిలో ఎందుకు నివాసం ఉండటంలేదని, పట్టణ పరిధిలోని పేదలకోసం గతంలో టిడిపి ప్రభుత్వం 4,512 ఇళ్ల నిర్మించి మౌలిక వసతులు కల్పించినా ఇప్పటికి 3,300 గృహాలు ఖాళీగా ఉండటం ఏమిటని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు



ప్రత్తిపాటి పుల్లారావు పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధికారులను ప్రశ్నించారు. గురువారం స్థానిక పురపాలక సంఘంలో టిడ్కో గృహాలపై ప్రత్తిపాటి ప్రత్యేక సమీక్షా సమావేశం అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం లక్షలు వెచ్చించి నిర్మించిన ఇళ్లలో ఉండటానికి గతంలో రిజిస్ట్రేషన్లు చేయించుకున్నవారంతా ఎందుకు నివాసం ఉండటంలేదో వారినే అడిగి తెలుసుకోవాలని, వారు నివాసానికి విముఖతగా ఉంటే ఆ గృహాలను ఇతరులకు కేటాయించాలని ప్రత్తిపాటి అధికారులను ఆదేశించారు. అన్ని మౌళిక వసతులు కల్పించినప్పటికి ఇళ్లు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిలో లబ్దిదారులు నివాసం లేకపోతే ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయినట్లేనని ప్రత్తిపాటి అన్నారు. ఈ సమస్య ఒక్క చిలకలూరిపేటకు పరిమతం కాలేదని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. టిడ్కో గృహాల సద్వినియోగంపై ముఖ్యమంత్రితో చర్చిస్తానని తెలిపారు.

**మెప్మా సిబ్బందిని, డ్వాక్రా మహిళను బెదిరించి డబ్బులు కాజేసిన అవినీతి చరిత్ర గత పాలకులది : ఎమ్మెల్యే ప్రత్తిపాటి**

టిడ్కో గృహాలపై సమీక్ష అనంతరం ప్రత్తిపాటి మెప్మా సిబ్బందికి ట్యాబ్లు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రి మెప్మా సిబ్బందిని, డ్వాక్రా మహిళలను కూడా దోచుకున్నారని విమర్శించారు. గ్రూప్ సభ్యులను భయపెట్టి వారినుంచి అన్యాయంగా రూ1000 నుంచి రూ 6వేల వరకు వసూలు చేశారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. రెన్యువల్స్ ముసుగులో మెప్మా సిబ్బందిని, డ్వాక్రా మహిళను ప్రలోభపెట్టి వారినుంచి అందినకాడికి అడ్డగోలుగా అవినీతికి పాల్పడిన చరిత్ర గత పాలకులకే దక్కిందని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో టిడ్కో సిఈ, మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, అర్బన్ సిఐ పి రమేష్, గోల్డ్ శ్రీను, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ఖాన్, మద్దుమాల రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్తో యువత జీవితాలు నాశనం చేసింది : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,జూన్27,ప్రభాతవార్త:** గత ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్కు యువతను బానిసలుగా చేసి వారి జీవితాలు నాశనం చేసిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్విభాగం చేపట్టిన ర్యాలీలో ప్రత్తిపాటి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు భాద్యతలు చేపట్టిననాటి నుంచి ఈగల్ వ్యవస్థ ఏర్పాటుతో పాటు ప్రత్యేక బృందాల ఏర్పాటుతో ఎక్కడా డ్రగ్స్ కనిపంచకుండా చేశారని ప్రత్తిపాటి తెలిపారు. యువత భవిష్యత్కు ప్రాధాన్యత ఇస్తూ మెగా డిఎస్సీని అమలు చేసారని అన్నారు. మాదకద్రవ్యాల వాడకం, విక్రయాల వల్ల జరిగే నష్టాలను, అనర్థాలను యువతకు తెలియచేసేందుకే పోలీస్శాఖ ర్యాలీ చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సిఐ పి రమేష్, ఎస్ఐలు చెన్నకేశవులు, మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ఖాన్, మద్దుమాల రవి, గోల్డ్ శ్రీను, జాలాది సుబ్బారావు, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెదనందిపాడులో భగవాన్ శ్రీ సత్యసాయి ప్రేమప్రవాహినిరథంకు ఘన స్వాగతం


**పెదనందిపాడు జూన్ 27 (ప్రభాతవార్త):** శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా భారతదేశంలో నీ అన్ని రాష్ట్రాలలో ఆరు శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవహినీ రథాలు తో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం



పెదనందిపాడు పోలేరమ్మ తల్లి గుడి వద్దకు చేరుకున్న శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథానికి పెదనందిపాడు శ్రీ సత్య సాయి భజన మండలి అధ్యక్షులు బిఎస్ఆర్ ఆంజనేయలు ఆధ్వర్యంలో పలు భజనల సమాజాల వారు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉప్పలపాడు శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ బొగ్గవరపు రవీంద్రబాబు మాట్లాడుతూ. మన రాష్ట్రంలో తిరుగుతున్న శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథం బుధవారం గుంటూరు జిల్లా లో ప్రవేశించిందని ఈరోజు ఉదయం పెదనందిపాడు మండలంలోని జరుగుల వారి పాలెం నుండి ప్రచారం ప్రారంభమై ఉప్పలపాడు. అన్నవరం. పాలపర్రు. పెదనందిపాడు .కొప్పర్రు .పెద్ద గొట్టిపాడు. గనకపూడి. పత్తిపాడు. పాత మల్లయ్య పాలెం మీదగా పొన్నూరు నిడుబ్రోలు వెళ్లి ఈ రాత్రికి బాపట్ల జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. నవంబర్ 23 శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాల నాటికి ఈ ప్రచార రథాలన్నీ పుట్టపర్తి చేరుకుంటాయన్నారు. శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథానికి స్వాగతం పలికిన వారిలో. మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ. సాయి మందిర్ నిర్వహణ కమిటీ కార్యదర్శి అరవపల్లి రామ సుబ్బారావు. బండారు రాంబాబు. రాజు. బాబు.శ్రీ సత్య సాయి భజన సమాజం సభ్యులు ధనలక్ష్మి. పద్మ .రాజ్యలక్ష్మి .నాగలక్ష్మి. చంద్రిక. సీతామహాలక్ష్మి. కళావతి. తదితరులు భజన సమాజముల వారు పాల్గొన్నారు.

# చీమలపాడు జడ్పీ హైస్కూల్ ఎస్పిఎల్గా ఆఫ్రీద్ కరీమున్నీసా ఎన్నిక

**ఎ కొండూరు, జూన్ 27, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం చీమలపాడు జడ్పీ హైస్కూలు స్కూల్ పీపుల్ లీడర్ (ఎస్పిఎల్)గా బాయ్స్ తరపున షేక్ ఆఫ్రిద్, గర్ల్స్ తరపున షేక్ కరీమున్నీసా పదవ తరగతి విద్యార్థి విద్యార్థిని ఎన్నికైనట్లు హెచ్ఎం ఆర్ హైమేశ్వరరావు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో హైమేశ్వరరావు, సిబ్బంది కోఆర్డినేషన్తో తమ వంతు కృషి చేసి హైస్కూలుకు గ్రామానికి మంచిపేరు తెస్తామని ఆఫ్రీద్, కరీమున్నిసా అన్నారు.



# జైబావి సాయిబాబా గుడి రోడ్డు వద్ద ప్రయాణీకుల ట్రాఫిక్ కష్టాలు

**ఎ కొండూరు, జూన్ 27, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా తిరువూరు టౌన్ బోసుబొమ్మ సెంటర్ నుండి జైబావి సెంటర్, సాయిబాబా గుడి రోడ్డు మీదుగా వన్వే బస్టాండ్కు వెళ్లే బస్సులకు జైబావి సెంటర్ సాయిబాబా గుడికి వెళ్లే రోడ్డు వద్ద వాహనాల ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండడంతో బస్సుల్లో బస్టాండ్కు వెళ్లే ప్రయాణీకులు ఈ ట్రాఫిక్ రద్దీ వల్ల బస్టాండ్కు చేరుకోటానికి తీవ్ర అసౌకర్యం జాప్యం జరుగుతుందని పలువురు ప్రయాణీకులు ఆరోపించారు. ఈ వన్వే రోడు ఒక్క బోసుబొమ్మ వద్ద ట్రాఫిక్ కానిస్టేబుల్ తప్ప జై భావి సెంటర్, సాయిబాబా గుడికి వెళ్లే రోడ్డు వద్ద ట్రాఫిక్ కానిస్టేబుళ్లను నియమించి తమ ట్రాఫిక్ కష్టాలను తొలగించి బస్సుల్లో ప్రయాణం ఇబ్బంది అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకొని ఆదుకోవాలని పలువురు ప్రయాణీకులు తిరువూరు సిఐ, ఎస్సైకి విజ్ఞప్తి చేశారు.

# ఫస్ట్ ఇంటర్ అడ్మిషన్ల సీట్లు భర్తీ

**ఎ కొండూరు, జూన్ 27, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాల / కళాశాలలో ఫస్ట్ ఇంటర్ ప్రదేశం కొరకు ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయ అధికారి మురళీకృష్ణ స్థానిక గురుకులం ప్రిన్సిపాల్ కె.సిద్దయ్య ప్రత్యక్ష పర్యవేక్షణలో స్పాట్ అడ్మిషన్స్ ప్రక్రియ నిర్వహించారు. ఫస్ట్ ఇంటర్ జెపిసి ఎంపిసిలో ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీచేసినట్లు మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ సిద్దయ్య తెలిపారు.

# థైరాయిడ్ కంటి వ్యాధిపై అప్రమత్తత అవసరం

**విజయవాడ, జూన్ 27, ప్రభాతవార్త :** థైరాయిడ్ అనగానే జుట్టురాలడం శరీర బరువుకు సంబంధించిన సమస్యలు శక్తిస్థాయిలు హార్మోన్ల అసమ తుల్యత లాంటి ప్రభావాలు మాత్రమే మనకు తెలుసని ఈ వ్యాధి కంటిని కూడా ప్రభావితం చేస్తుందని ఎల్విపిఈ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఎం సంజన తెలిపారు. ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ థైరాయిడ్ కంటి వ్యాధి అనేది థైరాయిడ్ గ్రంథులు సరిగా పనిచేయని వారిలో హైపర్ థైరాయిడిజం (ఓవర్ యాక్టివ్ థైరాయిడ్) ఉన్నవారిలో సర్వసాధారణంగా కనిపించే రుగ్మత అన్నారు.




# 30న జయప్రద ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం


**వత్సవాయి, జూన్ 27, ప్రభాతవార్త :** ఈ నెల 30న జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహణ మండల కేంద్రమైన వత్సవాయిలో సోమవారం నాడు జిల్లా పరిషత్ హైస్కూలులో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం జరుగనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ టిడి జనార్ధన్ తెలిపారు. నేత్ర వ్యాదుల వారికి కంటిపరీక్షలు చేసి లోపాలు ఉన్నవారికి ఉచిత కళ్లజోళ్లు, శుక్రముల ఆపరేషనులు, మోకాళ్లు కీళ్ల నొప్పులకు సంబంధించిన ఆర్థోపెడిక్ శిబిరం, చెవి ముక్కు గొంతు సమస్యలకు ఈఎన్టి సేవలు, స్కూలు పిల్లలకు గ్రామ ప్రజలకు జనరల్ వైద్య పరీక్షలు షుగరు రక్త పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందిస్తారని ఈ అవకాశాన్ని చుట్టుపక్కల గ్రామ ప్రజలు వినియోగించుకున్నారని ఇప్పటికే జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత వైద్య పరీక్షలు నిర్వహించి తగు వైద్య చికిత్సలు అందించినట్లు ఆయన తెలిపారు.

# సరిహద్దు ఉద్రిక్తతల కట్టడికి కొత్త ఫార్ములా

## 4 అంశాలతో రూపొందించిన భారత్ రక్షణమంత్రి రాజ్‌నాథ్ చైనా రక్షణమంత్రితో భేటీ



**బీజింగ్,జూన్ 27:** భారత్-చైనాల సరిహద్దు ఉద్రిక్తతల సమస్యలు పరిష్కారం కోసం ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నాలుగు అంశాల ఫార్ములాను ప్రతిపాదించారు. 2024లో కుదిరిన బలగాల ఉపసంహరణకు కట్టుబడి ఉండటం, ఉద్రిక్తతలను తగ్గించేందుకు నిరంతర ప్రయత్నాలు, సరిహద్దుల గుర్తింపు నిర్ధారణ లక్ష్యాలను సాధించేందుకు చర్చలు విభేదాలను తొలగించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతంచేసే దిశగా ప్రత్యేక ప్రతినిధుల వ్యవస్థను కొనసాగించడం వంటి నాలుగు అంశాలతో రాజ్‌నాథ్ ఈప్రణాళికను సూచించారు. ఈ విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా పాక్‌ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం అంశాన్ని కూడా రాజ్‌నాథ్ ప్రస్తావించారు. ఉగ్రవాదాన్ని అడ్డుకునేందుకే తాము ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టామని చైనా రక్షణమంత్రి డాంగ్‌జంగ్‌తో ఆయన చెప్పారు. తన భేటీకి సంబంధించిన చిత్రాలను ఆయన ఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. చైనా రక్షణమంత్రితో జరిగిన సమావేశం ఫలప్రదం అయిందన్నారు. ఆరేళ్ల తర్వాత కైలాస మానస సరోవర యాత్రనుచైనా పునఃప్రారంభించడంపై ఆయన ఆనందం వ్యక్తంచేసారు. ఈ సందర్భంగా బీహార్‌ప్రత్యేక మదుబని పెయింటింగ్‌ను చైనా మంత్రికి రాజ్‌నాథ్ కానుకగా అందించారు. షాంఘై సహకార సంస్థ సభ్యదేశాల రక్షణమంత్రుల సదస్సులో పాల్గొనేందుకు రాజ్‌నాథ్‌చైనాలోపర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సదస్సు అనంతరం ఆయన మాట్లాడుతూ జాయింట్ డాక్యుమెంట్‌లో పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం, పహల్గాం ముష్కరదాడులను మచ్చుకైనా ప్రస్తావించకపోవడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. ఉమ్మడిప్రకటనపై సంతకం చేసేందుకు నిరాకరించారు. దీనితో సంయుక్త ప్రకటన లేకుండానే చర్చలు ముగిసాయి. గత డిసెంబరులోనే భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్ బీజింగ్‌లో పర్యటించారు. అక్కడ ఉన్న భద్రతా సలహాదారు విదేశాంగమంత్రి ప్రత్యేకప్రతినిధి వాంగ్‌యీతో చర్చలు జరిపి సరిహద్దు సమస్య లపైనే ఎక్కువ ఫోకస్ పెంచారు. ఆ తర్వాత చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని నరేంద్ర మోడీ 2023అక్టోబరులో కజాన్‌లో జరిగిన సదస్సులో కలిసి చర్చలు జరిపారు. దేప్‌సాంగ్, డెమ్‌చోక్‌ల నుంచి బలగాల ఉపసంహరణకు అంగీకరించిన రెండురోజుల తర్వాతనే వీరి భేటీ అప్పట్లో జరి గింది.ఇదిలా ఉండగా చైనాలోని క్వింగ్డావ్ నగ రంలో జరిగిన షాంఘైసహకారసంస్థ సభ్యదేశాల రక్షణ మంత్రుల సమావేశానికి హాజరయిన ఇతర దేశాలు ఉజ్బెకిస్తాన్, కజకిస్తాన్, తజకిస్తాన్, భారత్‌లతో వేరువేరుగా చైనా రక్షణమంత్రి డాంగ్‌జంగ్ అంతర్జాతీయ భౌగోళిక, ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిపారు.



# మా విధుల్లో 80% ప్రాధాన్యేతర పనులకే

## లింక్డ్‌ఇన్‌లో సీనియర్ ఐఎఎస్ సుదీర్ఘ పోస్టు

**జైపూర్,జూన్ 27:** భారత పరిపాలనా వ్యవస్థలో కీలకమైన ఐఏఎస్ అధికారుల పనితీరుపై ఓ సీనియర్ అధికారి చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఐఏఎస్ అధికారులు తమ పని సమయంలో 80శాతానికి పైగా తమ విభాగానికి ఏమాత్రం సంబంధం లేని పనులకే కేటాయించాల్సి వస్తోందని రాజస్థాన్ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి అజితాభ్ శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిపాలనా సంస్కృతిపై ఆయన చేసిన ఈ విమర్శలు బ్యూరోక్రసీలో అంతర్గత చర్చకు దారితీశాయి. రాజస్థాన్ కేడర్‌కు చెందిన 1996 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన అజితాభ్ శర్మ, ఇటీవల ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన తన లింక్డ్ఇన్ ఖాతాలో ఓ సుదీర్ఘ పోస్టు పెట్టారు. "మా పనిలో 80 శాతానికి పైగా సమయం అన్ని శాఖల అధికారులు హాజరయ్యే సాధారణ సమావేశాలు, మానవ వనరుల సమస్యలు, కోర్టు కేసులు, సమాచార హక్కు చట్టం కింద వచ్చే దరఖాస్తులు, పత్రికల్లో వచ్చిన వార్తలకు జవాబులు ఇవ్వడం, సాధారణ ఉత్తర ప్రత్యుత్తరాలు, వివిధ రకాల నివేదికలు తయారు చేయడానికే సరిపోతోంది. నేను దీనిని నాన్‌కోర్ వర్క్ (ప్రధానంకాని పని) అని పిలుస్తానని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. పరిపాలనలో అన్ని పదవులు, బాధ్యతలు ఒకే రకమైన సవాళ్లతో కూడుకున్నవి అనే వాదనను ఆయన తోసిపుచ్చారు. ఐఏఎస్‌లో అన్ని బాధ్యతలు ఒకే స్థాయిలో ఉంటాయన్న ఆలోచనతో నేను ఎప్పుడూ ఏకీభవించలేను. బహుశా మనం పనిచేసే పరిపాలనా సేవల సాధారణ స్వభావం వల్ల ఈ అభిప్రాయం ఏర్పడి ఉండవచ్చని ఆయన విశ్లేషించారు. ఈ రకమైన ఆలోచనావిధానం వల్ల అధికారులు తమ శాఖాపరమైన లక్ష్యాలపై దృష్టి సారించలేకపోతున్నారని, కేవలం పరిపాలనాపరమైన లాంఛనాల్లో చిక్కుకుపోతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.

# న్యాయవిద్యార్థినిపై అత్యాచారం కేసులో ముగ్గురు అరెస్టు, వీరిలో ఒకరు టిఎంసివిపి కార్యదర్శి



**కోల్‌కత్తా,జూన్ 27:** దక్షిణ కోల్‌కత్తా లాకళాశాల విద్యార్థిని అత్యాచారంకేసుకు సంబంధించి ఇప్పటివరకూ ముగ్గురిని అరెస్టుచేసినట్లు పోలీసులు వెల్లడించారు. కస్బాలో ఉన్న లాకళాశాల విద్యార్థినిని క్యాంపస్‌లోనే మూకుమ్మడి అత్యాచారం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. రాత్రి 7.30 గంటలనుంచి 10.50 గంటలమధ్య ఈ అకృత్యం నడిచిందని అన్నారు. ఫిర్యాదుల ఆధారంగానే ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసారు. వీరిలో ఒకరు లాకళాశాల మాజీ విద్యార్థి, మరో ఇద్దరు ఇదే సంస్థలో థర్డ్ సెమిస్టర్ చదువుతున్నవారు కావడం గమనార్హం. నిందితుల్లో ఇద్దరిని గురువారం సాయంత్రం అరెస్టుచేస్తే మూడో వ్యక్తిని అర్ధరాత్రివేళలో అరెస్టుచేసినట్లు చెప్పారు. పోలీసులు మనోజిత్ మిశ్రా(31) మొదటి ముద్దాయి అని తెలిపారు. జైబ్ అహ్మద్(19), ప్రమిత్ ముఖోపాధ్యయ్(20)లు మిగిలిన ఇద్దరు నిందితులని తెలిపారు. మిశ్రా టిఎంసి విద్యార్థి విభాగంలో కొనసాగుతున్నట్లు కూడా తేలింది. దీనితో ఈ సంఘటనకు రాజకీయ రంగు కూడా పులుముకుంది. దక్షిణ కోల్‌కత్తా జిల్లాకకు తృణమూల్‌విద్యార్థి విభాగం ఆర్గనైజేషనల్ కార్యదర్శి అని ఫేస్‌బుక్ ప్రొఫైల్‌లో పెట్టుకున్నాడు. అంతే కాకుండా ఆలిపూర్‌కోర్టులో క్రిమినల్ లాయర్‌గా ప్రాక్టీసుచేస్తున్నట్లు తేలింది. టిఎంసిపి రాష్ట్ర అధ్యక్షుడు తృణంకూర్ భట్టాచార్య మాట్లాడుతూ ఎవరు మా విభాగంనుంచి ఈ సంఘటనలో ప్రమేయం ఉందని తేలినా మేం కఠిన చర్యలకు డిమాండ్‌చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతం ఆరోపణలున్న వ్యక్తి మా విభాగంతో ఎలాంటి సంబంధంలేదని ఈ ఆరోపణలు నిజమైతే టిఎంసిపి నూరుశాతం న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు డిమాండ్ చేస్తుందన్నారు. బెంగాల్ ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి మాట్లాడుతూ ఇది కేవలం నేరం మాత్రమే కాదని, విద్యాసంస్థల్లో టిఎంసి నేతల అవినీతి, అక్రమ కార్యకలాపాలు ఎలా ఉన్నాయో తెలియచేస్తోందన్నారు. ఇలాంటి అకృత్యాలను విద్యాసంస్థల్లోకి అనుమతించకూడదని సమాజానికి సిగ్గుచేటని అన్నారు. తృణమూల్ విద్యార్థి నాయకులు పదేపదే ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. అరెస్టు చేసిన ముగ్గురినీ ఆలిపోర్ కోర్టులో హాజరు పరిచారు. 14 రోజుల పోలీస్ కస్టడీకి కోరితే కోర్టు వారిని మంగళవారం వరకూ పోలీస్ కస్టడీకి ఆదేశించింది. కోల్‌కత్తా మేయర్ ఫిర్హాద్ హకీమ్ మాట్లాడుతూ పోలీసులను సమగ్ర నివేదిక కోరామని ఆ తర్వాతే స్పందిస్తామని చెప్పా రు. ఏడాదిక్రితమే రాధాగోవిందకర్ వైద్యకళాశాల ఆసుపత్రిలో పిజిమెడికోపై అత్యాచారం జరిగిన సంఘటన తర్వాత మళ్లీ ఇలా లా విద్యార్థిని సామూహిక అత్యాచారానికి గురైంది.

# వరదల్లో కొట్టుకుపోయిన ఐదు మృతదేహాలు వెలికితీత

## హిమాచల్‌లో కుంభవృష్టి, భారీగా వరదలు



**సిమ్లా,జూన్ 27:** హిమాచల్‌ప్రదేశ్‌లోని కంగ్రా, కుల్లూ వ్యాలీల్లో సంభవించిన ఆకస్మిక వరదల్లో కొట్టుకుపోయిన వ్యక్తుల ఆచూకీ గాలింపుచేస్తున్న ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు ఐదు మృతదేహాలను వెలికితీసాయి. ఉరుములు మెరుపులతోపాటు కుంభవృష్టి సంభవించడంతో కాంగ్రా, కుల్లు జిల్లాల్లో భారీ ఎత్తున ప్రవాహం కాలనీలను ముంచెత్తింది. హైడ్రోప్రాజెక్టుకు సైతం వరదలు సంభవించడంతో కొంత వరదనీటిని బయటికి వదిలివేయాల్సి వచ్చింది. ఇప్పటికీ ముగ్గురు ఆచూకీ తెలియాల్సి ఉంది. కుల్లుజిల్లాలోని రెహ్లా బిహాల్‌నుంచి మిస్ అయిన ముగ్గురు వ్యక్తుల ఆచూకీ కోసం విస్తృత గాలింపు జరుపుతున్నారు. ఛాంబాజిల్లాలో గాలింపు బృందాలు సమీపంలోని అటవీప్రాంతంనుంచి 13 మంది చిక్కుకున్నట్లు తేలింది. వారిలో ఐదుగురు కొండలవైపు పరుగులుతీసారు. మిగిలిన వారు వరదనీటిలో కొట్టుకునిపోయినట్లు తేలింది. వరదలు వస్తున్నాయని పెద్దగా అరుస్తూ ముందునుంచే ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని అందువల్లనే లోతట్టుప్రాంతాల వాసులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లగలిగారని దయా కృష్ణన్ అనే కార్మికుడు తెలిపాడు. ప్రాజెక్టువద్ద పనులను వరదల కారణంగా సస్పెండ్‌చేసారని అందువల్ల అందరం సురక్షిత ప్రాంతాలకువెళ్లిపోయామన్నారు. కొందరు తాత్కాలిక షెడ్లలోనే బసచేస్తున్నారని, మనుని ఖాద్ వంటి సమీప డ్రైన్లనుంచి వరదనీటిని వదిలివేసారని, ఈ నీటిలోనే కొందరు కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. ఎన్డీఆర్‌ఎఫ్ కమాండెంట్ బల్జిందర్‌సింగ్ మాట్లాడుతూ ప్రాజెక్టుసైట్‌నుంచి కొట్టుకుపోయినవారి ఆచూకీకోసం చూస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే ధర్మశాల బిజెపి ఎమ్మెల్యే ఉధీర్‌శర్మ ఈ వరదప్రాంతాల వాసులకోసం షెల్టర్లను ఏర్పాటుచేసామని అందువల్ల ఎవ్వరూ కూడా పరుగులు తీసే అవసరం లేదని వెల్లడించారు.

# మహాకూటమి సిఎం అభ్యర్థిగా ఆర్జేడి అధినేత తేజస్వియాదవ్..

## తేల్చిచెప్పిన కాంగ్రెస్ నేత కన్హయ్యకుమార్



**న్యూఢిల్లీ,జూన్ 27:** మహాఘటబంధన్ నుంచి బీహార్‌ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వియాదవ్ ఉంటారని అందులో ఎలాంటి అనుమానం లేదని కాంగ్రెస్ నాయకుడు కన్హయ్యకుమార్ ప్రకటించారు. మా కూటమికి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసే సంఖ్యాపరమైన సీట్లు లభిస్తాయన్నారు. బిజెపికి ఛాన్స్ రాగానే ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను మార్చి తమ పార్టీ నేతను సీఎం కుర్చీలో కూర్చోబెడుతుందని అన్నారు. ముందు ప్రాంతీయ పార్టీ మద్దతు తీసుకుంటుందని, రానురాను ఆ పార్టీని తరిమేస్తుందని, ఇక రానున్న కాలంలో నితీష్‌కు, ఆయన పార్టీకి అదే గతిపడుతుందని హెచ్చరించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు అనివార్యమని, ప్రజలు మార్పు కోరుతున్నారని, ఖచ్చితంగా ఈ సారి మహా కూటమి గెలుస్తుందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఆపరేషన్ సింధూర్ అస్త్రంగా వాడినా ప్రజలు స్వాగతించరని, సింధూర్ ఒక దేశ భద్రతకు సంబంధించిన అంశమని, ఎన్ని కల్లో రాజకీయం చేయకూడదన్నారు. సీనియర్లనున నిర్లక్ష్యంచేస్తున్నారన్న విమర్శలపై కన్హయ్య కుమార్ స్పందిస్తూ ఒక కారునే తీసు కోండి క్లచ్ తోపాటు బ్రేక్, వెనుక అద్దం కూడా ముఖ్యమని అదిచోదక శక్తిఉన్నవాడే నాయ కుడవుతాడని అన్నారు. వికాస్‌సీల్ ఇన్‌సాన్‌పార్టీ మహాకూటమి లో భాగస్వామి అని ప్రతి ఒక్కరు కీలకపాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. కూటమిలోని అన్ని పార్టీలో అసెంబ్లీలోని 243 సీట్లకు కూడా పోటీ చేయవచ్చని కాంగ్రెస్ పార్టీకూడా పోటీ చేస్తుందన్నారు. ఆర్జేడి, కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, సహాని పార్టీ కూడా ఎన్నికల్లో పోటీచేస్తుందని స్పష్టంచేసారు. ఈపార్టీలన్నీ సమిష్టిగా 243 స్థానాల్లో ఉంటాయన్నారు. ఎవరికి భారీస్థాయి మెజార్టీ వస్తుందో రాష్ట్ర బాధ్యతలు వారికే వెళతాయని కుమార్ అన్నారు. ఆర్జేడి ఎక్కువస్థానాల్లో పోటీచేస్తుందని, ఎక్కువ సీట్లు గెలుస్తుందని, అందువల్ల సీఎం పదవి అడిగే హక్కు వారికి ఉంటుందని అందులో ఎలాంటి సందేహంలేదన్నారు. ఎటొచ్చీ ఎన్డీయేలోనే సందేహం వస్తోందని సీఎం అభ్యర్థిగా నితీష్ ఉంటారా లేక బిజెపి నాయకుడెవరైనా ఉంటారా అన్నది ఎన్డీయే తేల్చిచెప్పలేకపోతోందని విమర్శించారు. ప్రశాంత్‌కిశోర్ జనసురాజ్‌పార్టీపై మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ పోటీచేసే హక్కు ఉంటుందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలు రానున్న అక్టోబరులో జరిగే అవకాశం ఉన్నందున బీహార్‌ప్రజలు ఈసారి మార్పును కోరుతున్నారన్నారు.



# కనీసం ముగ్గురిని కనాలి

## టెస్లా సిఇఓ ఎలాన్‌మస్క్ సందేశం

**వాషింగ్టన్,జూన్ 27:** పిల్లలను కనే అవకాశం ఉన్నవాళ్లు కనీసం ముగ్గురిని కనాలని టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ కోరారు. అమెరికాలో జననాలరేటు తగ్గుతుండటంపై మస్క్ ఆందోళన వ్యక్తంచేశారు. పలు కారణాల వల్ల ప్రపంచవ్యాప్తంగా జననాల రేటు తగ్గుతున్నదని, దాన్ని నివారించాలంటే సంతానం కనగలిగిన వాళ్లు కనీసం ముగ్గురికి జన్మనివ్వాలని సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. ప్రపంచదేశాల్లో తగ్గుతున్న జనాభా స్థాయిలను నిలబెట్టడానికి మహిళలు సగటున ముగ్గురు పిల్లలను కనాలని ఇటీవల ఫార్చ్యూన్ నివేదిక పేర్కొన్నది. దాన్ని ఉటంకిస్తూ మస్క్ తాజా పోస్టు చేశారు. ఈ నివేదిక ప్రకారం ధనిక దేశాలైన అమెరికా, ఇటలీ, జపాన్ తదితర దేశాల్లో జననాలరేటు ప్రతి ఏడాది తగ్గుతోందని, దాంతో జనాభా క్రమంగా పడిపోతోందని నిపుణులు పేర్కొన్నారు. దీనిని నివారించాలంటే సంతానం కనగలిగే మహిళలు కనీసం ముగ్గురు పిల్లలను కనాలని సూచించారు. అమెరికా లాంటి దేశాల్లో జననాలరేటు తగ్గుతుండటం వల్ల వారి నాగరికత పతనమయ్యే ప్రమాదం ఉందని మస్క్ హెచ్చరించారు. తన మాటలను నమ్మకపోతే మరో 20ఏళ్లు వేచి చూడాలని రాసుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా తగ్గుతున్న జనాభాపై ఐక్యరాజ్యసమితి జనాభా నిధి సైతం ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల యూఎన్‌ఎఫ్‌పీఏ విడుదలచేసిన నివేదిక ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తిరేట్లు క్రమంగా తగ్గుతున్నట్లు వెల్లడించింది.

# విమానప్రమాద బాధితుల కోసం రూ.500 కోట్లతో ప్రత్యేక ట్రస్టు

## టాటాసన్స్ బోర్డు కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,జూన్ 27:** ఎయిరిండియా విమానం ఏఐ 171 ప్రమాద బాధితులను ఆదుకునేందుకు టాటా గ్రూప్ కీలక నిర్ణయం తీసుకుంది. బాధిత కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఏకంగా రూ. 500 కోట్లతో ఒక ప్రత్యేక ట్రస్ట్‌ను ఏర్పాటు చేయాలని టాటా సన్స్ బోర్డు నిర్ణయించింది. అంతేగాక ఈ తీవ్రమైన సంక్షోభ సమయంలో ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాలను టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ స్వయంగా పర్యవేక్షించనున్నారు. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ ప్రతిపాదనను ముందుకు తెచ్చినట్లు ఎకనామిక్ టైమ్స్ కథనం పేర్కొంది. ఈ ట్రస్ట్ ఏర్పాటుకు రూ. 500 కోట్లు కేటాయించాలని బోర్డును అనుమతి కోరారు. ఈ నిధులతో 271 బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించనున్నారు. దీంతో పాటు క్షతగాత్రుల వైద్య ఖర్చులు, ప్రమాదం జరిగిన సమీపంలో దెబ్బతిన్న మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, విమాన శకలాల వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చడం వంటి పనులను ఈ ట్రస్ట్ చేపట్టనుంది. మిగిలిన మూల నిధిని బాధిత కుటుంబాల దీర్ఘకాలిక అవసరాల కోసం వినియోగించాలని భావిస్తున్నారు. త్వరలోనే ఈ ట్రస్ట్‌ను అధికారికంగా రిజిస్టర్ చేసి, దేశ, విదేశాల్లోని బాధితుల కుటుంబాలకు నేరుగా సహాయం అందించే ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి టాటా మోటార్స్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్ఓ) పీబీ బాలాజీ నేతృత్వం వహిస్తారు.

ఈ విమాన దుర్ఘటనను టాటా యాజ మాన్యం అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. సంస్థకు ఇది పెనుసవాలుగా మారడంతో ఛైర్మన్ చంద్రశేఖరన్ స్వయంగా రంగంలోకి దిగారు. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల భద్రత, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటి కీలక అంశాలను ఆయన నేరుగా పర్యవేక్షిస్తారు. తమ సంస్థలు కష్టాల్లో ఉన్నప్పుడు ఛైర్మన్లు స్వయంగా బాధ్యతలు తీసుకోవడం టాటా గ్రూపులో ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. 1989లో టాటా స్టీల్‌లో జరిగిన అగ్నిప్రమాదం సమ యంలో జేఆర్‌డీ టాటా, 26/11 తాజ్ హోట ల్‌పై ఉగ్రదాడి జరిగినప్పుడు రతన్ టాటా స్వయంగా వ్యవహారాలను పర్యవేక్షించారు. ఆ దాడి తర్వాత కూడా బాధితుల కోసం టాటా గ్రూప్ ఒక ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి, ఉద్యోగుల కుటుంబాలకు దీర్ఘకాలం పాటు అండగా నిలిచింది. ఇప్పుడు అదే స్ఫూర్తితో చంద్రశేఖరన్ ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యారు.



# పంజాబ్‌లో భారీ ఉగ్ర కుట్ర భగ్నం

## పోలీసుల ఆపరేషన్‌లో మైనర్ సహా ముగ్గురి అరెస్టు

### గ్రెనేడ్లు, మందుగుండు సామగ్రి స్వాధీనం

**చండీగఢ్, జూన్ 27:** పాకిస్థాన్ ఐఎస్ఐ సహకారంతో భారీ ఉగ్రకుట్రకు జరిగిన ప్లాన్‌ను పంజాబ్ పోలీసులు శుక్రవారం భగ్నం చేశారు. టెర్రల్ మాడ్యూల్ ఆట కట్టించారు. ఉగ్ర కుట్రకు పన్నాగం పన్నిన ఒక మైనర్‌సహా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. వీరిని బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్(బికెఐ)కు చెందిన వారిగా గుర్తించారు. భారీ ఉగ్రకుట్రను భగ్నం చేయడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడగలిగామని పంజాబ్ డిజిపి గౌరవ్‌యాదవ్ తెలిపారు. అమృత్‌సర్‌లో లక్షిత హత్యలు, పోలీసుస్టేషన్ లపై దాడులకు ఈ టెర్రల్ మాడ్యూల్ ప్లాన్ చేసినట్లు చెప్పారు. 'ఇంటెలజెన్స్ సమాచా రంతో రాష్ట్ర ప్రత్యేక ఆపరేషన్ సెల్ ఆపరేషన్ నిర్వహించింది. పాక్ ఐఎస్ఐ సహకారం కలిగిన బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ టెర్రర్ మాడ్యూల్‌ను విజయవంతంగా పట్టుకున్నాం. యుకెకు చెందిన నిషాన్‌సింగ్, పాకిస్థాన్‌కు చెందిన టెర్రరిస్టు హర్విందర్ రిండాలు దీనిని ఆపరేట్ చేస్తున్నారు. బికెఐతో అసోసియేషన్ కలిగిన ఒక జువనైల్, మరో ఇద్దరిని అరెస్టు చేశాం' అన డిజిపి తెలిపారు. ఈ ఆపరేషన్‌లో రెండు హ్యాండ్ గ్రెనేడ్లు, ఒక పిస్తోలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని డిజిపి చెప్పారు. పట్టుబడిన ఇద్దరిని అమృత్‌సర్ రూరల్‌కు చెందిన సెహజ్‌పాల్‌సింగ్, విక్రమ్‌జిత్ సింగ్‌గా గుర్తించామని, మరో జువైనల్ కూడా ఉన్నాడని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత, పేలుడు పదార్థాల చట్టంలోని వివిధ సెక్షన్ల కింద మోహాలి పోలీస్ స్టేషన్‌ను ఎఫ్ఐఆర్ నమోదైం దన్నారు. రాష్ట్రంలో టెర్రల్ నెట్‌వర్క్‌ను విచ్ఛిన్నం చేసి, సంస్థాగత నేరాలను నిర్మూలించడం ద్వారా శాంతి, సామరస్య స్థాపనకు పంజాబ్ పోలీసులు కృతనిశ్చయంతో ఉన్నారని వివరించారు. దీనికి ముందు ఏప్రిల్‌లో పంజాబ్ పోలీసులు ఐఎస్ఐ సహకారం సహకారం ఉన్న ఖలిస్థాన్ టెర్రర్ మాడ్యూల్‌కు చెందిన 13 మందిని అరెస్టు చేశారు. రెండు రాకెట్ ప్రొపెల్డ్ గ్రెనేడ్‌లు, రెండు హ్యాండ్ గ్రెనేడ్లు, ఐఇడిలు, ఆర్‌డిఎక్స్, ఇతర మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

# విద్యుత్‌సరఫరా లేదని ఫిర్యాదు చేస్తే చావబాదిన సెక్యూరిటీ సిబ్బంది



**గ్రేటర్‌నోయిడా,జూన్ 27:** విద్యుత్‌సరఫరా ఎందుకులేదని నిలదీసిన పాపానికి ఒక రెసిడెంట్‌కాలనీ వాసులను సెక్యూరిటీ గార్డులు, మెయింటెనెన్స్ సిబ్బంది లాఠీలతో చితక్కొట్టిన సంఘటన నోయిడా ఎకోవిలేజ్‌వన్ సొసైటీలో చోటుచేసుకుంది. ఈఘటనకు సంబంధించిన విడియోలు వైరల్ కావడంతో పోలీసులు వెంటనే స్పందించి సెక్యూరిటీ గార్డులు, మెయింటెనెన్స్ సిబ్బందిలో నలుగురిని అరెస్టులు చేసారు. గంటలకొద్దీ హౌసింగ్‌కాలనీలో విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో కాలనీ వాసులు నిరసన తెలిపారు. మెయింటెనెన్స్ స్టాఫ్‌వద్దకు ఫిర్యాదులు చేసేందుకువెళ్లారు. ఆ తర్వాత వారు సరైన వివరాలు ఇవ్వడకపోవడం ఆపై ఉభయులు వాగ్వాదాలకు దిగడం రానురాను ఇది మరింత తీవ్రతరం కావడంతో సెక్యూరిటీ గార్డులు, మెయింటెనెన్స్ స్టాఫ్ జాయింట్‌గా కాలనీ వాసులపై దాడులకు దిగారు. వారి వద్ద ఉన్న కర్రలతో వారిని కొడుతూ వారిని తరిమికొట్టారు. అంతేకాకుండా కొందరు సిబ్బంది అయితే దొరికినవారిని దొరికినట్లుగా చితక కొట్టారు. కాలనీలో విద్యుత్ సరఫరా మూడు గంటలపాటు నిలిచిపోయింది. మెయింటెనెన్స్ సిబ్బంది మేంచేస్తున్న కాల్స్ ను కూడా తీసుకోవడం లేదని కాలనీ వాసులు ఫిర్యాదులుచేసారు. సెంట్రల్ నోయిడా డిసిపి శక్తిమోహన్ అవస్థి మాట్లాడుతూ సమాచారం అందిన వెంటనే తమ సిబ్బంది సంఘటన ప్రాంతానికి చేరుకుని నలుగురిని అరెస్టు చేసారని తెలిపారు. వారు రవీంద్ర, సోహిత్, సచిన్ కుంతాల్, విపిన్ కసానాలుగా గుర్తించినట్లు తెలిపారు.

# సిఎం కాన్వాయ్ కార్లలో డీజిల్‌కు బదులు నీళ్లు!



**భోపాల్, జూన్ 27:** రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్వాయ్‌లోని 19 కార్లు ఉన్నట్లుండి ఒకేసారి ఆగిపోయాయి. దీంతో గందరగోళం తలెత్తింది. అనుమానం వచ్చిన సిబ్బంది ఆ వాహనాల డీజిల్ ట్యాంక్‌లను తెరిచి చూడగా అందులో నీళ్లు ఉండటంతో వారంతా షాక్ అయ్యారు. డీజిల్‌లో నీళ్లు కలిపి ఏకంగా సిఎం కాన్వాయ్‌నే బురిడీ కొట్టించిన ఘటన మధ్యప్రదేశ్‌లో చోటుచేసుకుంది. రాట్లాంలో ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ గురువారం రాత్రి రోడ్డు మార్గంలో బయల్దేరారు. మార్గమధ్యంలో దోసిగావ్ అనే ప్రాంతంలో ఉన్న శక్తి ఫ్యూయెల్ పెట్రోల్ పంప్ వద్ద సిఎం కాన్వాయ్‌లోని వాహనాలన్నింటికి సిబ్బంది డీజిల్ కొట్టించారు. ఆ తర్వాత కొద్ది దూరం ప్రయాణించగానే వాహనాలన్నీ ఒక్కొక్కటిగా ఆగిపోయాయి. ముందుకు కదలకుండా మొరాయించడంతో ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. దీంతో సిబ్బంది తోసుకుంటూ వాటిని రోడ్డుపక్కకు తీసుకెళ్లారు. సిఎం కాన్వాయ్ ఆగిందన్న సమాచారం రాగానే స్థానిక యంత్రాంగం హుటాహుటిన అక్కడికి చేరుకుంది. వాహనాలు ఎందుకు బ్రేక్‌డౌన్ అయ్యాయని తెలుసుకునేందుకు వారంతా తీవ్రంగా శ్రమించారు. చివరకు డీజిల్ ట్యాంక్ తెరిచి చూడగా అందులో నీళ్లు కనిపించాయి. వాహనాల్లో నింపిన డీజిల్‌ను బయటకు తీయగా సగానికి సగం అందులో నీరు కలిపినట్లుగా ఉంది. డీజిల్‌ను కల్తీ చేసినట్లు గుర్తించిన అధికారులు వెంటనే ఆ పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి తనిఖీ చేశారు. ఆ బంక్‌లో డీజిల్ కొట్టించుకున్న ఇతర వాహనదారులు కూడా ఇదే విధమైన ఫిర్యాదులు చేయడంతో వెంటనే సంబంధిత అధికారులు రంగంలోకి దిగారు. పెట్రోల్ పంప్‌ను తనిఖీ చేసి కల్తీని నిర్ధారించారు. ఆ బంక్‌ను సీజ్‌చేసి ఘటనపై దర్యాప్తు చేపట్టారు. సిఎం ప్రయాణం కోసం ఇండోర్ నుంచి మరో వాహనశ్రేణిని తెప్పించినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు.

# జగన్నాథ రథయాత్రలో భక్తులపైకి గజరాజులు..

## గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘటన!

**గాంధీనగర్, జూన్27:** దేశవ్యాప్తంగా జగన్నాథుడి ఆలయాల్లో రథయాత్రకు సంబంధించిన ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఓఆలయంలో జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తుండగా అపశ్రుతి చోటుచేసుకుంది. రథయాత్రలో ఊరేగింపుగా వచ్చిన మూడు ఏనుగులు ఒక్కసారిగా అదుపుతప్పి భక్తుల పైకి దూసుకురావడంతో తోపులాట జరిగింది. ఏనుగులు తమ పైకి రావడంతో తీవ్ర భయాందోళనకు గురైన భక్తులు వాటి నుంచి తప్పించుకోవడానికి పరుగులు తీయడంతో ఆ ప్రాంతంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలో పలువురు భక్తులు గాయపడినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. అయితే కొంతసే పటికి పరిస్థితిని అదుపుచేయడంతో రథయాత్రను తిరిగి కొనసాగించినట్లు తెలిపారు. ఉదయం 10 గంటల సమయంలో జగన్నాథ రథయాత్ర ఊరేగింపు అహ్మదాబాద్‌లోని ఖాదియా ప్రాంతం గుండా వెళుతుండగా ఒక్కసారిగా ఏనుగులు అదుపు తప్పాయన్నారు. ఈ వేడుకల్లో ఎటువంటి అసాధారణ ఘటనలు జరగకుండా ఉండేందుకు నగరం అంతా దాదా పు 23,800 మంది భద్రతా సిబ్బందిని మోహా రించినట్లు అధికారులు పేర్కొన్నారు. 16 కిలో మీటర్ల మేర జరిగే రథయాత్రను వీక్షించేందుకు సుమారు 15లక్షల మందిభక్తులు పాల్గొనే అవ కాశం ఉన్నట్లు తెలిపారు.

# ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు



**న్యూఢిల్లీ,జూన్ 27:** దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఈ రోజు ఉదయం తీవ్ర కలకలం రేగింది. ఎయిర్ ఇండియా విమానంలో బాంబు ఉందంటూ వచ్చిన ఓ బెదిరింపుతో అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే అప్రమత్తమై విస్తృత తనిఖీలు చేపట్టగా, అది బూటకపు బెదిరింపని తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే ఢిల్లీ విమానాశ్రయంలోని టెర్మినల్ 3 వద్ద ఉన్న ఎయిర్ ఇండియా విమానంలోని క్యాబిన్‌లో సిబ్బందికి ఓ టిష్యూ పేపర్ లభించింది. దానిపై ఎయిర్ ఇండియా 2948 లో బాంబు ఉందని రాసి ఉండటాన్ని గమనించిన సిబ్బంది, వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఈ బెదిరింపు సందేశంతో విమానాశ్రయ భద్రతా అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించి, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. ప్రయాణికుల లగేజీతో పాటు విమానంలోని ప్రతి అంగుళాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. గంటల తరబడి సాగిన ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు గానీ, అనుమానాస్పద వస్తువులు గానీ లభించలేదు. దీంతో ఇది ఎవరో ఆకతాయిలు చేసిన పనిగా అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, టిష్యూ పేపర్‌పై సందేశం రాసిందెవరనే కోణంలో దర్యాప్తు ప్రారంభించారు.

# తిరుమలలో హోటళ్ల అద్దెలు తగ్గింపునకు యోచన!

## -కాలపరిమితి ఐదేళ్లకు పెంచే దిశగా నిర్ణయం

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు ప్రైవేట్ హోటళ్ళు నాణ్యమైన ఆహారం అందించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు మార్పులు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే తిరుమలలోని కొందరు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉన్న హోటళ్ళు,ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లలో సాంప్రదాయ వంటకాలు తయారుచేసి భక్తుకు అందించేలా టిటిడి అదనపు ఇఒ. చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశాలిచ్చారు. ఈ ఆహారపదార్థాలలో, భోజనంలో పూర్తిగా మార్పుతీసుకురావడంతో భక్తులు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక హోటళ్లలో పనిచేస్తున్న సిబ్బంది,కార్మికులు కూడా సాంప్రదాయదుస్తులు ధరించి భక్తులకు వడ్డిస్తున్నారు. తిరుమలేశుని దర్శనానికి దేశ నలుమూలల నుండి లక్షలాది భక్తులు వస్తున్నారు. వీరికి గతంలో చైనీస్‌ఫుడ్స్ వంటకాలు, ఉత్తరభారతదేశ వంటకాలు తయారుచేసి వడ్డించేవారు. దీనివల్ల చాలామంది భక్తులు అసహనం, అసంతృప్తి, అనారోగ్యకారణాలతో బాధపడేవారు. అంతేగాక నాణ్యత, రుచి ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై అందిన ఫిర్యాదులతో రెండువారాల క్రిందట అదనపు ఇఒ వెంకయ్యచౌదరి తనిఖీ పలు హోటళ్లలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో చైనీస్‌ఫుడ్స్‌వంటకాలు, గోబీ, మంచూరియా, నూడిల్స్ నాసిరకంగా ఉండేవి. దీంతో ఆయన సంప్రదాయ వంటలను తయారుచేసి అందించాలని ఆదేశించడంతో హోటళ్ళ యాజమాన్యం పూర్తిగా హోటళ్ళ వంటకాలలను మార్పుచేశారు. శుచిగా ,శుభ్రంగా ఆదునీకరించారు. సాంప్రదాయ వంటలను భక్తులకు అందించడంతోబాటు వంటచేసే వ్యక్తులు కూడా డ్రెసకోడ్ అమలుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుమలలో హోటళ్ళ అద్దెలు తగ్గించడం వల్ల భక్తులకు మరింత తక్కువ ధరకు ఆహారపదార్థాలు అందించే వీలుకలుగుతుందని టిటిడి పాలకమండలి, అధికారులు నిర్ణయం. దీనిపై ఇప్పటికే చర్చించిన అధికారులు ఆ దిశగా యోచన చేస్తున్నారు. తిరుమలలోని పెద్ద హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్‌సెంటర్లన్నీ పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో నడుస్తున్నాయి. ఇవేగాక జనతాక్యాంటీన్ల పేరుతో టిటిడినే అద్దెకిచ్చి హోటళ్ళయాజమాన్యంతో నడుపుతోంది. ఈ జనతాక్యాంటీన్లలోనూ ధరలు అంతంతమాత్రంగానే ఉండటంతో హోటళ్ళ అనేక ఫిర్యాదులు చేశారు. ఏడుకొండలస్వామి దర్శనానికి తమ మొక్కులు తీర్చుకునేందుకు వస్తున్న భక్తులకు ఒకటి,రెండురోజులు తిరుమలలో బసచేసే దేశంనలుమూలల నుండి వస్తున్న వారికి హోటళ్ళు భోజనం భారంగా మారింది. దీనికి అద్దెధరలు, టెండర్లు అధిక ధరలకు ఉండటమేనని తెలిసింది. ఇప్పుడు హోటళ్ళ నిర్వహణలో కొత్త విధానం తీసుకువచ్చి ప్రైవేటుసంస్థలు నిర్వహించే హోటళ్ళ అద్దెలను తగ్గిస్తే భక్తులకు కూడా నాణ్యమైన, సరసమైన ధరలకు ఆహారపదార్థాలు వడ్డించే వీలుకలుగుతుందని టిటిడి భావన. కొత్తగా టెండర్లు పిలిచే హోటళ్ళ కాలపరిమితి కూడా మూడేళ్ళనుండి ఐదేళ్ళకు పెంచింది. తాజాగా ఐదు చిన్నహోటళ్ళు, ఐదు పెద్దహోటళ్ళకు టెండర్లుపిలిచింది. టెండర్‌దారులు తప్పనిసరిగా హిందువులుగా ఉండాలని, హోటళ్ళరంగంలో ఐదుసంవత్సరాలు అనుభవం ఉన్నవారు ఉండాలని ఈ పది హోటళ్ళు భక్తులకోసం నిరంతరాయంగా నడపాలని కూడా టెండర్‌షెడ్యూల్‌లో పేర్కొంది. జులై 19వతేదీతో ముగిసే టెండర్‌ప్రక్రియ కొత్తగా ధరలు ఖరారుచేశారు.


కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
1. శ్రీ నల్లపాటి వీరస్వామి, తండ్రి : బ్రహ్మయ్య, హెచ్ నెం.B-7-43, నెహ్రూ నగర్, 4వ లైన్, గుంటూరు-522001. (ఋణగ్రహీత)
2. శ్రీ. రామ కృష్ణ తోట, తండ్రి : సాంబశివ రావు, డి నెం.25-86, ఆర్. అగ్రహారం, 2వ లైన్, గుంటూరు. (హామీదారు)

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్-II బ్రాంచ్, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత శ్రీ నల్లపాటి వీరస్వామి (ఋణగ్రహీత పేరు), తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ. 19,58,891/- (అక్షరాల పంతొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే)**, మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 12.04.2021 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.06.07.2021 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రజ్యోతి (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది. 09.07.2021 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 12.04.2021 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.19,58,891/- (అక్షరాల పంతొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజల నుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 23.06.2025, ప్రదేశం:గుంటూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
1. M/s సాయి ప్రీతిక ఎలక్ట్రానిక్స్, ప్రొప్రయిటర్ : శ్రీ చలవాది కోటేశ్వరరావు, డోర్ నెం. 27-39, లాయర్స్ స్ట్రీట్, బొల్లాపల్లె, వినుకొండ, ఆంధ్రప్రదేశ్-522647 (ఋణగ్రహీత).
2. శ్రీ చలవాది కోటేశ్వరరావు, తండ్రి : హనుమంత రావు, డోర్ నెం.27-39, లాయర్స్ స్ట్రీట్, బొల్లాపల్లె, వినుకొండ, ఆంధ్రప్రదేశ్-522647 (ఋణగ్రహీత).

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, వినుకొండ బ్రాంచ్, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత M/s సాయి ప్రీతిక ఎలక్ట్రానిక్స్, ప్రొప్రయిటర్: శ్రీ చలవాది కోటేశ్వరరావు (ఋణగ్రహీత పేరు), తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ.23,76,281.32/- (అక్షరాల ఇరవై మూడు లక్షల డెబ్బై ఆరు వేల రెండు వందల ఎనభై ఒక్క రూపాయల ముప్పై రెండు పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 30.08.2022 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.24.11.2022 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది. 30.11.2022 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 30.08.2022 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.23,76,281.32/- (అక్షరాల ఇరవై మూడు లక్షల డెబ్బై ఆరు వేల రెండు వందల ఎనభై ఒక్క రూపాయల ముప్పై రెండు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారి నుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 23.06.2025, ప్రదేశం:గుంటూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
1. శ్రీ ఒంటెద్దు పుల్లా రెడ్డి, తండ్రి : లక్ష్మా రెడ్డి (మరణించినారు), ప్రాతినిధ్యం వహిస్తున్నవారు చట్టపరమైన వారసుడు శ్రీ ఒంటెద్దు లక్ష్మా రెడ్డి, తండ్రి : నాగి రెడ్డి, డి నెం.186A, కొప్పరం శివారు, సజ్జపుర గ్రామం, సంతమాగులూరు మండలం, ఎల్చూరు, ప్రకాశం జిల్లా-523302. (ఋణగ్రహీత/చట్టపరమైన వారసుడు).
2. శ్రీమతి ఒంటెద్దు అనంత లక్ష్మి, భర్త : లక్ష్మా రెడ్డి, డి నెం.186A, కొప్పరం శివారు, సజ్జపుర గ్రామం, సంతమాగులూరు మండలం, ఎల్చూరు, ప్రకాశం జిల్లా-523302. (ఋణగ్రహీత/చట్టపరమైన వారసుడు).

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎల్చూరు బ్రాంచ్, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత శ్రీ ఒంటెద్దు పుల్లా రెడ్డి, తండ్రి : లక్ష్మా రెడ్డి (మరణించినారు), ప్రాతినిధ్యం వహిస్తున్నవారు చట్టపరమైన వారసుడు శ్రీ ఒంటెద్దు లక్ష్మా రెడ్డి, తండ్రి : నాగి రెడ్డి, (ఋణగ్రహీత పేరు), తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ. 8,45,850.79/- (అక్షరాల ఎనిమిది లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల యాభై రూపాయల డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే)**, మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 13.01.2022 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.13.07.2022 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది. 17.07.2022 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 13.01.2022 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.8,45,850.79/- (అక్షరాల ఎనిమిది లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల యాభై రూపాయల డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారి నుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 23.06.2025, ప్రదేశం:గుంటూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
1. శ్రీ రావిపూడి ఉమా మహేష్, తండ్రి : శ్రీ. రావిపూడి రామమోహనరావు, ఫ్లాట్ నెం.102, బ్లాక్ నెం.12, డి నెం.12-28 దగ్గర, అద్దంకి పక్కన, నాచారమ్మ వీధి, పవన్ సాయి అపార్ట్‌మెంట్, పర్చూరు, పాత ప్రకాశం జిల్లా, బాపట్ల జిల్లా-523169. (ఋణగ్రహీత).
2. శ్రీమతి మద్దాలి శాంతి దీప, భర్త : ఎమ్. శ్రీనివాసరావు, డి నెం.8-627/2, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, పర్చూరు, పాత ప్రకాశం జిల్లా, బాపట్ల జిల్లా-523169 (హామీదారు/తనఖాదారు)

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, చీరాల-I బ్రాంచ్, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత శ్రీ రావిపూడి ఉమా మహేష్ (ఋణగ్రహీత పేరు), తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ.15,33,904.19/- (అక్షరాల పదిహేను లక్షల ముప్పై మూడు వేల తొమ్మిది వందల నాలుగు రూపాయల పంతొమ్మిది పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 29.04.2022 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.04.04.2023 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును సాక్షి (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది. 05.04.2023 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 29.04.2022 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.15,33,904.19/- (అక్షరాల పదిహేను లక్షల ముప్పై మూడు వేల తొమ్మిది వందల నాలుగు రూపాయల పంతొమ్మిది పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజల నుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 23.06.2025, ప్రదేశం:గుంటూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
1. శ్రీ శృంగవరపు వెంకట నారాయణ, తండ్రి : వీర రాఘవయ్య, C/o శ్రీరామ కట్ పీసెస్, న్యూ జాలాది కాంప్లెక్స్, R R రోడ్, ప్రకాశం జిల్లా, చీరాల-523155 (ఋణగ్రహీత).
2. శ్రీ శృంగవరపు వెంకట నారాయణ, తండ్రి : వీర రాఘవయ్య, ఫ్లాట్ నెం. 501, బ్లాక్ నెం.12, డి నెం.12-28 దగ్గర, అద్దంకి పక్కన, నాంచారమ్మ వీధి, పవన్ సాయి అపార్ట్‌మెంట్స్, పర్చూరు, పాత ప్రకాశం, బాపట్ల జిల్లా-523169 (ఋణగ్రహీత)

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, చీరాల-I బ్రాంచ్, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత శ్రీ శృంగవరపు వెంకట నారాయణ (ఋణగ్రహీత పేరు), తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ.10,41,625/- (అక్షరాల పది లక్షల నలభై ఒక్క వేల ఆరు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 24.11.2017 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.20.02.2018 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఈనాడు (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది. 25.02.2018 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 24.11.2017 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.10,41,625/- (అక్షరాల పది లక్షల నలభై ఒక్క వేల ఆరు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారి నుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 23.06.2025, ప్రదేశం:గుంటూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


# కూటమి ప్రభుత్వం కుట్రలతో ముందుకెళ్తోంది



సభలో మాట్లాడుతున్న వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, చిత్రంలో ఎంపీ మిథున్ రెడ్డి , డాక్టర్ శైలజనాథ్ తదితర నేతలు

**సింగారయ్య మృతి సంఘటనలో జడ్జికి ఇచ్చిన నివేదికలో ఎంత దారుణం**

**వైయస్ జగన్, వైసీపీని లేకుండా చేయాలని బాబు కుట్ర**

**ఏడాదికాలంలో వైయస్ జగన్ నామస్మరణ తప్ప చేసింది ఏమీ లేదు**

**వైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి**

**అనంతపురం, జూన్ 26, (ప్రభాతవార్త బ్యూరో)** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో తరచూ వైఎస్ జగన్ నామస్మరణ చేయడం మినహా జనాలకు చేసిందేమీ లేదని, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వైసిపి కార్యకర్తలు జనంలోకి తీసుకెళ్లాలని, మీరిచ్చిన హామీలు ఇప్పుడు అమలు చేస్తారని ఎమ్మెల్యేలను నిలదీసేందుకు సిద్ధం కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. వైయస్ జగన్ ను, వైసిపి పార్టీని లేకుండా చేయాలని కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, చంద్రబాబు ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడే ప్రశ్నేలేదని, రాబోవు రోజుల్లో జైల్ బరోకు పిలుపు ఇవ్వాల్సి వస్తుందేమోనని , ఇందుకు కార్యకర్తల సిద్ధం కావాలని , వైసీపీ కార్యకర్తలకు అండగా నిలబడతామని ఆయన వెల్లడించారు. అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రంలో శుక్రవారం వైసీపీ పార్టీ కార్యాలయాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగనమల నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త ,మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్ అధ్యక్షతన జరిగిన సభలో సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు అవినీతి అక్రమాల గురించి ఎంతో దర్యాప్తు చేసి మూడు, నాలుగు ఏళ్ల తర్వాత అరెస్టు చేస్తే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కేసులు పెట్టి అరెస్టు చేయాలని చూస్తోంది. కూటమి ప్రభుత్వం కుట్రలతో పాలన కొనసాగిస్తూ వైసిపి కార్యకర్తలు ,నాయకులను ఇక్కట్ల కు గురిచేసే విధంగా కేసులను తిరగదుడుతూ భయపెట్టాలని చూస్తోందని ఆయన వెల్లడించారు. వైసీపీ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎక్కడికెళ్లినా కూటమి ప్రభుత్వం పోలీస్ భద్రతనే తగ్గిస్తూ వస్తున్నారని ,జెడ్ ప్లస్ బందోబస్తు ఉన్న పేరుకే తయారవుతోంది అని, వైసీపీ కార్యకర్తలే రోప్ పార్టీలుగా మారి రక్షణగా నిలబడాల్సి వస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల వైఎస్ జగన్మోహన్ రెడ్డి సత్తనపల్లి ప్రాంతానికి వెళ్తే పోలీస్ అధికారులు ఎన్ని నిర్బంధాలు పెట్టినా వైసీపీ కార్యకర్తలు, అభిమానులు వేరువేరు దారుల్లో ఉప్పెనలా కదిలి వచ్చారని, జగన్ ఎక్కడికి వెళ్ళినా జనం నుంచి స్పందన కనిపిస్తోందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జనం రావడంలేదని, ఇటీవల గుంటూరు జిల్లా పర్యటన ఇందుకు నిదర్శనం అని సజ్జన రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ కార్యకర్త సింగారయ్య మృతి కేసులో కూటమి ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తోంది. ఈ కేసులో జడ్జికి ఇచ్చిన నివేదికను పరిశీలిస్తే సింగారయ్య కారు కింద చనిపోయారని, ఏ 2 నుంచి ఏ 6 వరకు ఉన్న వ్యక్తులు కారుని ఇంకా స్పీడ్ గా పొమ్మని చెప్పినట్లు నివేదిక ఇచ్చారని, ఆ కేసులో ఏ 6 గా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారని, అడ్డగోలుగా కూటమి ప్రభుత్వం ఎలా వ్యవహరిస్తుందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు. ఎప్పుడో పాత కేసులను తిరగబడి రాయచోటి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పై ఇటీవల కేసు నమోదు చేశారని, మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి లాంటి ఎందరో నేతలు పైన, కార్యకర్తల పైన కేసులు నమోదు చేస్తున్నారని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు,

ఇతర హామీలను అమలు చేయడం లేదని, వైయస్ జగన్ పాలనలో అమలు చేసిన పథకాలను గాలికి వదిలేశారని, కూటమి ప్రభుత్వం వైఫల్లాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు తెలియజేయాలని ఆయన కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి తన ప్రసంగంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఎన్నికలకు ముందు కేకే లాంటి పలు సర్వే సంస్థలు చెప్పాయని, ఆ సర్వే సంస్థలే ఇప్పుడు ఏం చెబుతున్నాయంటే ఇప్పుడు ఎన్నికలు జరిగితే రాయలసీమ జిల్లాల్లో తెలుగుదేశానికి ఒక్క సీటు రాదని , రాష్ట్రంలో 75 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు గెలిచే అవకాశాలు లేవని తేల్చేశాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోజు దేవున్ని అయినా తలుచుకుంటాడో లేదో గాని వైయస్ జగన్ పేరు చెప్పని రోజే లేదన్నారు.

# నకిలీ ఇ స్టాంపులు కుంభకోణం కేసు కళ్యాణదుర్గానికి బదలీ

## పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు

**కళ్యాణదుర్గం, జూన్ 27, ప్రభాతవార్త** కళ్యాణదుర్గంలో వెలుగుచూసిన నకిలీ ఈ స్టాంపుల వ్యవహారంపై తీగ లాగితే డొంక కదులుతోంది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ స్టాంపులు కుంభకోణం రాజకీయ దుమారం లేపటంతో పాటు తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసును నమోదు చేసుకున్న అనంతపురం 2 టౌన్ పోలీసులు విచారిస్తున్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కుటుంబానికి చెందిన ఎస్ఆర్సీ కంపెనీ ప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మీసేవ నిర్వాహకుడు ఎర్రప్ప అలియాస్ బాబుతోపాటు అతని భార్య భార్గవి, మోహన్ అనంతపురం 2వ పట్టణ పోలీస్‌స్టేషన్లో కేసు నమోదు చేశారు. నిందితులను అదుపులోకి తీసుకుని తొలుత అనంతపురం డీఎస్పీ ఆధ్వర్యంలో విచారణ జరిపారు. గురువారం కేసును కళ్యాణదుర్గం పట్టణ పోలీస్ స్టేషన్ బదిలీ చేసి నిందితులను అక్కడికి తరలించారు. ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గం పోలీసులు ఆధ్వర్యంలో విచారణ వేగవంతం చేశారు.ఎర్రప్ప 2020 నుంచి ఇప్పటివరకు 13 వేలకు పైగా ఈస్టాంప్ల జారీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఎర్రప్ప, అతని భార్య భార్గవి, మోహన్ బ్యాంకు ఖాతాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. బ్యాంకు, ఇతర ఆర్థిక లావాదేవీలపై లావాదేవీలపై ఆరా తీస్తున్నారు. గతంలో మీసేవలో పనిచేసిన వ్యక్తుల వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు. కంబదూరు మండలానికి చెందిన ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి పోలీసులు విచారిస్తున్నారు. ఎర్రప్ప చేస్తున్న నకిలీ ఈస్టాంపుల వ్యవహారాన్ని తొలుత స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ అధికారులు గుర్తించారు. ఎర్రప్ప జారీ చేసిన ఈస్టాంపులు, ప్రభుత్వానికి జమైన నగదును పోల్చి చూడగా తేడాలు ఉన్నట్లు తేలడంతో విచారణ చేపట్టారు. నకిలీ ఈ స్టాంప్ కుంభకోణం పై రాష్ట్ర రెవిన్యూ , రిజిస్ట్రేషన్ స్టాంపుల మంత్రి అనగానీ సత్య ప్రసాద్ స్పందించారు. పోలీసుల అదుపులో ఉన్న ఈ స్టాంపుల కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎర్రెప్ప అలియాస్ మీసేవబాబును శని,ఆదివారాలలో పోలీసులు అధికారికంగా అరెస్టు చూపించి కేసువివరాలను వెల్లడించే అవకాశం ఉంది.స్టాంప్ ల టాంపరింగ్ కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు హెచ్చరించారు. కళ్యాణదుర్గం నకిలీ ఈ స్టాంపుల అవినీతిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులను శనివారం మీడియా ముందు ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది

# గండికోట చెరువులో పడి ముగ్గురు గిరిజన యువకులు మృతి

**జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త:** బుట్టాయిగూడెం మండలం చింతల గూడెం పంచాయతీ పరిధిలోని గండికోట చెరువులో శుక్రవారం ముగ్గురు యువకులు ప్రమాదవశాత్తు పడి మృతి చెందారు.గల్లంతైన వారి మృతదేహాలను స్థానికులు వెలికి తీశారు.మృతులు అచ్చయ్యపాలెం గ్రామానికి చెందిన మడి దేవేంద్ర కుమార్ (18), తెల్లం సీతారాములు (30), తెల్లం కిషోర్ (20) గా గుర్తించారు. అచ్చయ్యపాలెం గ్రామానికి చెందిన టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మడి సోమరాజు కుమారుడు దేవేంద్ర కుమార్ కూడా మృతుల్లో ఉన్నారు. దేవేంద్ర కుమార్ తో పాటు అతని స్నేహితులు ఇరువురు స్నానానికి దిగి మరణించినట్లుగా తెలిసింది. బుట్టాయిగూడెం ఎస్సై దుర్గ మహేశ్వర రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.మృతుల కుటుంబాలను పోలవరం నియోజకవర్గ టిడిపి ఋూఇన్చార్జి రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పరామర్శించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. ఆయన వెంట బుట్టాయిగూడెం మండల టిడిపి అధ్యక్షులు మెగపర్తి సోంబాబు తదితరులున్నారు.

# దుర్గమ్మకు అన్నవరం సత్యనారాయణ స్వామి ఆషాఢసారె

**ఇంద్రకీలాద్రి, జూన్ 27, పభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ఆషాడమాసం రెండవరోజు శుక్రవారం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆలయ ఈవో వి సుబ్బారావు దంపతులు తొలి సారె అందించారు. వీరిని వేదమంత్రాల నడుమ ఆలయ ఈవో వికె శీనా నాయక్ స్వాగతించారు. సారె సమర్పణ అనంతరం వీరికి వేదపండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందించారు. కనకదుర్గమ్మకు సారె సమర్పించే భక్త బృందాలవారు 1800425 9099 నెంబర్ ద్వారా ముందస్తుగా తమ వివరాలు తెలిపి నమోదు చేసుకోవాలని వివరించారు.

– ఇంద్రకీలాద్రిపై కెనరాబ్యాంక్ మొబైల్ ఏటిఎం సేవలు :

ఇకపై ఇంద్రకీలాద్రి శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం కెనరా బ్యాంక్ మొబైల్ ఎటిఎమ్ సేవలందించనున్నది. శుక్రవారం ఆలయ ఈవో వికె శీనా నాయక్ ఈ మొబైల్ ఏటిఎమ్‌ను ప్రారంభించారు.

– మౌలిక వసతుల పరిశీలన :

ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో భక్తులకు కల్పిస్తున్న వసతులు పారిశుధ్యం తాగునీరు ప్రసాదం తయారీ అన్నదాన కేంద్రం తీరుతెన్నులు దేవదాయ శాఖ అదనపు కమీషనర్ మౌలిక వసతుల నోడల్ అధికారి టి.చంద్రకుమార్ పరిశీలన చేశారు. దర్శనానంతరం భక్తులు సేదతీరే రాజగోపురం ముంగిట్లో పారిశుధ్యం ఏర్పాట్లను, నూతనపూజ మండపాలు యాగశాల ప్రాంగణాలు ఆలయ ఈవోతో కలిసి పరిశీలించారు. ఆ క్రమంలోనే భక్తులకు దేవస్థానం కల్పిస్తున్న ఉచిత రవాణా వ్యవస్థ నూరుశాతం భక్తులకు వినియోగించబడాలని, దేవస్థానం బస్సులు, వృద్ధుల వికలాంగుల వాహనాల వద్ద తీవ్ర రద్దీని పరిశీలించి, డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. వృద్ధుల కోసం యేర్పాటు చేసిన బ్యాటరీ వాహనాలు, వ్యాన్‌లు రాకపోకల గురించి సూచనలు చేశారు. అనంతరం దుర్గాఘాట్‌లో పారిశుధ్య పరిస్థితులు గమనించి తగు ఆదేశాలు జారీ చేశారు.



సారె సమర్పణకు వచ్చిన అన్నవరం ఈవో దంపతులను స్వాగతిస్తున్న దృశ్యం

– దుర్గా ఘాట్‌లో హాకర్ల నియంత్రణ :

దుర్గాఘాట్‌లో భక్తులకు అసౌకర్యంగా హాకర్స్ ఆక్రమణతో అస్తవ్యస్తంగా ఉండడంతో పలుమార్లు గమనించిన ఈవో వికె శీనా నాయక్ ఆదేశాల మేరకు దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ రంగారావు ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అధికారులు, లీజుల అధికారులు ఘాట్‌లో ఎంతమందికి పర్మిషన్ ఉన్నది, విరుద్ధంగా చేతులు మారిన పర్మిషన్స్ విచారణ చేశారు. విస్తీర్ణంతో సంబంధం లేకుండా అంగబలం అర్థబలం కలిగిన వారు ఎక్కువ ప్రదేశం ఆక్రమించుకున్నట్లు గుర్తించారు. ఎక్కువ మొత్తంలో అద్దె బకాయి ఉన్నవారికి ఈ నెల 30లోపు అద్దె బకాయిలు చెల్లించాలని జూలై 1 నుండి ప్రతి షాప్‌ను నిర్దిష్టమైన కొలతలతో నెంబర్ కేటాయించాలని బకాయిలు చెల్లించని షాపులు వేరొకరికి కేటాయించబడతాయని తెలిపారు.



ఆషాడం సారె అందుకుంటున్న అమ్మవారు, భక్తులు, సారె

# విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు మూడు సంస్థలతో ఆర్జీయూకేటీ ఒప్పందం

**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్త ప్రతినిధి:** పరిశ్రమలు,అకడమిక్ భాగస్వామ్యం,విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం,సాంకేతిక విద్యలో అమ్మాయిల ప్రాధాన్యం మరింత పెంచేందుకు రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం(ఆర్జీయూకేటీ)గురువారం మూడు ఒప్పందాలు కుదుర్చుకుంది. ఆర్జీయూకేటీ కులపతి మధుమూర్తి అథ్వర్యంలో ఆయా సంస్థలతో ఈ ఒప్పందాలు జరిగాయి. కృత్రిమ మేథలో విద్యార్థులకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు 'సెరిమోర్ఫిక్' సంస్థతో ఒప్పందం జరిగింది. ఇందులో భాగంగా పరిశ్రమలు,అకడమిక్ భాగస్వామ్యం,పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వడం చేస్తారు.

విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు 'వాద్వాని ఫౌండేషన్'తో ఒప్పందం కుదిరింది. ఇందులో విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధం చేసేందుకు అధ్యాపకలులకు శిక్షణ ఇస్తారు. ఉన్నతవిద్యలో బాలికలకు ప్రాధాన్యం మరింత పెంచేందుకు గేట్ శిక్షణ ఇచ్చేందుకు 'సదిశా ఫౌండేషన్'తో ఒప్పందం కుదిరింది.

28-6P□g7exHMNWJQE.qxd:28-6P□g7exHMNWJQE.qxd 01/01/01 9:51 AM Page 1



## ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పివిదే : సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 27:** మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారత రత్న పి.వి. నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు.ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పి.వి. నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు.నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని అన్నారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారన్నారు. పీవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించదన్నారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.




ప్రసంగిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి గుమ్మడి వెన్నెల

## దివ్యాంగులను సాంస్కృతికోత్సవాల్లో భాగస్వామ్యం చేస్తాం

### రాష్ట్ర సాంస్కృతిక సారథి గుమ్మడి వెన్నెల

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో జరిగే సాంస్కృతికోత్సవాల్లో దివ్యాంగులను భాగస్వామ్యం చేస్తామని తెలంగాణ సాంస్కృతిక సారథి గుమ్మడి వెన్నెల అన్నారు. ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ, హెలెన్ కెల్లర్ విద్యాసంస్థలు సంయుక్తంగా హెలెన్ కెల్లర్ 145వ జయంతి సందర్భంగా సాంస్కృతిక ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యం తో ఘనంగా జరిగాయి. చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 30 మంది విద్యార్థులకు రామిజాబీ మెమోరియల్ అవార్డులు ప్రదానం చేసిన అనంతరం గుమ్మడి వెన్నెల మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్నదని అన్నారు. సాంస్కృతిక శాఖ ద్వారా దివ్యాంగులకు అవసరమైన సహాయం చేస్తామని అన్నారు. ఎన్‌పిఆర్‌డి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరన్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దివ్యాంగుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాల వలన ప్రజలకు ఒరిగిందేమి లేదని అన్నారు. యుద్ధాల వలన దివ్యాంగులు పెరిగిపోతున్నారని అన్నారు.

## రాష్ట్రంలో యువతకు డ్రగ్స్ అలవాటు చేసింది కెటిఆరే

### పిసిసి జనరల్ సెక్రటరీ గజ్జెల కాంతం ఆరోపణ

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** తెలంగాణలో యువతకు డ్రగ్స్ అలవాటు చేసింది కెటిఆరే అని పిసిసి జనరల్ సెక్రటరీ గజ్జల కాంతం ఆరోపించారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ డ్రగ్స్ సృష్టి కర్తే కెటిఆర్ అని ఆయన సిద్ధాంతీకరించారు. తెలంగాణలో కెటిఆర్ డ్రగ్స్ కాంట్రాక్ట్ తీసుకొని పదేళ్లలో తెలంగాణకు పది వేల కోట్ల డ్రగ్స్ సరఫరా చేశారని విమర్శించారు. వెయ్యి మందిని పెట్టుకొని అన్ని మండలాలకు, గ్రామాలకు డ్రగ్స్ సరఫరా చేసిండని తెలిపారు. గ్రామాలలోని ఎస్సిల, ఎస్టీల కుటుంబాలను సర్వనాశనం చేసిన వ్యక్తి కెటిఆర్ అని ఆపాదించారు. యువత చాలామంది చనిపోయారని, కాలేజ్ యువతకు డ్రగ్స్, గంజాయ్ మత్తులో ఉంటున్నారని అన్నారు.

కరీంనగర్ ,ఆదిలాబాద్,నిజామాబాద్, రంగారెడ్డి జిల్లా కేంద్రాలలో 5వేల మందికి డ్రగ్స్ అలవాటు చేసి విచ్చల విడిగా దోపిడీ చేసిండు అని అన్నారు. ఒక వైపు గంజాయి అలవాటు చేసి ఇంకో వైపు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెట్టిండు అన ఆవేదన చెందారు. కెటిఆర్‌కు అలవాటు ఉంది కొత్తగా సినిమా ఇండస్ట్రీకి వచ్చిన హీరో, హీరో యిన్లకు డ్రగ్స్ అలవాటు చేసి వినకపోతే కేసులు పెట్టిండని ఆరోపించారు. ఇతర దేశాల నుండి తెలంగాణ రాష్ట్రానికి డ్రగ్స్ ను తీసుకొచ్చిందే కేటిఆరే అని అన్నారు. 2014 వరకు ఉమ్మడి రాష్ట్రంలో డ్రగ్స్ లేదు,అది ఏంటో ఎవరికి తెలియదు అని ఆయన అన్నారు. 2014 తర్వాత కేసీఆర్ ముఖ్య మంత్రి, కేటిఆర్ మంత్రి అయ్యాక డ్రగ్స్‌ను అలవాటు చేసిండు. కేసీఆర్‌కు తెలిసి కేటిఆర్‌కు డైరెక్షన్ ఇచ్చిండు. దేశంలో డ్రగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా కేటిఆర్ మార్చిండు. గంజాయ్, ఇసుక, దేన్ని కేటిఆర్ వదిలిపెట్టలేదని ఆరోపించారు.



సమావేశంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు

## హెడ్‌మాస్టర్లను సొంత జిల్లాలకు బదలీ చేశాకే పోస్టులను భర్తీ చేయాలి

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 27, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో తొలుత గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు బదిలీలు చేపట్టిన తరువాతే ఖాళీగా ఉన్న 750 గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టులలో స్కూల్ అసిస్టెంట్‌లకు పదోన్నతులు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్‌మాస్టార్స్ అసోసియేషన్ సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేసింది. 2018 రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టు మల్టిజోన్ స్థాయిలోకి చేర్చడం జరిగిందన్నారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రాజ గంగా రెడ్డి, ఎస్.గిరధర్‌గౌడ్ తదితరులు మాట్లాడుతూ 2023-24లో స్కూల్ అసిస్టెంట్‌లకు గజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు వచ్చిన ప్పుడు కొన్ని వందలమంది ప్రధానోపాధ్యాయులుగా వారివారి సొంత జిల్లాలకు వెళ్లే అవకాశం లేకపోవడం వల్ల మల్టిజోన్ పరిధిలోని ఇతర జిల్లాల్లో పదవులు పొందడం జరిగిందన్నారు. సీనియర్ ప్రధానోపాధ్యాయులైన వారికి సొంత జిల్లాల్లో పనిచేసే అవకాశం కల్పించాలని,

దీని వల్ల ఎలాంటి ఆర్థిక భారం ఉండదని వారు తెలిపారు. ఈ సమావేశంలో అసోసి యేషన్ ప్రతినిధులు దామోదర్‌రెడ్డి, కృష్ణాచారి, ప్రసూన, శైలజ, ఇందుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ నిందితులను ఎప్పుడు అరెస్టు చేస్తారు?

### నన్ను వదిలేసి అందరిని పిలుస్తున్నారు

### అన్నపూర్ణ క్యాంటీన్లను ఇందిరమ్మ క్యాంటీన్ పేరు మార్చడం దౌర్భాగ్యం: బిజెపి ఎంపి రఘునందన్‌రావు



**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ 18 నెలల పాలన తర్వాత తనను తాను సమీక్షించుకొని ప్రజలకు అందుబాటులో ఉండేటువంటి పనులు, ప్రజలకు ప్రామిస్ చేసినటువంటి ఎన్నికల హామీల గురించి మాట్లాడేందుకు ధైర్యం లేక ప్రజల అటెన్షన్‌ని డైవర్ట్ చేసేందుకు రోజుకో కొత్త పేరు, కొత్త కథతోటి వస్తుందని బిజెపి ఎంపి రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎమర్జెన్సీ వచ్చి 50 సంవత్స రాలు పూర్తయిం దని చెప్పి జూన్ 25వ తారీఖుకి ఈ దేశమంతా ఎమర్జెన్సీని గుర్తు చేసు కొని, భారత రాజ్యాం గాన్ని కాలరాసినటువంటి చీకటి రోజులని గుర్తు చేసుకొని భవిష్యత్ తరాలకి తెలియజేసే కార్యక్రమాలు నడుస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఇంగిత జ్ఞానం పక్కన పెట్టి ఐదు రూపాయలకు అన్నం పెట్టే అన్నపూర్ణ క్యాంటీన్ల పేర్లను ఈ దేశంలో ఎమర్జెన్సీ తీసుకొచ్చిన ఇందిరమ్మ క్యాంటీన్ పేరుగా మార్చడం కాంగ్రెస్ పార్టీ దౌర్భాగ్యాన్ని, దిగజారుడుతనాన్ని తెలుపుతుందన్నారు. 18 నెలలుగా సాగుతున్న ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ వేసి, దానిపై విచారణ నడిపిస్తున్నామంటున్నారు. టెలిఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మొదలైందీ దుబ్బాకలో ఉపఎన్నిక సమయంలో అప్పుడు పోలీసులు మా ఫోన్లు వింటున్నారని నేను అప్పటి డిజిపికి ఫిర్యాదు చేశాను, కానీ స్పందన లేదు. ఎన్నికల సమయంలో, గెలిచిన తర్వాత కూడా ఇచ్చాను. కానీ ఆ ఉత్తరాలు సిట్‌కి చేరలేవు. అప్పుడు ఉన్న డిజి, చీఫ్ సెక్రటరీ, స్పెషల్ సెక్రటరీలను పిలిచారు. ప్రభాకర్ రావును పట్టుకొచ్చినట్టు చెప్పి మిగతా వారిని పట్టుకుంటామని చెబుతున్నారు తప్పితే విచారణ పూర్తి చేసింది లేదన్నారు. టెలిఫోన్ ట్యాపింగ్ బాధితుని నేను. కానీ నన్ను వదిలేసి, పిసిసి ప్రెసిడెంట్‌ను పిలుస్తున్నారంటూ మండిపడ్డారు. మీరు చేయాలనుకుంటున్నది కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ అనే పంచాయితీ చేయడ మేనా? అని ప్రశ్నించారు.ఇంకెప్పుడు నిందితులను అరెస్ట్ చేస్తారని ఆయన ప్రశ్నించారు. 100 శాతం అప్పటి చీఫ్ సెక్రెటరీ చెప్పినట్లుగా ఆ 615 మందిని విచారించాలని డిమాండ్ చేశారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమ

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 29వ తేదీన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా నిజామాబాద్‌కు వస్తున్నారని తెలిపారు. పసుపు రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు కలగడం కోసం, వారు పండిస్తున్నటువంటి పంటకు ధర రెట్టింపు అవ్వడం కోసం, అలాగే పసుపు ప్రాసెసింగ్ యూనిట్స్ ద్వారా అనేక రకాల బైప్రొడక్ట్స్ తయారు చేసి అంతర్జాతీయంగా కూడా మార్కెటింగ్ చేసుకునే విధంగా రైతులకు మేలు చేసే విధంగా నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డును ప్రారంభిస్తారని తెలిపారు. తెలంగాణలో 2014 నుండి 2025 వరకు కేంద్రంలో ఉన్న ఎన్‌డిఏ ప్రభుత్వం దాదాపు లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ వ్యవసాయ రంగానికి ఖర్చు చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 14 పంటలపై క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ మూడే పంటలకు మాత్రమే బోనస్ ప్రకటించి, వాటిలో సగం మంది రైతులకే ఇచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు సంవత్సరానికి ఒక్క ఎకరానికి రూ. 18000 సబ్సిడీ మీద ఎరువులు ఇస్తుంటే.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతులపై అదనపు భారం మోపుతూ ఒక్కొక్క బస్తాకు రూ.25 రవాణా ఛార్జీ కట్టాలంటుందన్నారు. పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

## డాక్టర్ భూమ్‌రెడ్డికి పద్మశ్రీ ఇవ్వాలి

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో శుక్రవారం ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత పర్యటించి, పలువురిని పరామర్శించారు. జాగృతి నాయకుడు జాడి శ్రీనివాస్ నివాసానికి వెళ్లారు. అనంతరం ఇటీవలే మరణించిన డాక్టర్ భూమ్‌రెడ్డి ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఇటీవల మరణించిన గండ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కం సంపత్ నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను ఓదార్చారు. బిసి సంఘాల్లో చాలా చురుకుగా సంపత్ పాల్గొన్నారని, వారి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. అదేవిధంగా ఇటీవలే మరణించిన డాక్టర్ భూమ్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలంగాణలోనే మొట్టమొదటి జనరల్‌సర్జన్, కరీంనగర్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ భూంరెడ్డికి పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. దేశ తొలిప్రధాని నెహ్రూకు ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స చేసిన డాక్టర్ భూమ్‌రెడ్డి విదేశాలకు వెళ్లే అవకాశాలు వచ్చినా వదులుకొని కరీంనగర్‌లో వైద్యసేవలు అందించారని గుర్తు చేశారు. కవిత వెంట జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు దావ వసంత, బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్, జాగృతి నాయకులు జాడి శ్రీనివాస్, తానిపర్తి తిరుపతిరావు, పొన్నం అనిల్ గౌడ్, బిసి సంఘం నాయకులు వారాల శ్రీనివాస్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యం యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఆర్‌అండ్‌బి 64 డిప్యూటీ ఇఇలకు ఇన్‌చార్జీ ఇఇగా బాధ్యతలు

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలశాఖలో ఖాళీగా ఉన్న 64 కార్యనిర్వహక ఇంజినీరు పోస్టులను ఉప కార్యనిర్వహక ఇంజినీర్లను ఇంచార్జీలుగా నియమిస్తూ ఆర్‌అండ్‌బి పూర్తి అదనపు బాధ్యతలు కలిగిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు.తెలంగాణలో 7947 కిమీ నివిడి కలిగిన రోడ్లను హైబ్రిడ్ అన్యుటీ మోడల్‌లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సన్నాహాలుచేస్తున్నది దీనితో ఇఇ క్యాడర్ అధికారుల కొరత ఆర్ అండ్ బిలో ఇబ్బందికరంగా మారింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలు నియామకం చేయకపోవడం, రోడ్లను నిర్లక్ష్యం చేయడంతో తెలంగాణలో రోడ్లు గుంతలమయం అయింది. గతపాలకులు అప్పులు చేయడంతో వాటి కిస్తీలు కట్టడం కు నిధులు పరిమితం కావడంతో ప్రైవేట్ పబ్లిక్ పార్టిసిపేషన్‌తో రోడ్లు వేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. అందులో భాగంగా ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ రోడ్లను మరమ్మతు చేయడానికి గుర్తించారు.

పంచాయతీరాజ్‌కు చెందిన 5190 కిమి రోడ్లు కూడా హామ్ పద్దతిలో బాగు చేయబో తున్నారు. తొలుత 17వేల కి.మీ రోడ్లు బాగుచేయబోతున్నారు. వీటికి రూ.28వేల కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారు.హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ రోడ్లకు సంబంధించి 40శాతం నిధులు ప్రభుత్వం సమకూర్చుతుంది.మిగితా కాంట్రాక్టు సంస్థ60శాతం రుణాల ద్వారా సమకూర్చుతుంది. ఈ రోడ్లపై ప్రయాణించే వాహనాలకు ఏలాంటి టోల్ వసూలు చేయమని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో హరీష్ రావు అడిగిన ప్రశ్నకు సమాధానం ఆర్‌అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పడంతో గ్రామీణ, జిల్లా మండల రహదారుల్లో ప్రయాణించేవారు ఆనందం వ్యక్తంచేశారు.

## అటవీశాఖ అధికారుల బాధ్యత మరింత పెరిగింది

### ఎఫ్‌ఆర్‌బిల పాసింగ్ పెరేడ్‌లో అటవీశాఖ ముఖ్యకార్యదర్శి సువర్ణ

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** అటవీ అధికారులు, ఉద్యోగుల బాధ్యత మరింత పెరిగిందని, విధి నిర్వహణలో నిబద్ధతతో వ్యవహ రించాలని అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి సువర్ణ అన్నారు. శుక్రవారం దూలపల్లిలోని ఫారెస్టు అకాడమిలో జరిగిన అటవీశాఖ క్షేత్రాధికారులుగా (ఎఫ్‌ఆర్‌వో) ఎంపికై, 18 నెలలు శిక్షణను ముగించుకున్న మహారాష్ట్రకు చెందిన 32మంది ఎఫ్‌ఆర్‌వో అధికారుల పాసింగ్‌అవుట్ పెరేడ్ ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె వారి నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జరిగిన కార్య క్రమంలో ఆమె మాట్లాడుతూ..పర్యావరణ మార్పులు,అడవులపై ఒత్తిడి కారణంగా ఫారెస్టు అధికారులపై ఒత్తిడి పెరిగిందని, ఇటువంటి సమయం లోనే అధికారులు మరింత సమర్ధవంతంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ డా. ఎస్ జే ఆశా (ఐఎఫ్ ఎస్), కోర్స్ డైరెక్టర్ ప్రవీణ (ఐఎఫ్ఎస్) ఇతర అకాడమీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ అటవీ శాఖలో శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో సమస్యలను సమర్ధ వంతంగా 32మంది అధికారులతో కూడిన 10వ బ్యాచ్ అటవీ క్షేత్రస్థాయి అధికారుల 18 నెలల శిక్షణా కార్యక్రమం 2023 డిసెంబర్ 28న ప్రారంభమై శుక్రవారంతో ముగిసింది. అడవుల్లో విధులు, ఎదురయ్యే సవాళ్లు, రక్షణ, సంబంధిత అంశాలపై ఈ శిక్షణ ఉంటుంది. దీనిలో భాగంగా వెపన్ ట్రెనింగ్, సర్వే ట్రెనింగ్‌లపై ప్రత్యేక శిక్షణ ఫారెస్ట్ అకాడెమీలో ఇచ్చారు. శిక్షణ ముగింపులో జరిగిన పరీక్షలలో శుభం దశరథ్ ఇంగాలే, ప్రాచీ అనిల్ ప్రథమ స్థానంలో నిలవడంతో పాటు, క్రీడల్లోనూ ప్రతిభ చూపి ఓవరాల్ ఆల్ రౌండర్‌గా మనీషా క్రాంతిలాల్ నిలిచారు.

## రాష్ట్రవ్యాప్తంగా మినీగోదాముల నిర్మాణం

### నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాలకు

### ప్రణాళికలు సిద్ధం చేస్తున్న అధికారులు

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** ప్రభుత్వం మహిళా సంఘాలు, రైతుల కోసం అదిరిపోయే శుభవార్త చెప్పింది! పంట చేతికి వచ్చినా సరైన ధర కోసం ఎదురు చూసే అన్నదాతల కోసం రాష్ట్రవ్యాప్తంగా మినీ గోదాములు నిర్మించనుంది. ఒక్కో గోదాము నిర్మాణానికి రూ.15 లక్షలు కేటాయిస్తూ, నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించనుంది. తెలంగాణలో అధికారంలో ఉన్న రేవంత్ సర్కార్.. రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమం కోసం కీలక చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా మహిళలు, అన్నదాతల అభివృద్ధి కోసం నిర్ణయాలు తీసకుంటుంది. ఇప్పటికే మహిళా సంఘాల కోసంరూ. 10 లక్షల బీమా, వారి చేత పెట్రోల్ బంకులుతెరిపించడం వంటి నిర్ణయాలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వర్ ఇప్పుడు వారికి మరో శుభవార్త చెప్పెందుకు సిద్ధమైంది.మహిళా సంఘాలకు, అన్నదాతలకు ప్రయోజనం కలిగించే నిర్ణయం తీసుకుంది.దీనిలో భాగంగా మహిళాసంఘాలకు రూ.15 లక్షల లబ్ధి కలిగించేందుకు ముందుకు వచ్చింది.పంట చేతికొచ్చిన తర్వాత. మంచి ధరవచ్చే వరకుఆగి అమ్ముకుందామనుకునే అన్నదాతలకు గోదాముల కొరత తీవ్ర సమస్యగా మారింది.ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వంకీలక నిర్ణయం తీసుకుంది.రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మినీ గోదాములు నిర్మించడానికి చర్యలు ప్రారంభించింది. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) ఆధ్వర్యంలో వీటి నిర్మాణానికి ప్రణాళికలు రచిస్తోంది.దీనిలో భాగంగా ఒక్కో గోదాము నిర్మాణానికి రూ.15 లక్షలు కేటాయించేందుకు రేవంత్ సర్కార్ ముందుకు వచ్చింది. అంతేకాకుండా గోదాముల నిర్వహణ బాధ్యతలను మహిళా రైతు సంఘాలు, మండల సమాఖ్యలకు అప్పగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులు వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు మండలాల్లో గోడౌన్ల నిర్మాణం కోసం అనువైన ప్రాంతాల ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. ఇప్పటికే కొన్ని మండలాల్లో భూములు గుర్తించినట్లు అధికారులు తెలిపారు.ఒక్కో గోదాములో ఎన్ని క్వింటాళ్ల ధాన్యం నిల్వచేయవచ్చు అనే దానిపై నాబ్ కిసాన్ సంస్థ.. అంచనాలు రెడీ చేస్తుంది. త్వర లోనే రాష్ట్రవ్యాప్తంగా గోదాముల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతుండటంతో అధికారులు దీనిపై చర్యలు వేగవంతం చేశారు.ఈ గోదాములు అందుబాటులోకి వస్తే.. రైతులు తమ ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసుకోవడమే కాక..వారి ఆశించిన ధరలు వచ్చినప్పుడు పంటలను అమ్ముకోవచ్చు. ఈ గోదాముల నిర్మాణం, నిర్వహణను సెర్ప్ పర్యవేక్షించనున్నది. అలానే వీటి నిర్వహణపై మహిళా సంఘాలకు, సమాఖ్యలకు శిక్షణ అందించనుంది. మినీగోదాముల నిర్మాణానికి స్థలాలు గుర్తించిన మండలాల్లో త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. మహిళా సంఘాలకు గోదాముల నిర్వహణ, బాధ్యతలు అప్పగించడం రాష్ట్ర చరిత్రలో ఇది ప్రథమం. రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల్లో మినీ గోదాముల నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.




## స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తాం

### మాజీ ఎంపి హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** లోకల్ బాడీ ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేస్తామని మాజీ ఎంపి హనుమంతరావు ప్రకటించారు.శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాజీ ఎంపీ వి.హనుమంతరావు మాట్లాడుతూ ఇందిరా గాంధీ బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తదని ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. ప్రజలు తీర్పు ఇచ్చాక బీజేపీ నాయకులు ఎమర్జెన్సీ అంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఎమర్జెన్సీ డ్రామాలు బంద్ చేయాలని బిజెపిని హెచ్చరించారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉందని హైకోర్టులో కేసు ఉన్నందున ఎన్నికలు ఆపామన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు సిఎం రేవంత్‌రెడ్డి చేసిన కులగణన దేశంలో తెలంగాణ దిక్సూచిగా నిలిపారు.

పూర్వం భార్యలు.. భర్తలను కాపాడండని దేవుళ్లను వేడుకునే వారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. కానీ ఇప్పుడు భార్యలే భర్తలను చంపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నంబర్‌వన్ సిటీ కావాలంటే ఇలాంటి చెడు సంప్రదాయం దూరం చేయాలని ఆయన అన్నారు. భార్యాభర్తలు కలిసి జీవించాలని, భార్యలు భర్తపై ప్రేమ చూపించాలని, అలాగే పిల్లలు తల్లిదండ్రులపై ప్రేమ చూపించాలని అప్పుడే ఫ్యామిలీ బాగుంటుందని చెప్పారు. లవ్ ఎఫైర్స్ పక్కన పెట్టాలి.. ప్రేమ ఉంటే పెళ్లి చేసుకోండి కానీ, తల్లిదండ్రులను చంపకండి, భర్తలను చంపకండి.. అని విహెచ్ ఉద్బోధించారు. హైటెక్ సిటీలో ఏదైతే జరుగుతుందో దానిపై నేను మంత్రి శ్రీధర్‌బాబుకు లేఖ రాస్తానని విహెచ్ స్పష్టం చేశారు.

## ఎంబిసి యువతకు నైపుణ్య శిక్షణ

### నేటి నుంచి జూలై 12 వరకు దరఖాస్తులు స్వీకరణ

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన తరగతులకు చెందిన యువతకు నైపుణ్య శిక్షణను ఇవ్వనున్నారు. తెలంగాణ ఎంబిసి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధ్వర్యంలో ఈ నైపుణ్యాల శిక్షణను ఇవ్వ నున్నట్టు ఎంబిసిడి కార్పొరేషన్ సిఇఒ కె అలోక్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీసీ నిరుద్యోగ యువతీయువకులకు వివిధ నైపుణ్యాలను పెంపొందించడానికి హైదరాబాద్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ నాలుగు రోజులపాటు ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు ట్రావెలింగ్ అలవెన్స్‌తోపాటు భోజన, వసతి సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు.

నిరుద్యోగులు 21 నుండి 30 సంవత్సరాల వారు అర్హులని పేర్కొన్నారు. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలని.. ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రం అది కూడా ఎంబిసిలోని 36 కులాలకు చెందిన వారే అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థి ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించారు. గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షల వరకు, పట్టణ ప్రాం తంలో రూ.2 లక్షల వరకు వార్షికాదాయం కలిగి ఉండాలని సూచించారు. దరఖాస్తులను నేటి(జూన్ 28) నుంచి జూలై 12 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని.. అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను జతపరిచి వారివారి జిల్లాలోని జిల్లా బిసి అభివృద్ధి అధికారికి జూలై 14 సాయంత్రం 5 గంటల్లోగా సమర్పించాలని సూచించారు.



నాంపల్లిలోని టిజిపిఎస్సీ కార్యాలయం వద్ద పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న గ్రూప్-2 అభ్యర్థులు

## పోస్టింగ్‌ల జాబితా ప్రకటించాలి

### గ్రూప్-2 అభ్యర్థుల డిమాండ్

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** మెడికల్ వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేసి, పోస్టింగ్స్ లిస్ట్ ప్రకటించాలని గ్రూప్ 2కి సెలెక్ట్ అయిన అభ్యర్థులు టిజిపిఎస్సీ, గాంధీభవన్‌లో వినతిపత్రాలు సమర్పించారు. 2022లో నోటిఫికేషన్ ఇచ్చి, 2024లో పరీక్ష నిర్వహించి, 2025 మార్చిలో ఫలితాలు ప్రకటించారని, అయితే ఇంత వరకు మెడికల్ వెరిఫికేషన్ పూరినతచేసి పోస్టింగ్ జాబిత ప్రకటించలేదని ఈ సందర్భంగా అభ్యర్థులు పేర్కొన్నారు. నోటిఫికేషన్ నాటి నుండి మూడు సంవత్సరాలు గడుస్తున్నా గ్రూప్ 2 ప్రక్రియ పూర్తి కాలేదదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వస్తే మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున వీలైనంత త్వరగా తదుపరి ప్రక్రియ పూర్తి చేసి అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వాలని అభ్యర్థులు ప్రభుత్వానికి, టిజిపిఎస్సీకి విజ్ఞప్తి చేశారు.

## బాలుడిని బలిగొన్న టిప్పర్

### తల్లి ఎదుటే మృత్యు ఒడిలోకి..

**హైదరాబాద్ (దుండిగల్), జూన్ 27, ప్రభాతవార్త:** పద అమ్మ.. ఆలస్యం అవుతుందంటూ ఆ బాబు తల్లి స్కూటీపై పాఠశాలకు బయలుదేరాడు. ఇంకా సేపట్లో పాఠశాలలోకి చేరుతారనేలోగా మృత్యువు టిప్పర్ రూపంలో దూసుకు వచ్చింది. నిర్లక్ష్యంతోపాటు అతివేగంగా దూసుకువచ్చిన టిప్పర్ వెనుక నుండి వీరు ప్రయాణిస్తున్న స్కూటీని ఢీకొట్టింది. దీంతో అప్పటి వరకు తల్లిని పట్టుకొని ఉన్న ఆ బాలుడు ఎగిరి టిప్పర్ టైర్ల కిందపడి నలిగిపోయాడు. చూస్తుండగానే తల్లి ఎదుటే మృత్యు ఒడిలోకి చేరాడు. ఈ హృదయ విదారకమైన ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా ప్రాంతానికి చెందిన రాజు దంపతులు దుండిగల్ పురపాలిక పరిధి మల్లంపేటలోని ఆకాష్ లేఅవుట్‌లో నివాసం ఉంటున్నారు. వీరి కుమారుడు అభిమన్యు (6) స్థానికంగా ఉన్న గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఒకటో తరగతి చదువుతున్నాడు. రోజు మాదిరిగానే శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు తల్లి ద్విచక్రవాహనంపై కొడుకు అభిమన్యుని తీసుకొని పాఠశాలకు బయలుదేరారు. ఒఆర్ఆర్ సమీపంలోని పల్లవి పాఠ శాల సమీపంలోకి చేరుకోగానే వెనుక నుండి దూసుకువచ్చిన టిప్పర్ వీరి స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తల్లి వెనకాల కూర్చున్న బాలుడు ఎగిరి టిప్పర్ వెనక చక్రాల కిందపడి నలిగిపోయాడు. తల్లికి గాయాల య్యాయి. ఈ హఠాత్పరిణామం నుండి తల్లి తేరుకునేలోపే బాలుడు మృత్యు ఒడిలోకి చేరిపోయాడు.



అభిమన్యు(ఫైల్)

# టీమిండియాకు ప్లానింగ్ లోపం



## ఫీల్డింగ్ నుండి లోయర్ ఆర్డర్ వరకూ వైఫల్యం
## రెండో టెస్టుకు టీమిండియా గట్టెక్కేనా?

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో భారత్ ఘోర పరాజయం చవిచూసింది. ఈ మ్యాచ్‌లో ఐదు సెంచరీలు చేసినప్పటికీ విజయం దక్కలేదు. చిన్న చిన్న పొరపాట్లతో భారీ ముల్యం చెల్లించాల్సి వచ్చింది. భారత్ ఓటమికి ప్రధాన కారణాల్లో ఫీల్డింగ్ లోపాలు ఒకటి. ముఖ్యంగా యశస్వి జైస్వాల్ వదిలిపెట్టిన క్యాచ్‌లు మ్యాచ్ ఫలితాన్ని మార్చేశాయి. బెన్ డకెట్ తొలి, రెండో ఇన్నింగ్స్‌లోను జైస్వాల్ క్యాచ్‌లు మిస్ చేశాడు. దీంతో క్రీజులో ఎక్కువ సేపు ఉండి ఇంగ్లాండ్‌కు సూపర్ నాక్ ఆడాడు. రెండో ఇన్నింగ్స్‌లో 97 పరుగుల వద్ద వదిలిన క్యాచ్ తర్వాత డకెట్ మరో 51 పరుగులు చేశాడు. ఆరంభంలోనే బెన్ డకెట్ ఇచ్చిన క్యాచ్‌లను బుమ్రా, రిషబ్ పంత్‌లు కూడా వదిలేసారు. మొదటి ఇన్నింగ్స్‌లో 5 క్యాచ్‌లు వదిలేశారు. రెండోఇన్నింగ్స్‌లోకూడా అదే సంఖ్యలో క్యాచ్‌లు మిస్‌చేశారు. ఇక లోయర్ ఆర్డర్ బ్యాటింగ్ మరీ దారుణంగా ఉంది. భారత బ్యాటింగ్ మొదటి ఇన్నింగ్స్‌లో 430/3 పరుగులతో బలమైన స్థితిలో ఉండి 471 వద్ద ఆలౌటైంది. చివరి 7 వికెట్లు కేవలం 41 పరుగులకే కోల్పోయింది. రెండో ఇన్నింగ్స్‌లోనూ ఇదే పరిస్థితి కనిపించింది. చివరి 6 వికెట్లు కేవలం 31 పరుగులకే పడిపోయాయి. రెండు ఇన్నింగ్స్‌లలో టెయిల్ ఎండ్ ఆటగాళ్లు పెద్దగా రాణించలేకపోయారు. ఒత్తిడి తట్టుకోలేక పోయారు. అలాగే భారత స్టార్ బౌలర్లు మ్యాచ్ చివరిరోజు తమ సామర్థ్యాన్ని చూపలేక బౌలింగ్‌లో తేలిపోయారు. జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్, శార్దూల్ ఠాకూర్ వంటివారు డకెట్-క్రాలీ భాగస్వామ్యాన్ని ఛేదించడంలో విఫలమయ్యారు. డకెట్ 149 పరుగులతో ఆడగా, క్రాలీ 65 పరుగులు చేశాడు. మైదానం మారుతున్న సమయంలో బంతికి స్పిన్, బౌన్స్ తగ్గిపోవడం కూడా బౌలర్లకు అనుకూలించలేదు. తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా 5 వికెట్లు తీసుకుని పర్వాలేదనిపించినా అప్పటికే ఇంగ్లాండ్ బిగ్ స్కోర్ మార్కును దాటింది. మిగతా బౌలర్లు రాణించలేకపోయారు. రెండో ఇన్నింగ్స్‌లో అయితే, మొత్తంగా బౌలర్లు ప్రభావం చూపలేకపోయారు. కాగా భారత్ టీం ఒత్తిడిని జయించలేక పోయింది. 371 పరుగుల లక్ష్యాన్ని డిఫెండ్ చేయడం ఓ సవాల్ అయినా, బౌలింగ్ యూనిట్ చివరి రోజు భారత్ పూర్తిగా ఒత్తిడిలో పడిపోయింది. బ్యాటింగ్‌లో సెంచరీలు చేసిన జట్టుకు, విజయం వైపు దూకుడుగా వెళ్లే ఆత్మవిశ్వాసం కనిపించలేదు. ఫీల్డింగ్‌లో జరిగిన చిన్నచిన్న తప్పిదాలు మ్యాచ్‌పై ప్రభావం చూపాయి. ఇంగ్లాండ్ బ్యాటింగ్ సమయంలో భారత ప్లేయర్లలో ఒత్తిడి కనిపించింది. ముఖ్యంగా బౌలర్లు వికెట్లు పడకపోవడంతో ఇది స్పష్టంగా కనిపించింది. ఇది ఫీల్డింగ్‌పై కూడా ప్రభావం చూపించింది.



అనిష్ భన్వాలా



నర్మద నితిన్

## త్రిశూల్ షూటింగ్ రేంజ్‌లో..
# భారత్ షూటర్ల విజయం
## అగ్రస్థానంలో అనిష్, నర్మద

**న్యూఢిల్లీ:** త్రిశూల్ షూటింగ్ రేంజ్‌లో భారత్ షూటర్లు అనిష్ భన్వాలా, మహిళల విభాగంలో నర్మద నితిన్ విజయం సాధించారు. డెహ్రాడూన్‌లోని మహారాణా ప్రతాప్ స్పోర్ట్స్ కాలేజీలోని త్రిశూల్ షూటింగ్ రేంజ్‌లో శుక్రవారం జరిగిన 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ పురుషుల జాతీయ సెలక్షన్ ట్రయల్4లో ఒలింపియన్ అనిష్ భన్వాలా వరుసగా రెండోసారి విజయం సాధించాడు. ఫైనల్స్‌లో అనిష్ 30 పాయింట్లు సాధించాడు, ఇండియన్ నేవీకి చెందిన ప్రదీప్ సింగ్ షెకావత్ రెండవ స్థానంలో నిలిచాడు, అతని రాష్ట్ర సహచరుడు ఆదర్శ్ సింగ్ 23 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచాడు. అంతకుముందు, అనిష్ స్టేజ్ 1లో 291 పాయింట్లు సాధించి మొత్తం 584-20 స్కోరుతో మొదటి స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించిన తర్వాత, క్వాలిఫికేషన్ స్టేజ్ 2లో 293 పాయింట్లు జోడించాడు. ఆదర్శ్ 581-14 స్కోరుతో రెండవ స్థానంలో నిలిచాడు, మన్దీప్ సింగ్ 579-16 స్కోరుతో మూడవ స్థానంలో నిలిచాడు. భవేష్ షెకావత్ (577-10), ఉదయవీర్ సిద్ధు (576-15), మరియు ప్రదీప్ (574-22) అర్హత రౌండ్ నుండి మొదటి ఆరు స్థానాల్లో నిలిచారు. దీనితో, అనిష్, నీరజ్ కుమార్ మరియు ఆదర్శ్ 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ జాతీయ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచారు, సెప్టెంబర్‌లో చైనాలోని నింగ్బోలో జరిగే ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లు 2025 మరియు ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్‌కు అర్హత సాధించే అవకాశం ఉంది. ఇక మహిళల విభాగంలో ఎయిర్ రైఫిల్ ట్రయల్3లో నర్మద విజయం సాధించింది. మహిళల 10 మీటర్ల రైఫిల్ ట్రయల్స్‌లో నర్మద నితిన్ 253.7 స్కోరుతో ట్రయల్3లో అగ్రస్థానంలో నిలిచింది, సోనమ్ మస్కర్ 252 స్కోరుతో రెండవ స్థానంలో నిలిచింది. రాజశ్రీ సాంచెటి 230 స్కోరుతో మూడవ స్థానంలో నిలిచింది. అంతకుముందు, అర్హత రౌండ్‌లో మెహులి ఘోష్ 632.2 స్కోరుతో, సోనమ్ 632.1 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచారు. రాజశ్రీ 631.9 స్కోరుతో మూడో స్థానంలో నిలిచారు, శ్రేయ అగర్వాల్ (630.5), విదర్శ కె. వినోద్ (630.3), నర్మద (629.5), అయోనికా పాల్ (629.4), ధ్యానేశ్వరి పాటిల్ (629.3) టాప్ ఎనిమిదో స్థానంలో ఉన్నారు.

## యుఎస్ ఓపెన్ బ్యాడ్మింటన్..
## క్వార్టర్ ఫైనల్స్‌కు ఆయుష్, తన్వి



**న్యూఢిల్లీ:** యుఎస్ ఓపెన్ సూపర్ 300 టోర్నమెంట్-2025లో భారత మహిళల, పురుషుల యువ షట్లర్లు క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. అమెరికాలోని అయోవాకు చెందిన మిడ్-అమెరికా సెంటర్‌లో జరిగిన మ్యాచ్‌లో ఆయుష్ శెట్టి మరియు తన్విశర్మ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. ఆయుష్ శెట్టి తన దేశస్థుడు తరుణ్ మన్నెపల్లిపై మూడు గేమ్‌ల (21-12, 13-21, 21-15) హోరాహోరీగా జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో విజయం సాధించగా, తన్వి థాయిలాండ్‌కు చెందిన పిచ్చమోన్ ఒపట్నిపుత్‌ను 21-18, 21-16 తేడాతో ఓడించింది. క్వార్టర్ ఫైనల్లో ఆయుష్ మాజీ జూనియర్ ప్రపంచ ఛాంపియన్ చైనీస్ తైపీకి చెందిన కువో కువాన్‌లిన్‌తో తలపడనున్నాడు. అలాగే మహిళల విభాగంలో మొదటి రౌండ్‌లోనే రెండో సీడ్ క్రీడాకారిణిని ఓడించిన 16 ఏళ్ల తన్వి, 2025లో తన తొలి వరల్డ్ టూర్ ఈవెంట్‌లో చివరి ఎనిమిది స్థానాలకు చేరుకోవడానికి ఉన్నత ర్యాంక్ ఉన్న క్రీడాకారిణిపై వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. క్వార్టర్ ఫైనల్స్‌లో తన్వి మలేషియాకు చెందిన కరుపతేవన్ లెత్సనాతో తలపడనుంది, ఆమె భారత్‌కు చెందిన ఆకర్షి కశ్యప్‌పై మూడు గేమ్‌లతో (21-17, 20-22, 21-13) విజయం సాధించి చివరి ఎనిమిది స్థానాల్లో తన స్థానాన్ని బుక్ చేసుకుంది. ఇక పురుషుల డబుల్స్‌లో, భారత యువ ద్వయం హరిహరన్ అంసకరుణన్-రూబన్ కుమార్ రెంథినసబాపతి కెనడా జోడీ లై-యాకురాపై వరుస గేమ్ (21-10, 21-17) విజయం సాధించారు. ఇంతలో, ఇతర యువ భారత మహిళా సింగిల్స్ క్రీడాకారిణులు, అన్మోల్ ఖర్బ్ మరియు ఇరా శర్మ, డానిష్ మరియు ఉక్రేనియన్ ప్రత్యర్థుల చేతిలో తమ తమ మ్యాచ్‌ల్లో ఓడిపోయి రెండవ రౌండ్‌లోనే పోటీ నుండి నిష్క్రమించారు.

# ఓటమి దిశగా బంగ్లాదేశ్
## రెండో ఇన్నింగ్స్‌లో 96 రన్స్‌తో శ్రీలంక ఆధిక్యం



**న్యూఢిల్లీ:** రెండో టెస్టులో బంగ్లాదేశ్ ఓటమి దిశగా సాగుతోంది. మూడోరోజు శుక్రవారం ఆట ముగిసే సమయానికి బంగ్లా జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు కోల్పోయి 115 పరుగులు మాత్రమే చేసింది. శ్రీలంక తొలి ఇన్నింగ్స్ స్కోరుకు బంగ్లాదేశ్ ఇంకా 96 పరుగులు వెనకబడి ఉంది. లిట్టన్ దాస్ (13) క్రీజులో ఉన్నాడు. లంక బౌలర్లు ధనంజయ డిసిల్వ (4-1-13-2), ప్రభాత్ జయసూర్య (15-2-47-2), తిరిందు రత్నాయకే (2.4-0-10-1), అశిత ఫెర్నాండో (8-1-22-1) చెలరేగడంతో బంగ్లా జట్టు సెకండ్ ఇన్నింగ్స్‌లో పేకమేడలా కూలుతోంది. ఆ జట్టు ఆటగాళ్లు ఒక్కరు కూడా క్రీజ్‌లో కుదురుగా నిలబడలేకపోయారు. ఇప్పటి వరకూ ఔటైన 6 గురు రెండంకెల స్కోర్లు మాత్రమే చేయగలిగారు కానీ భారీ స్కోర్ చేయలేకపోయారు. షద్మాన్ ఇస్లాం 12, అనాముల్ హక్ 19, మొమినుల్ హక్ 15, నజ్ముల్ షాంటో 19, ముష్ఫికరల్ రహీం 26, మెహిది హసన్ 11 పరుగులకు ఔటయ్యారు. 290/2 స్కోర్ వద్ద శుక్రవారం ఆటను ప్రారంభించిన శ్రీలంక మరో 168 పరుగులు జోడించి మిగిలిన 8 వికెట్లు కోల్పోయింది. ఓవర్‌నైట్ బ్యాటర్ నిస్సంక తన సెంచరీకి మరో 12 పరుగులు జోడించి 158 పరుగుల వద్ద ఔటయ్యాడు. మరో ఓవర్‌నైట్ బ్యాటర్ జయసూర్య తన వ్యక్తిగత స్కోరుకు మరో 5 పరుగులు జోడించి ఔటయ్యాడు, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లలో కుశాల్ మెండిస్ (84) సెంచరీకి చేరువై ఔట్ కాగా, కమిందు మెండిస్ (33) ఓ మోస్తరు స్కోరు చేశాడు. అంతకు ముందు దినేష్ చండిమల్ (93) తృటిలో సెంచరీ మిస్ కాగా, లహీరు ఉడార 40 పరుగులు చేశాడు. మొత్తంగా శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 458 పరుగులకు ఆలౌట్ అయింది. బంగ్లా బౌలర్లలో తైజుల్ ఇస్లాం 5, నయిమ్ హసన్ 3, నహిద్ రాణా ఒక వికెట్ పడగొట్టారు. అంతకు ముందు బాంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులకు ఆలౌట్ అయింది.

## ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో..
# ఛాంపియన్‌గా భారత్ మహిళా జట్టు

**న్యూఢిల్లీ:** ఆసియా ఛాంపియన్‌షిప్‌లో మహిళల ఫ్రీస్టైల్ పోటీలో భారత మహిళా రెజ్లింగ్ జట్టు ఓవరాల్ ట్రోఫీని కైవసం చేసుకుంది. వియత్నాంలోని వుంగ్ టౌలో జరిగిన సీనియర్ ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో అండర్23 మహిళల రెజ్లింగ్ జట్టు విజయం సాధించిన తర్వాత, అండర్17 మహిళా రెజ్లర్లు కూడా అసాధారణమైన ధైర్యం, దృఢ సంకల్పం మరియు నైపుణ్యాన్ని ప్రదర్శించారు. భారత్ మహిళల జట్టు వెయిట్ విభాగాలలో ఆధిపత్యం చెలాయించింది, మొత్తం 10 పతకాలు గెలుచుకుంది 5 స్వర్ణాలు, 3రజతాలు మరియు 2కాంస్యాలు, తద్వారా 215 పాయింట్లతో ఛాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకుంది. చైనా 151 పాయింట్లతో రెండవ స్థానంలో ఉండగా, జపాన్ 149 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచింది. భారత్ అండర్17 ఫ్రీస్టైల్ రెజ్లింగ్ జట్టు 3 స్వర్ణాలు, 2 కాంస్య పతకాలను కైవసం చేసుకుంది. మొత్తం మీద మొదటి మూడు ర్యాంకింగ్‌లలో తృటిలో స్థానం కోల్పోయి జట్టు ట్రోఫీని గెలుచుకోలేకపోయినప్పటికీ, వ్యక్తిగత అథ్లెట్ల ప్రదర్శన, ముఖ్యంగా భారీ బరువు విభాగాలలో అసాధారణమైన ప్రదర్శన కనపరిచారు. 65 కిలోల విభాగంలో గౌరవ్ పునియా, 92 కిలోల విభాగంలో అర్జున్ రుహిల్, 110 కిలోల విభాగంలో లాకీ బంగారు పతకాలు గెలుచుకున్నారు.

# రుణాలకు పెరుగుతున్న డిమాండ్..

**ముంబై, జూన్ 27:** సాధారణంగా బ్యాంకుల వద్ద విద్యారుణం తీసుకుని ఉన్నత విద్యను అభ్యసిస్తారు. మరికొందరు వ్యక్తిగత రుణాలను తీసుకుని, వాటిని చదువుకు ఉపయోగిస్తారు. ఈ నేపథ్యంలో ఈ రెండు రకాల రుణాల మధ్య తేడాలేమిటి, రెండింటిలో ఏది మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం. విద్యారుణాలను చదువుకోవటానికి మాత్రమే మంజూరు చేస్తారు. వీటిని ఉపయోగించుకుని మన దేశంతో పాటు విదేశాల్లో కూడా చదువుకోవచ్చు. తక్కువ వడ్డీ రేటుతో పాటు రుణం తీర్చడానికి ఎక్కువ సమయం ఉంటుంది. విద్యార్థులు తమ చదువు పూర్తయిన తర్వాత, ఉద్యోగం చేరిన అనంతరం విద్యా రుణాన్ని చెల్లించడం మొదలుపెట్టవచ్చు. అయితే బ్యాంకుల నుంచి విద్యారుణం పొందటానికి వివిధ పత్రాలు చాలా అవసరం. అడ్మిషన్ నిర్ధారణ, కోర్సు ఫీజు షెడ్యూల్ తదితర సమగ్రమైన డాక్యుమెంట్ల సమర్పించాలి. అన్ని పత్రాలను పరిశీలించిన తర్వాతనే రుణం మంజూరు చేస్తారు. పర్సనల్ రుణాలను వ్యక్తిగత ఖర్చులు, అవసరాల కోసం తీసుకుంటారు. వివాహం, ఇంటి నిర్మాణం, చదువు, వైద్యం.. ఇలా అన్ని అవసరాలకూ వీటిని వాడుకోవచ్చు. వ్యక్తిగత రుణాలను బ్యాంకులు త్వరగానే మంజూరు చేస్తాయి. కానీ వీటికి వడ్డీరేటు ఎక్కువ. మంచి క్రెడిట్ స్కోర్ ఉంటే ఒక్కరోజులోనే రుణం పొందే అవకాశం ఉంటుంది. ఈ రుణ వాయిదాలు చెల్లింపులకు సమయం ఉండదు. రుణం తీసుకున్న తర్వాత నెల నుంచే ఈఎంఐల రూపంలో కట్టడం ప్రారంభించాలి.




విద్యా రుణాలు, వ్యక్తిగత రుణాల మధ్య తేడా ఏమిటంటే వాటి వడ్డీరేటు,చెల్లించే కాలపరిమితి అని చెప్పవచ్చు. విద్యారుణాలను సుమారు 15 ఏళ్ల వరకూ తక్కువ వడ్డీతో చెల్లించే అవకాశం ఉంటుంది. నెలవారీ వాయిదాలు కూడా చాలా తక్కువగా ఉంటాయి. మరో వైపు వ్యక్తిగత రుణాలకు వడ్డీరేటు ఎక్కువ. సుమారు ఐదేళ్ల వరకూ మాత్రమే కాలవ్యవధి ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టంలో సెక్షన్ 80ఇ ప్రకారం.. విద్యా రుణాలపై చెల్లించే వడ్డీకి మినహాయింపు లభిస్తుంది. అప్పు చెల్లించడం ప్రారంభించిన రోజు నుంచి ఎనిమిదేళ్ల వరకూ ఈ అవకాశం ఉంటుంది. చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగంలో చేరిన తర్వాత నుంచి వాయిదాలు కట్టడం ప్రారంభించవచ్చు. కానీ వ్యక్తిగత రుణాల విషయంలో ఈ అవకాశం లేదు. ఈ నేపథ్యంలో ఉన్నత చదువుల కోసం విద్యారుణాలే ఉపయోగంగా ఉంటాయి.

## జపాన్‌లో స్కూల్ బ్యాగుల ధరలు అధికం

**టోక్యో, జూన్ 27:** జపాన్‌లో స్కూల్ బ్యాగుల (ప్రత్యేకంగా రాండోసేలు అనే బ్యాగులు) ధరలు ఎక్కువగా ఉండటానికి కొన్ని ముఖ్యమైన కారణాలు ఉన్నాయి. ఇవి సాధారణంగా రూ.18,000 - రూ.60,000 వరకు కూడా ఉంటాయి. ఇందులో ప్రధానమైన కారణాలుఇవే. నాణ్యత రాండోసేలు చాలా పక్కాగా తయారు చేస్తారు. వాటిలో పటిష్టమైన సింథటిక్ లెదర్ వాడతారు. వాటిని పిల్లలు 6 ఏళ్ల వయసులో కొనుగోలు చేసి 6 సంవత్సరాల పాటు ఉపయోగించ గలిగేలా చేస్తారు. వాటి నిర్మాణం వెన్నెముకకు మద్దతివ్వడానికీ, బ్యాలెన్స్ మెరుగుగా ఉండడానికీ రూపొందించి తయారు చేస్తారు. పెద్ద మొత్తంలో ఈ బ్యాగులు చేతితోనే తయారు చేస్తారు. ధర పెరగడానికి ముఖ్యమైన కారణం.. వాటిలో వివరణాత్మక స్టిచింగ్, శ్రమతో చేసిన డిజైన్ ఉంటాయి. బ్యాగ్ ఒకసారి కొనుగోలు చేస్తే 6 సంవత్సరాల పాటు మళ్లీ కొనాల్సిన అవసరం ఉండదు. దీర్ఘకాలిక పెట్టుబడి అనే భావనతో తల్లిదండ్రులు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉంటారు. రాండోసేరు అని పిలువబడే జపనీస్ స్కూల్ బ్యాగులు ఖరీదైనవి. వాటి అధిక నాణ్యత, మన్నిక, నైపుణ్యం కారణంగా ధరలు ఎక్కువగానే ఉంటాయి. అవి ప్రీమియం పదార్థాలతో తరచుగా తోలుతో తయారు చేస్తారు. ప్రాథమిక పాఠశాల మొత్తం, సాధారణంగా ఆరు సంవత్సరాలు ఉండేలా రూపొందిస్తారు. అలాగే వాటిని తరచుగా నైపుణ్యం కలిగిన చేతివృత్తుల వారు చేతితో తయారు చేస్తారు. ఒక వేళ పిల్లలు నీటిలో మునిగినా అవి పిల్లలు మునిగి పోకుండా కాపాడుతాయి. నీటిలో జాకెట్ ప్రూఫ్‌లా పని చేస్తాయి. బ్యాంకులు నీటిలో పడిపోయినా అవి మునిగిపోకుండా పైకి తేలుతాయి. అంతేకాదు ఆ బ్యాంకులు తడిసిపోకుండా ఉంటాయి.





## పెరుగుతున్న ఆయుధ తయారీ కేంద్రాలు

**న్యూఢిల్లీ, జూన్ 27:** భారతదేశంలో హైదరాబాద్, పుణె, జబల్పూర్, బెంగళూరు, నాగ్‌పూర్ మరియు కొచ్చి వంటి నగరాలు వాటి ఐటీ, పారిశ్రామిక బలానికి మాత్రమే కాకుండా ఆధునిక ఆయుధాల ఉత్పత్తికి కీలక కేంద్రాలుగా కూడా వేగంగా గుర్తింపు పొందుతున్నాయి. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ), హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్ఏఎల్), భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వంటి ప్రధాన రక్షణ సంస్థలు, అనేక ప్రైవేట్ సంస్థలు ఈ ప్రాంతాల్లో తయారీ కేంద్రాలను నెలకొల్పాయి. ఇటీవల బెంగళూరులోని హెచ్ఏఎల్ అభివృద్ధి చేసిన 'తేజస్' ఫైటర్ జెట్‌ను భారత వైమానిక దళంలో చేర్చారు. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతోతయారు చేసిన తేజస్, క్షిపణి లాంచర్లు, స్మార్ట్ రాడార్ వ్యవస్థలు, సూపర్‌సోనిక్ సామర్థ్యాలతో సహా అధునాతన లక్షణాలతో రూపొందించారు. భారతదేశ వైమానిక పోరాట నౌకాదళాన్ని మరింత బలోపేతం చేయడానికి హెచ్ఏఎల్ ఇప్పుడు మరింత అధునాతన వెర్షన్ 'తేజస్ మార్క్ 2'పై పని చేస్తోంది. తమిళనాడులోని అవడిలో ఉత్పత్తి చేసిన అర్జున్ ట్యాంక్, పాకిస్తాన్ ట్యాంకుల కంటే యుద్ధంలో అత్యుత్తమమైనదిని పరిగణిస్తున్నారు. అలాగే జబల్పూర్‌లోని గన్ క్యారేజ్ ఫ్యాక్టరీ 'ధనుష్' ఫిరంగిని అభివృద్ధి చేసింది.



# వాణిజ్యం

## అన్నింటా విద్యుత్ వాహనాలే టాప్


**ముంబై, జూన్ 27:** వాహన మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు కొత్తవిగా ఉన్నాయి. అయితే ఈ వాహనాల సగటు జీవితకాలం గురించి కొనుగోలుదారులు ఆలోచనలు చేస్తున్నారు. అయితే ఐసిఇ ఇంజిన్‌తో నడిచే కారుకు సంబంధించిన సగటు జీవితకాలాన్ని సులభంగా నిర్ధారించగలిగినప్పటికీ చాలా మందికి ఈవీల జీవితకాలాన్ని అంచనా వేయడం కష్టంగా ఉంటుంది. అయితే ఒక అధ్యయనం ప్రకారం ఎలక్ట్రిక్ వాహనాలు వాస్తవానికి శిలాజ ఇంధనంతో నడిచే వాహనానికి సంబంధించిన జీవితకాలాన్ని అధిగమిస్తాయని పేర్కొంది. యూకేకు చెందిన వాహన టెలిమాటిక్స్ అందించే జియోటాబ్ అనే కంపెనీ చాలా ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు కనీస వార్షిక క్షీణతతో 20 సంవత్సరాలు పని చేస్తాయని పేర్కొంది. ఈవీ బ్యాటరీ మొత్తం జీవితకాలం అనేక దేశాలలో సగటు కారు వయస్సు కంటే ఐదు నుంచి ఆరు సంవత్సరాలు ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. భారతదేశంలో వాహన జీవిత కాలం 15 సంవత్సరాలుగా ఉంటుంది. అయితే ఈవీ వాహనాల జీవిత కాలంలో దాని కంటే ఎక్కువ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ అధ్యయనం ప్రకారం ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ క్షీణత దాదాపుగా సమస్య కాదని తేలింది. ఆధునిక ఎలక్ట్రిక్ వాహనం బ్యాటరీ సగటున ప్రతి సంవత్సరం 1.8 శాతం క్షీణిస్తుందని, దీని ఫలితంగా చాలా ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు 20 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పనిచేస్తాయని కూడా పేర్కొంది. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు రెండు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఉండవని నమ్మే మెజారిటీ ప్రజల భావనకు వ్యతిరేకంగా ఈ పరిశోధన ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ క్షీణత అనేది ఒక సరళ ప్రక్రియ కాదు. ఇది బహుళ అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఉష్ణోగ్రత, స్థానం, డ్రైవింగ్ విధానం, ఛార్జింగ్ టెక్నాలజీ, ఛార్జింగ్ ఫ్రీక్వెన్సీ బ్యాటరీ జీవితకాలంపై ప్రభావం చూపుతాయి. బ్యాటరీ ప్యాక్‌కు



అతి పెద్ద దెబ్బ దాని జీవితకాలానికి సంబంధించిన మొదటి కొన్ని సంవత్సరాల్లో వస్తుంది. ఆ తర్వాత అది తగ్గుతుంది. జీవితకాలానికి సంబంధించిన చివరి దశల్లో మరొక పెద్ద ప్రభావం చూపుతుంది.

## మొబైల్‌లో కొత్త మాల్వేర్..మీ ఖాతా ఖాళీ సుమా!

**ముంబై, జూన్ 27:** ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించే వినియోగదారులు మాల్వేర్ ముప్పును ఎదుర్కొంటున్నారు. అందుకే ఫోన్‌ను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు పదేపదే హెచ్చరిస్తుంటారు. ఎందుకంటే ఒక చిన్న పొరపాటు మీకు చాలా హాని కలిగిస్తుంది. హ్యాకర్లు డేటాను దొంగిలించడానికి, బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేయడానికి మాల్వేర్‌ను ఆశ్రయిస్తున్నారు. ఇప్పుడు కొత్త మాల్వేర్ భయం ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులను భయపెడుతోంది. గాడ్‌ఫాదర్ మాల్వేర్ లక్ష్యం ఎవరు? ఈ కొత్త మాల్వేర్ బ్యాంకింగ్, క్రిప్టోకరెన్సీ, ఇ-కామర్స్ యాప్‌లను లక్ష్యంగా చేసుకుంటోంది. వర్చువల్ ఫైల్ సిస్టమ్, ఇన్‌స్టంట్ స్వూఫింగ్, వర్చువల్ ప్రాసెస్ ఐడి వంటి అనేక విషయాలు ఈ మాల్వేర్ యాప్‌లను లక్ష్యంగా చేసుకోవడానికి సహాయపడుతున్నాయి. 2021లో వచ్చిన ఈ మాల్వేర్ పాత వెర్షన్ అనేక దేశాలలో భీభత్సం సృష్టించింది. అలాగే ఇప్పుడు కొత్త వెర్షన్‌లో తిరిగి వచ్చిన ఈ మాల్వేర్ మునుపటి కంటే ప్రమాదకరంగా మారింది. ఇది మీకు హాని కలిగించవచ్చు. భద్రతా సంస్థ జింపెరియం మాల్వేర్ కొత్త వెర్షన్‌ను కనుగొంది. ఈ మాల్వేర్ నకిలీ లాగిన్ స్క్రీన్‌ను సృష్టించడమే కాకుండా మీకు తెలియకుండానే డివైజ్‌ను కూడా అధీనంలోకి తీసుకుంటుంది. మాల్వేర్ మీ ఫోన్‌లో హోస్ట్ ఫైల్‌ను ఇన్‌స్టాల్ చేస్తుంది. మీ ఫోన్‌లో అసలు బ్యాంకింగ్ యాప్ ఖచ్చితమైన కాపీని సృష్టిస్తుంది. దీనివలన అసలు, నకిలీ యాప్ మధ్య తేడాను గుర్తించడం కష్టమవుతుంది. ఈ మాల్వేర్‌ను గుర్తించడం మీకు మాత్రమే కాకుండా, కొన్నిసార్లు యాంటీవైరస్ యాప్ కూడా దానిని పట్టుకోవడం కష్టమవుతుంది. మీరు యాప్‌ను తెరిచిన వెంటనే మాల్వేర్ మిమ్మల్ని వర్చువల్ వెర్షన్‌కు తీసుకెళుతుంది. దీని ఇంటర్‌ఫేస్ నిజమైన యాప్ లాగా కనిపిస్తుంది. మాల్వేర్ మీ ప్రతి పనితీరును పర్యవేక్షిస్తుంది. ఈ ప్రమాదకరమైన మాల్వేర్ మీ పాస్‌వర్డ్, పిన్, బ్యాంకింగ్ సందేశాలను కూడా దొంగిలించడం ద్వారా మీకు హాని కలిగిస్తుంది. మీరు యాప్‌ను ఉపయోగించ నప్పుడు, ఈ మాల్వేర్ మీకు తెలియకుండానే డబ్బును బదిలీ చేయడం ద్వారా మీ బ్యాంక్ ఖాతాను కూడా ఖాళీ చేస్తుంది. ఇది కూడా ప్రమాదకరమైనది.




మీకు యాప్స్ ఉపయోగి స్తున్నప్పుడు మీకు తెలియకుండానే ఈ ప్రమాదకరమైన మాల్వేర్ బ్యాంక్ రౌండ్‌లో రహస్యంగా దాని పని అది చేసుకుంటూనే ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14